శ్రీ రామాయనమః

# నల చరిత్రము



విరచితము

శ్రీ ఆంధ్ర వాల్మీకి

## వాసుదాస స్వామి



శ్రీరామ

# ఆర్యచరిత్ర రత్నావళి

# నల చరిత్రము

(మూఁడవ రత్నము)

వావిలికొలను సుబ్బారాయ
విరచితము



శ్రీకోదండ రామ సేవక ధర్మసమాజము,
శ్రీరామసేవా కుటీరము - ఒంటిమిట్ట,
కడప జిల్లా.

శ్రీరామాయనమః

# ఆర్యచరిత్రరత్నావళి

# నల చరిత్రము

### మూఁడవ రత్నము

రుక్మిణి :- మొన్న మనవీధికి ప్రక్క వీధిలో కొందఱు జూదమాడినందునకు శిక్షింపఁ బడినారని చెప్పితివే జూద మననేమి?

తండ్రి :- పందెము పెట్టి యాడునట్టి యే యాట యయినను జూదమనిపించుకొనును.

రుక్మిణి :- జూదమాడిన నేమి తప్పు?

తండ్రి :- ఎప్పుడు నీవు పందెము పెట్టితివో ఓడిపోయిన దుడ్డు పోవునే అను విచారము అప్పుడే కలుగును. కాఁబట్టి యెట్టులైన గెలువ వలయు నని కోరిక పుట్టును. న్యాయముగ నాడిన తానే గెలుచునని యేమి నమ్మకము? కావున అన్యాయముగనైన గెలువవలయు నని బుద్ధి పుట్టును. అప్పుడే దొంగతనము, మోసము మొదలైన దుర్గుణము లన్ని వానంతట నవే యెట్టివారికైనఁ గలుగును. రెండుమూఁడు పందెములు ఓడి పోయెనా చలము హెచ్చును. ఉన్న దంతయు పోఁగొట్టుకొని తాను చెడి పెండ్లాము బిడ్డలనుబికారులను చేయును. ఇంతేగాక ఒకఁడు మొండియాట లాడిన రెండవవాఁడును మొండియాట లాడును. విరోధములు పెరుఁగును. దాని వలన నెంతకీడైనఁ గలుగును.

రుక్మిణి :- అట్లయిన నెట్టియాట లాడ వచ్చును? ఎట్టివాడరాదు?

తండ్రి :- బుద్ధిబలముచేతఁగాని దేహబలము చేతఁ గాని ఆడునట్టి యాటల నాడ వచ్చును. అదృష్టమును నమ్మి పందెములుపెట్టి యాడునట్టి యాట లాడరాదు. పులిజూదము, చదరంగము నిర్మల మైనబుద్ధి బలముచే నాడునవి. వీని యందు మోసము లేదు. పాచికలు వేసి గాని గవ్వలు వేసికాని చీట్లు పంచికాని యాడునవి పందెము పెట్టి యాడరాదు.

రుక్మిణి :- మనయిండ్లలోనే పెద్దవారేచిన్న వారికి చీట్లాట నేర్పుచున్నారే. నీవు 'కూడదు' అనెదవే అదేమి?

తండ్రి :- నీవు చెప్పిన విషయము నిజమే. తాఁజెడ్డక్రోఁతి వనమెల్ల చెఱిచినట్టు మాటలు రాని పిల్ల కాయల నోటన కాఫీ కాషాయము పోసి వారి యారోగ్యమును చెఱుచు తల్లిదండ్రు లెంత బుద్ధిమంతులో పిల్లవాండ్రకు చీట్లు నేర్పువారును అంతటి బుద్ధిమంతులే. హానికరములై నవి యిప్పుడు వేడుక కని నేర్పిన అవే యలవాటుపడి పిదప తాము వదలినను అవి వదలక బాధించును. కాలము సద్వినియోగము చేయుటకు తెలియని సోమరులు బుద్ధిహీనులు పోకిరులు జూదమును మరగుదురు. ఇట్టివారితో నెప్పుడైన సజ్జనుఁడు గ్రహచారము చాలకయాడెనా నలమహారాజువలె చెడిపోవును.

రుక్మిణి :- ఆ కథ చెప్పుము.

## నలచరిత్రము

శ్రీమంతమైన విదర్భ దేశమును భీముఁ డను రాజు పాలించుచుండెను. అతని ముఖ్య పట్టనము కుండినము.

రుక్మిణి :- అప్పా ! యీ కుండిన నగర మందేకదా రుక్మిణీదేవి పుట్టినది?

తండ్రి :- అవును.

అమ్మణ్ణి :- ఆ పట్టణములో నెటువంటి గొప్ప స్త్రీలు పుట్టినారు !

తండ్రి :- ఒక రిద్దఱవలననే వంశమునకుఁ గాని దేశమునకుఁగాని కులమునకుఁ గాని కీర్తిగాని యపకీర్తిగాని వచ్చును. ఈకథ పెద్దది. అడ్డప్రశ్నలు వేయక విని తరువాత మీ సందేహములు పరిష్క రించుకొనుఁడు.

ఆరాజు చిరకాలము బిడ్డలు లేనివాఁడై తన భార్యతోడ దమనుఁ డను నొకముని యొద్దకుఁ బోయి యతనికి శుశ్రూష చేసి సేవించుచుండెను. వారి పరిచర్యలకు సంతోషించి దమనుఁడు వారికి బిడ్డలు గలుగునట్లు తన తపో మహిమచే వర మిచ్చెను. ఆవరమహిమము చేత వారికి నొకకూఁతురు ముగ్గురు కొడుకులు కలిగిరి. దమనుని ప్రభావము వలనఁ గలిగినవారు కావున ఆఁడు బిడ్డకు దమయంతి యనియు పుత్రులకు దముఁడు దాంతుఁడు దమనుఁడు అనియు తల్లిదండ్రులు నామకరణము చేసిరి. కన్యారత్నమైన దమయంతి దేహకాంతి యందును, సౌందర్యమందును, నడవడియందును, లోకమునఁ గల కన్యలనెల్ల నణఁచి తన పేరు సార్థకము చేసికొనుచు శుక్ల పక్ష చంద్రరేఖ వలె క్రమక్రమముగ నభివృద్ధిచెందుచు, చూపఱు కనులకు నానంద మిచ్చుచు పెరుఁగు చుండెను. భీమరాజు దేవతా కన్యకలను మించిన రూపసతుల దమయంతికి చెలికత్తెలుగ నేర్పఱిచెను.

ఆకులమాటున నున్న లేఁత జాజిమొగ్గ నానాఁటికి పెరిఁగి వికసించి పరిమళముచే లోకమును రంజింపఁ జేసినట్లు దమయంతి యుశైశవమును దాఁటి బాల్యము నతిక్రమించి నవయౌవనము పొంది లోకులుతన్ను

పొగడు పొగడ్త చేతనే సర్వరాజకుమారుల మనస్సుల నాకర్షించుచుండెను.

రుక్మిణి :- అప్పా ! ఆమె యంతటి చక్క నిదా?

తండ్రి :- ఎంతటి చక్క నిదో కాని సొమ్ము పెట్టుకొనిన సొమ్మునకు సొమ్ముగాను, చేసికొనిన సొగసునకు ఒక క్రొత్త సొగసుగాను ఆమె యుండెను. అప్పటి వారు "దమయంతి ముఖమునుచూడు" మని చంద్రుని చూపి బిడ్డలను లాలించు చుండిరి.

ఇట్లుండ నిషధ దేశమునకు రాజైన నలుఁడు చక్రవర్తియై సమస్త భూముల జయించి స్వాధీనము చేసికొని న్యాయము తప్పక పరిపాలించుచుండెను. మొదటి చక్ర వర్తియైన హరిశ్చంద్రుని చరిత్రము మీరు వినినారుకదా. ఈయన రెండవ చక్రవర్తి. సత్యమునందును, ధర్మమునందును, బలపరాక్రమములందును, హరిశ్చంద్రునకీయన యేమియుఁ దీసిపోవువాఁడు కాఁడు. ఈయన రాష్ట్రమునందు దొంగల భయముగాని ఘాతకులభయము గాని యెందును లేదు. ఈయన గొప్పభక్తుఁడు కావున నెక్క డ నే యన్యాయము జరగకుండునట్లు విష్ణుచక్రమే కనిపెట్టి తిరుగుచుండెను. ఒకనాఁ డొక్క యడవిలో నొక గోవు నదిలో నీరుత్రాగు చుండ నొకపులి తటాలున దానిపై దుమికి మెడపట్టుకొనెను. దానికోఅలావుమెడలో నాటకముందే విష్ణుచక్రము తీవ్వున వచ్చి పులిని రెండుగ నఱకెను.

ఈయన ప్రసిద్ధికెక్కి నది న్యాయమందును, దయయందును, బల పరాక్రమములందు మాత్రమే కాదు. అత్యంత సౌందర్య మందును ఈయనను మించిన పురుషుఁ డేలోకమున లేఁడు కావున.

సీ. కోరి లీలాగేహ కుడ్యభాగంబుల
వ్రాయుదు రమ్మహీశ్వరునిమూర్తి
వ్రాసి కన్యాత్వగౌరవము వీసర పోవ
దర్శింప రనురాగ తరళదృష్టి
దర్శించి యతని కేఁ దగుదునో తగనొయం
చించుకించుక సంశయింతు రాత్మ
సంశయించి కరాంబుజములఁ గ్రొమ్మించుట
ద్దము లెత్తి చూతురు తమ్ముఁ దారు
తే. రాచకన్యలు జగతి నాక్రమమునందుఁ
గందు వారలనిట్టూర్పు గాడ్పువేఁడి
ముకురములు చారుమోహనమూర్తి యనఁగఁ
బరఁగు దమయంతిచేతి దర్పణము దక్క .

త్రిలోకైకసుందరి యగు దమయంతియు నొక్కొ క్క మాటు తన సౌందర్యమే హెచ్చునియు, ఒక్కొ క్క మాటు నలుని సౌందర్యమే హెచ్చునియు ఉరియాడు మనస్సున నుత్సాహా నుత్సాహముల నడుమఁజిక్కి తత్తఱిల్లు చుండెను.

## నలుఁ డుద్యానమున విహరించుట

అంతటి సౌందర్యముగల యా రాజచంద్రుఁ డొకనాఁడు వినోదముగ సంచరింపఁ దన యుద్యానవనము నకుఁ బోయెను. చక్రవర్తి విలాసముగ వయ్యాళి తిరుగు నాట తోఁటను నే నేమని వర్ణింతును? అన్ని ఋతువులందును పూచునవియు కాచునవియునగు చెట్లు పసరు మొగ్గతోను, ననలతోను మొగడలతోను, విరులతోను, గుత్తులతోను, చిగురు, పూప, పిందె, కాయ, దోరగాయ, పండు, మాఁగుడు పండ్లతోను నిండి కన్నుల పండువై యుండెను. అందెందు వెదకినను వట్టువరగొండైనఁ గానరాదు. విరులనుండి తేనెవాఁకలు పుప్పొడిగనిమలనడుమ పాఱు చుండెను. విరిసిన పండ్లనుండి వెడలు పేసెను గుమాయించు వాసనలకు కలకల ధ్వనులతో చిలుకలు దిక్కు దిక్కు లనుండి కలవాని యింటికి వచ్చు బంధులవలె దాత యింటికివచ్చు నతిథులవలె వచ్చుచుండెను. రాజసమక్షమున భటులఁ బోలి చాలు చెట్లు బాట కిరువంకల బారులు దీరియుండెను. విద్యలేని పురుషుని బోలి వాసన లేక దేవపూజకుఁ గాని మనుష్యు లనుభవించుటకుఁగాని యుపయోగపడని పూవులందుఁ గానరావు. వసంతమునఁ బూచు మామిడిలును, గ్రీష్మ సాయంకాలముల విచ్చు మల్లెలును, వర్షాకాలమున పూచు జాజులు మొగిలులును, శరత్కా లమునఁ బూచు కప్పురపుటరఁటులును, హేమంతశిశిరములఁ బూచు మొల్లలు మందారములును దమ పూవుల వాసన దిక్కు లందెల్ల పిక్క టిల్లఁ జేయుచుండెను.

## నలుఁడు హంసను పట్టుకొనుట

ఇట్టి వినోదములనెల్లఁ గనుచు నలుఁడొక సరోవరము చేరఁబోవ నందు రాజహంస లుల్లాసముగ తామరల వ్రాలుచు, నీట మునుఁగుదు, తూండ్లను దినుచు, క్రీడించుచుండెను. వానిని జూచి వేడుకకై పట్టుకొనఁ దలఁచి

అడుగున అడుగిడుచు మెల్లన పోయి తూఁగుచున్న యొక హంసను పట్టుకొనెను. దానిని జూచి తక్కి న వెల్ల భయపడి యెగిరిపోయి యాకాశమున గుంపులు కట్టి కూయుచు తమ చెలికాని కేమి యాపద వచ్చునో యని తడికన్నులతో చుట్లుఁ బెట్టుచుండెను.

పట్టుపడిన యా తెల్లపిట్ట యెట్లైనను తప్పించుకొని యెగయ నుంకించుచు, ఆ రాజు చేతిని ముక్కు న పొడుచుచు, కాళ్లు గించుకొనుచు, గోళ్ళ నొక్కు చు కంచుకీచి నట్టు లఱచుచు, నెట్టును దప్పించుకొనలేక దిటము తెచ్చుకొనితన్న చ్చెరుపాటున ఱెప్ప పాటు లేక వీక్షించి రాజుతోనిట్లనియె.

రాజకుమారా ! నీవు దిట్టవై లోకమెల్ల జయించిన జెట్టివి. అట్టివీరుఁడవు నీగట్టితనము నావంటి పిట్టమీఁదనా చూపవలయును? నీకు నేనేమి యపకారము చేసితిని?

కం. ఱెక్క లకొనలం గలిగిన
యిక్కాంచన మాశపడియెదే నృప? నీకే
యక్క ఱ దీనం దీరెడు
నక్క ట ! నీహార లేశ మబ్ధికిఁ బోలెన్.

చం. ఎఱుఁగ నేనీవుప్రాంతముననింతటనున్కి ,
యింత యేమఱుదునె? నిన్ను విశ్వజనమాన్యుఁ
డ వంచును విశ్వసించి యి । త్తఱి సుఖనిద్రఁ
బొందితి; వృథామతి నెట్టన నాత్మ నమ్మినన్ ।
జెఱుపఁ దలంతురే ఘనులు చిత్తమునంబగవారి
నేనియున్.

ఉ. హింసయు నీకు వేడ్క యగునేని కృపాశ్రయ
మైనయీ సరో । హంసముఁ జంప నేల? కఱవా
తరువాత వసుంధరాధిపో । విజృంభమాణ భుజ
దర్ప నిరంకుశ సాహసక్రియా, మాంసలచిత్త
వృత్తులయి మత్తిలి యుండ నరాతిభూపతుల్.

రాజేంద్రా ! మేము హంసలము. మే మాడుకొన మానససరోవరము లేదా? నళిని లేదా? ఈకొలను వానిని మించి సొంపున పెంపు గాంచుటకదా యిందు రమించి సంతసించుచుంటిమి. మే మెవరినైన హింసించితిమా? నీ వనముఁగాని కొలనుఁ గాని చెఱిచితిమా? మునులవలె పండ్లు పూలు దుంపలుతిని నీటిలోఁ బడియుండు వారము. సదయహృదయా ! నా సంసార స్థితి నేనేమి చెప్పుకొందును.

సీ. తల్లి మదేక పుత్రిక పెద్ద కన్నులఁ
 గాన దిప్పుడు మూఁడు కాళ్ళ ముసలి
యిల్లాలు కడుసాధ్వి యేమియు నెఱుఁగదు
 పరమపాతివ్రత్య భవ్యచరిత
వెనుక ముందర లేదు నెవరైన చుట్టంబు
 లేవడి యెంతేని జీవనంబు
కానక కన్నసంతానంబు శిశువులు
 జీవనస్థితి కేన తావలంబు

తే. కృపఁ దలంపఁగదయ్య యోనృపవరేణ్య !
యభయ మీవయ్య యోతుహినాంశవంశ !
కానఁ గదవయ్య యర్థార్థికల్పశాఖి !
నిగ్రహింపకుమయ్య యో నిషధరాజ !

అక్క టా దైవమా? నీకంటికి పేలగింజయు పెద్దయయ్యెఁ గదా? తల్లీ ! ముదిసిన ముప్పున పుత్రశోక మెట్లు సహించి జీవించెదవు? ప్రాణేశ్వరీ ! యేచందమున నన్ను విడిచి విరహానలమున మాఁడెదవు? బిడ్డ లార ! ఆఁకలి దప్పులపాలై గూండ్లయందే గులగుల కూయుచు నారాక కెదురు చూచుచుందురు కదా. ఇఁక మిమ్ము జూచు భాగ్యము నాకు లేదేమో. సఖులారా ! నాకై మీరెంత పురపురఁ బొక్కె దరో గదా. అయ్యో యీ వయస్సుననే నాకు నూతేండ్ల నిండెనా? రాజా ! నన్ను దయఁ జూడుము. నృపాలా ! నన్ను విడువుము. అని వేఁడి కన్నీరు కన్నులనుండి యొడికలు గట్ట గోలుగోలున నేడ్చిన నలుఁడును దానిముఃఖము చూడలేక విడిచి పెట్టెను. అదియును సంతోషముతో నెగిరిపోయి చెట్టుకొమ్మను గూర్చుండి చెదిరిన ఱెక్క లను ముక్కు కొనచే సవరించుకొని సంతోషముతోఁ

గూయుచు, కొమ్మనుండి కొమ్మ కెగరుచు, తోడివారిఁ గూడుచు, కమలముల నుయ్యాల లూఁగుచు, కొంతతడవుండి మరల నలుని హస్తకమలముపై వ్రాలి యతనితో నిట్లనియె.

## హంస నలునకు దమయంతిని గుఱించి చెప్పుట

నృపాలచంద్రమా ! నీయట్టి దయావంతుని నేనెందునుగానను. చేతఁజిక్కి న పులుగును కరుణచెలఁగ తలఁగఁ ద్రోయువాఁ డెవఁడు? నాకు మేలు చేసిన నీకు మఱుమేలు చేయఁగోరెదను. నిరాదరింపక నా యపకార మంగీకరింపుము. పక్షీ ! నీవటే నాకుపకారము చేయుదానవు అని తిరస్క రింపకుము.

విదర్భ దేశమున భీముఁడను రాజు గలఁడు. ఆయనకు దమయంతి యను కన్య గలదు. ఆమె చక్క దనము చూడఁజూడ వేయి కన్నులున్నను తృప్తికలుగ దనిన నిఁక రెండు కన్నులవారి మాట యేల? ఆమె గుణమును సౌందర్యమును వర్ణింప మూఁడు, నాలుగు, ఐదు, ఆఱుతలలేమి లెక్క వేయితలలు గలవాఁడును వర్ణింప నేరఁడు. ఇఁక పక్షిని నేనా వర్ణింపగలను? ఒకటి మాత్రము నేను జెప్పఁగలను. పదునాలుగు లోకములందు నేను సంచారము చేయని స్థలము లేదు. నేను చూడని స్త్రీ పురుషులు లేరు. చక్క ఁదనమున నిన్నుఁ బోలిన పురుషుఁడును ఆమెను బోలిన కన్నెయును గలుగరు; ఇది నిశ్చయము.

తే. సౌరభము లేనియట్టి పుష్పంబు వోలె
గఁడుఁగోయిల వెలియైన కానవోలె
నధిప ! దమయంతితోడి సఖ్యంబులేని
నీదు సౌందర్యవిభవంబు నిష్ఫలంబు.

కావున నాచిన్నది నిన్నే వరించునట్లు నేను చేసెదను. నీయభిప్రాయమేమోయని యూరకున్న నలుఁడును దమయంతీ సౌందర్యము మున్నే కర్ణాకర్ణిగా విన్నవాఁడు కావున సంతసించి "పరమహంసమా ! నీ సూక్తులు నాకు నిరవధికానంద సుఖము కలిగించుచున్నవి. నీమనస్సునకు వచ్చినదే నేను మెచ్చినది. ఎటులైన నీ వీ కార్యము ఘటించి పుణ్యము కట్టుకొమ్ము నీ వంతటి దానవని తెలియక బాల్యముచే నిన్ను పట్టికొని గాసిపెట్టితిని క్షమింపుము. ఇట్టి బాధ పెట్టినను నీవు మనస్సున పెట్టక మేలుచేయ సమకట్టిన నీ సద్గుణముచూడ నాకే సిగ్గగు చున్నది" అనెను. అదియును ఱువ్వన నాకసమున కెగసి తన తోడివారిఁగూడి కుండినపుర మార్గమునఁ జని ప్రమదావనమున నెచ్చెలులతోడ నొయ్యారముగ విహారము చేయు దమయంతి సమీపమున వ్రాలెను.

## హంస దమయంతికి నలుని గుఱించి చెప్పుట

దమయంతి వానిని పట్టుకొనవలయునని కుతూహలముతో పోయెను. చెలులందఱు కూడ వచ్చిరి. వారిని చూచి యా పక్షులు బెదరి యెగిరి దూరమున వ్రాలెను. నా యాశ మీరు చెఱిచితిరి మీరు దూరముగా పోయి పట్టుకొనుఁడు. నావెంట రావలదని వారిని కసరి దమయంతి తానొక ప్రక్క గా నొకహంసను పట్టుకొనఁ బోయెను. చెలులు మఱియొక ప్రక్క న పోయిరి. ఒక్కొ క్క హంసయు నొక్కొ క్క చెలికి చిక్కె ను. నలుఁడు విడిచిన హంస దమయంతి చేతికి చిక్కి యిట్లనియె.

శా. కాంతా ! శైశవచాపలంబున వనీ కాంతారవీథిన్
బరి । శ్రాంతిం బొందితి వేల? బేల వె? ననుంబ
ట్టంగ శక్యంబె? నీ । వెంతేదవ్వుగ నేగుదెంచి
తికదే యేలమ్మ? నీబోటులం । తంతం జిక్కి రి,
చిక్క కుండుదు రె నీ వాక్షేపముల్ పల్క ఁగన్?

భువనైక మోహినీ ! నన్నుఁ బట్టుకొన నీవు పడిన శ్రమముచూచి నీయందు మనస్సు కరఁగి నిన్ను నిరుత్సాహపఱుప నొల్లక నీరు చిక్కి తిని గాని లేకున్న నన్నుఁ బట్ట నీతరమా? నన్నెవరిఁగాఁ దలఁచితివి.

సీ. నలినసంభవు వాహనము వారువంబులు
కొలముసాములు మాకుఁ గుపలయాక్షి !
చదలేటిబంగారు జలరుహంబులతూండ్లు
భోజనంబులు మాకుఁ బువ్వుఁబోణి !
సత్యలోకముదాఁక సకలలోకఁబులు
నాటపట్టులు మాకు నబ్జవదన !
మధురాక్షరములైన మామాటలు వినంగ
సమదగజయాన ! సబ్రహ్మచారి మాకు
వేదశాస్త్రపురాణాది విద్య లెల్లఁ



దరుణి ! నీయాన ఘంటాపథంబు మాకు.

ఇట్టి మాకు భూలోకమున నెవ్వరితోడను బనిలేకున్నను మేము గుణపాశములకుఁ బట్టుపడువారము గావున నీలోకమున కొంద ఉత్తమరాజకుమారులతో నెయ్యము వాటించియుందుము. అందు నక్షత్రము లందు చందురు చందమువాఁడగు నలుఁడు మాకు ముఖ్య ప్రాణస్నేహితుండు. అతని యందు మేము పక్షపాతము వహింప నతని కులగుణరూపాతిశయమే కారణము. వానిని నీవు వింటివో వినవో కాని లోకమున నట్టి సుందరుఁ డింకొకఁడు లేఁడు వానికిఁ దగిన కన్య యెందుండునా యని యెల్లలోకములు క్రుమ్మరి విసిగియొకనాఁడు బ్రహ్మదేవుని తేరికి వాహనమై పోవుచు స్వామీ ! భూలోకమున నుండు నలరాజునకు భార్యయెవ్వ తెయగునోయని ప్రశ్నింప నద్దేవుఁ డేదియో చెప్పెనుగాని చక్రధ్వని వలన పేరంతయు వినరాదయ్యె. మొదటి యక్షరము 'ద' కడపటి యక్షరము 'తి' యని మాత్రము వినఁబడెను. ద......తి యను కన్యక యెవ్వతెయై యుండునా యని సందేహించుచు మరల లోకమంతయు శోధింప వచ్చితిని. నీ రూప రేఖావిలాసముల వలన నీవు నలునకుఁ దగిన దాన వని తోఁచుచున్నది గాని బ్రహ్మచెప్పిన కన్య నీవగుదువో కావో యని సందేహించెదను. ఇంతకు నీ చిత్తవృత్తి యెట్లున్నదో. నాయట్టి పిట్టకు నీవు మనసిచ్చి చెప్పుదువా?

దమ :- హంసరాజమా ! నాపేరు దమయంతి యందురు.

హంస :- మేలు దమయంతీ ! మేలు ! బ్రహ్మ చెప్పినది నీ పేరే యై యుండవచ్చును. రూపమునను మా నలునకుఁ దగిన దానవే. ఆయనను వివాహము చేసికొన నీ కిష్టము గలదేని చెప్పుము. తప్పక నీ కోరిక నెఱవేర్చెదను. నీకిష్టము లేకున్నఁ బోనిమ్ము.

దమ :- పరమహంసమా ! నాలోని గుట్టు తల్లితోఁ జెప్పుకొనునట్టు లజ్జవిడిచి చెప్పుచున్నాను. ఆయనను వివాహమాడ వలయునని యెందఱు దేవతలకో మ్రొక్కు చున్నాను. ఈ దేహము నలుని పాలో యనలునిపాలో రెంట నొకటి నిశ్చయము. కావున నాయందు దయ యుంచి నన్నా మహారాజున కెఱిఁగింపుము. ఇంతమాత్రము వాచాధర్మము కట్టుకొమ్ము.

అని మిక్కి లి యక్క ఱతో నొక్కి వక్కా ణింప నదియును తక్కి న విహంగములతోడ నెగిరిపోయి తన రాకకై కాచియున్న నలున కావృత్తాంత మెఱింగించి పోయెను. ఇట్లు దమయంతి మనమునందు నున్న వలపు మిణుఁగురును హంసము నెయ్యపుమాటల వీవనల విసరి రాఁజఁబెట్టి పోవుటయు నది క్రమముగ మండఁజొచ్చెను. ఆకన్యక ఆహారమురోసి, విహారముఁ బాసి, నిద్రగూరక, సౌఖ్యముఁ గోరక యూరక నలునిఁ దలఁచి తపించుచుండెను.

ఈ ప్రకారము నిద్రాహారములు లేక దమయంతి నటించుచుండుటయు - నలుఁడు - నలుఁడు అని కలవరించుచుండుటయు దమయంతి చెలికత్తె లిట్లు భీమునకుఁ దెలిపిరి. రాజేంద్రా !

సీ. కలహంస పలికినపలుకులు గణియించు
  వడి దానిపోయిన వలను చూచుఁ
బలుకదు సఖులతో లలితా గి మిన్నక
  యలయుచు నుండుఁ దాననుదినఁబు
చారునిభూషణా హారవిహారిశ
  య్యాసనభోగంబులందు విముఖి
యయి రేయుఁ బగలు నిద్రయు నెప్పుడెఱుఁగక
  దమయంతి నలుఁడను ధరణినాథు

ఆ. నంద బుద్ధి నిలిపి కందర్పబాధిత
యగుచు నున్నయది ధరాధినాథ !
ధరణిపతుల నొరుల నురుగుణాఢ్యుల విన
నొల్ల దె తవిభవయుక్తులైన.

ఆ మాట విని భీమరాజు "సాధ్యము అసాధ్యము అను విచారములేక కన్యకలు కోరికలు కోరుచుందురు. నలరాజ చక్ర వర్తి ఆయన యెక్క డ? నే నెక్క డ? నా పుత్రిని వివాహ మగుటెక్క డ? నా కొమార్తెను మీరు వివాహము కండని నేనై యెట్లు ప్రార్థింతును? ఒక వేళ ప్రార్థించితిఁ బోవలదనిన? అంతకంటె నవమానము మఱియొకటి కలదా? "కలదు గదా పిలిచి బిడ్డని చ్ఛెదమనిన మీకులము తక్కు వ" అను సామెత. అంత గొప్ప వాఁడు నీకొమార్తెను నాకిమ్మని నన్నడుగునా? నే నేమందునో పిల్ల యేమనునో యని తిరస్కా రభయ మాయనకును గలదు కదా. ఈ కార్య మెట్లు చక్క ఁబడును" అని చాలదూర మాలోచించి ముహూర్త మేర్పఱిచి స్వయంవరము చాటింపఁబంచి రాజులకు రాజకుమారులకెల్లఁ బత్రికలఁ బంపెను.

## ఇంద్రాదులు విదర్భకు వచ్చుట

ఇట్లుండ నొకనాఁడు నారదుఁడు స్వర్గమునకుఁ బోయెను. దేవేంద్రుఁ డాయనను చూచి నమస్క రించి "దేవమునీ ! చిరకాలమునకు దర్శన మొసంగితిరి. మీరు లోకము లెల్ల సంచరించువారు కదా? ఎందైన విశేషములు గలవా? కలహాశనా ! ఏలశుష్కి ంచి యున్నారు? ఆహార మభావమా? మీకు సంపూర్ణాహారము లభించిననే నాకిందు కార్యము. నేనును కార్యహీనుఁడనై సోమరినై యున్నాను. పూర్వము ప్రతిదినము నూర్లకొలఁది వేలకొలఁది రాజులు వీరభటులు వచ్చి యిచ్చట సుఖమనుభవించువారు. ఇప్పుడొకరును రాఁగానను. అప్సరసల కాట్లాడు దినములైనవి. లోకములో శౌర్యమే చచ్చినదా? పౌరుషము మాసినదా? వీరుఁడు పుట్టుటే లేదా? వీరమాతలు గొడ్డునోయిరా? క్షత్రియకుల మభావమైనదా? కామక్రోధములు మాయమైనవా? లోకులకు స్వర్గము చేఁదై నరకమే తీపైనదా ! మీకు దేహము బుద్ధిపాటవము చక్క ఁగ నుండ నాకమున కేల యిట్టి కష్ట దశ ప్రాప్తించెను? అనిన నవ్వుచు నారదుఁ డిట్లనియె.

ఇప్పుడు భూలోకమున నొక వేడుక జరుగనున్నది. అది నిమిత్తముగ యజ్ఞభోజి కలహభోజి యగు నీవును నేనును ఉపవాసము పడియుండవలసి వచ్చినది. విదర్భ రాజు పుత్రి దమయంతి త్రైలోక్యసుందరి. ఆమె స్వయంపరఘోషము మన్మథు ధనుష్టంకారము రెండుకలసి భూలోకమున మాఱుమ్రోయ చుండుటచే రాజకుమారులు రణములు వదలి యలంకరణముల వెదకుచున్నారు అని చెప్పెను. అట్లైన నేనును ఆ స్వయంవరమునకుఁ బోయెదనని తన తోడనున్న యగ్ని వరుణ ధర్మరాజులను గూడి కుండిన పురము వంక నింద్రుఁడు వచ్చుచుండెను. మఱునాఁడే ముహూర్తమగుటచే నలుఁడును ఆ సమయందే యచ్చటికే పోవుచుండెను. ఆయనను ఇంద్రాదులు సమీపించిరి. అం దింద్రుఁడు నలునిఁ జూచి.

## ఇంద్ర నల సంభాషణము.

సీ. అన్న ! యెవ్వరివాఁడవయ్య ? సే మమె నీకు?
 నైషధుం డనుబుద్ధి నాకుఁ బొడమె
గారావుఁ జెలికాఁడు వీరసేనుఁడు మాకు
 నాతని రేఖ నీయందుఁ దోఁచె
నేమి కార్యముఁ గోంయెటఁ బోవుచున్నాఁడవు?
 వెపుడు నీ చారిత్ర మేము విందు
మెఱుఁగుదో నీవు మమ్మిందఱ లెస్సగా
 నెఱుఁగ కుండితివేని యెఱిఁగికొనుము

తే. దండపాణి యితం, డనలుం డతండు,
వరుణుఁ డితఁ, డేను నిర్జరవల్లభుండఁ,
బిండితార్థంబు విను, మేల పెక్కు మాట
లర్థులై వచ్చితిమి మమ్ము నాదరింపు.

కొంచెము సేదదేఱి కార్యము చెప్పెద ననిన నలుఁ డిట్లు చింతించెను. ఏమిది యాశ్చర్యము ! దేవతల కసాధ్యమైన నాకు సాధ్యమైనకార్య మేదియో? వీరికోరిక నేను ప్రాణమిచ్చియైన నెఱవేర్ప వలయును. ఇట్టివా రర్థులఁట. ఏమి నాపుణ్యము ! వీరికోరిక యేదియో తెలియకపోయెఁగదా. అర్థులు కోరకముందే వారికోరిక యెఱిఁగి దీర్చువాఁ డుత్తమదాత. దీనులై యాచించువారి మాటలు విని మఱి కార్య మొనర్చువాఁ డధమదాత. దైన్యోక్తులు వినియు లేదనువాఁ డెవఁడో.

చం. కటికితనంబు మాన్చి, చటుకాకువిడంబముఁగూ
ర్చి లజ్జ సంక । టపడఁజేసి, యర్థిఁ గడుఁ గా
ఱియపెట్టిన పాతకంబు న । క్క ట తలఁగంగఁ
జాలువొకొ కాలవిలంబము నాచరించి పి । మ్మ
టఁ దదభీప్సితార్థము సమర్పణసేయు ప్రదాత
యెన్మొయిన్.

ఉ. దానకళాకలాపసముదంచితసారవివేకసంపదన్ ।
మానిత యాచమానజనమానసవృత్త్యభిపూర్తిబుద్ధి
యె । వ్వానికి లేదొకి తయును వాఁడొకరుండు
భరంబుధాత్రికిన్ । గానలు గావుశైలములు గావు

పయోధులు గావు భారముల్.

అని యాలోచించి నమస్క రించి వేల్పులార ! నేను చేసిన పుణ్యమే పుణ్యము. అది నేఁడు సఫలమయ్యె. మీ దర్శనమున కంటెను భాగ్యమెం డెద్దికలదు? నా వలన మీకుఁ గావలసిన ప్రయోజన మెద్ది తెలిపి నన్నుఁ గృతార్థుఁజేయుఁడు. ప్రాణాధికమైనను నెఱవేర్చెద ననిన నింద్రుఁడు మెల్లన నిట్లనియె.

మేము నిన్నుఁ గోరునది వాక్సాహాయ్య మాత్రమే కాని మఱి యేదియుఁ గాదు. మా నలువురిలో నొకరిని దమయంతి వరింప నీవు చేయవలయును. మమ్ము గుఱించి మేము చెప్పుకొనుట గాని యల్బుల చేతఁ జెప్పించుట గాని నీతగాదు. కావున నీవు దమయంతి యొద్దకుఁబోయి మాలోనొకరిఁ గోరికొనునట్లు చేయుము.

నలుఁడు :- సురలారా ! అఖిల భూతముల యంతర్వర్తనము లెఱిఁగిన మీ రిట్లాడుట ధర్మమా? మీరును నేనును ఏక కార్యమునకై వచ్చినవారము. నేనెట్లు మీకు దూతనై యాసుందరికిఁ గుంటెన తనము చేయ నేర్తు? మోహపాశ బద్ధుడనైన నేనెట్లు మీ రహస్యము రక్షింతును? సాయుధులైన భటులు గాచు నంతఃపురము నేనెట్లు ప్రవేశింతును? ఇది హాస్యకారణం బగుఁగదా?

ఇంద్రుఁడు :- నైషధా ! నీ విట్టిమాట లాడుట తగదు. నీ చిత్తశుద్ధి మే మెఱుఁగని వారముకాము. నీవు బాల్య మున నక్షరములు నేర్చుకొనునపుడే లాకేత్వము దాకు కొమ్ము నిచ్చి యెఱుఁగవని కీర్తిఁగన్నవాఁడవు. మా భాగ్యమా నీవిప్పుడిట్టు లాడుట? నిత్య సత్యవ్రతుఁడవయ్యు మా కార్యము చేసెదనని చెప్పి తప్పుట నీచక్క టి నడవడికి తగునా? అంతఃపురమున నెట్లు ప్రవేశింపవచ్చు నని నీవు సందేహింపకుము. నీకు తిరస్క రణి యను విద్య నిచ్చెదను. దానిని నీవు ధరించి పొమ్ము. నీ వెవ్వరికనులకు కనఁబడవు.

అనిన నలుఁడు సమ్మతించి యావిద్యను గైకొని పురముఁ జేర రథముపై నరిగి యచట దిగి పాదసంచార మును కొంత దవ్వేగియచట మాయమయ్యెను. అందున్న జనులందఱు నచ్చెరువు నొంది యెవ్వరీ మహానుభావుఁడు మాటలాడుకొనుచుండ వినుచు నంతఃపురము ప్రవేశింపఁ జొచ్చెను.

## నలుఁ డంతఃపురమున సంచరించుట.

అంతఃపురమున సంచరించునపు డాయన యవస్థ యేమి చెప్పుదును. తా నెవ్వరికి కనఁబడుటలేదని నిశ్చయముగ తోఁచు వఱకు అందలి స్త్రీలను గని యొదిగి యొదిగి దాఁగి దాఁగి పోయెను. విచ్చుకత్తులు జళిపించుచు బారులుదీరి కావలియుండు భటుల పౌరుషోక్తులు విని నవ్వుచు, అందెవరైన నెవరక్క డ ననిన తన్నే యని రేమో యని యులికిపడుచు, దమయంతితోఁదానుమాటలాడవలసిన విధము నాలోచించుచు, పరవశత్వముచే పలికిన పలుకుల కులికిపడు వారిని జూచి తొలఁగుచు, చీరలు చక్క సవరించుకొను స్త్రీలఁజూచి పాపభయమున కన్నులు మూసినపుడు తటాలున వెను ప్రక్క గ వచ్చి పైబడిన యువతుల స్పర్శముననైన దోషము పరిహరింప హరి హరీ యనుచు పోవుచుండెను. అట్లు పోవునపుడందు నిద్దఱు తరుణులు బంతులాడుచు నొకరిపై నొక రేక కాలమున వైచినచెండ్లు రెండుననలుని యిరుభుజములకుఁదాఁకిమిట్టి వెనుకకు పడినఁజూచి వారబ్బురపోయిరి. అంతఃపురమున నున్న వినోదపుఁ బ్రతిమల నలంకరింప స్త్రీలుగుంపులుగ రాఁగా నలుఁడు ప్రక్క కొదిగి యొక ప్రతిమయొద్ద నిలఁ బడెను. ఆ ప్రతిమ మెడను వేసిన హారము ఆయనను సోఁకుటచే మాయ మయ్యెను. ఇది యేమివింత యని యందఱొకరి మొగమొకరు చూచిరి. ఒకచోట బంగరుపీఁట మీఁద వెండిహంస యుండఁజూచి తాను పట్టి విడిచిన హంస జ్ఞప్తికిరాఁగా దాని నెత్తికొని పనితనమునకు మెచ్చుకొనుచుండెను. ఉన్నట్టుండి పీఁట మీఁది హంస మాయము కాఁగానే అక్క డి చెలికత్తె మఱియొక దానిని అక్కా ! యాపీఁట మీఁద హంస యేది? యనెను పోవే వగలాఁడీ ! నీవు దాఁచిపెట్టి నన్నడిగెదవా? యని యది యుత్తరము చెప్పెను.

మొదటి చెలికత్తె :- లేదమ్మా నేను దాఁపలేదు. అది దమయంతీ దేవికి చాలఁ బ్రియమైనది. అది పోయిన నామె కోపించును.

మూఁడవ చెలి :- రేపు స్వయంవరము కదా. నల చక్రవర్తిగారిని పిలుచుకొని రాను పోయినది లేవే.

మొదటిచెలి :- అవునే వెండిహంస నలచక్రవర్తి గారి యొద్దకు పోయినద నీవునుపో. అని దానిని త్రోసెను. అది త్రోపువడికి నచ్చట నిలుచుండి వీరమాటలువినుచుండిన రాజుమీఁదఁ బడెను. క్రిందఁ బడిన గాయము తగులునే అయ్యో పాప మని నలుఁడు దానిని పట్టుకొనఁ గానే యదియు మాయ మయ్యెను. పిదప నలుఁడు దానిని విడిచి హంసమును బల్లపైనుంచెను. "మనస్నేహితురాలు కనుకట్టువిద్య నేర్చినదమ్మా. మాయమై నలరాజుగారి యొద్దకు పోయి హంసను తెచ్చినది" అని పడత్రోచిన చెలి నవ్వెను.

పడిన చెలి :- అవునే రాకాసీ ! నీవు త్రోసిన త్రోపునకు ఆయన పట్టుకొన కుండిన నలుని యొద్దకే పోయియుందునో యముని యొద్దకే పోయి యుందునో.

మొదటిచెలి :- మే మిందఱము ఇందుండుఁ గానే నిన్నుఁ బట్టుకొనుటకు "ఆయన" యెవరు వచ్చెనే?

పడిన చెలి :– ఎవరో నాకును గనఁబడలేదు. క్రిందఁబడకుండ తటాలున నొక పురుషుఁడు నన్నుఁ బట్టుకొన్నాఁడు.
మొదటి చెలి :– నీ చక్క దనమునకు మెచ్చి కుసుమశరుఁడు నిన్ను వచ్చి పట్టుకొనెనేమో.
త్రోచినచెలి :– కుసుమశరుఁడుఁగాడే శనైశ్చరుఁడు.
మఱియొక చెలి :– అవునే మననగళ్లలో మన్మథుఁడే తిరుగుచున్నాఁడు.
ఒకతె ప్రశ్న :– నీ కెట్లు తెలియునే?
ఉత్తరము :– నేను జూచితిని.
ప్రశ్న :– ఎచ్చట ?
ఉత్తరము :– నిలుపుటద్దములో.
ఒకతె :– ఈమిట్టపండ్ల మీనాక్షికి మన్మథుఁ డద్దములో ప్రత్యక్ష మయినాఁడట !
వేఱొకతె :– పోవే కాయగంటి కామాక్షి ! నేను చూచినాను. లేదనెదవా?
ఒకతె :– మన్మథునకు రూపమే లేదే. నీకెట్టు లద్దములో కనఁబడెనే?
మఱియొకతె :– అవునే వచ్చినాఁడు. నాకుఁ కూడఁ దెలియును.
ప్రశ్న :– నీ కెట్లు తెలియునే ?
ఉత్తరము :– ముంగిట క్రొత్త యిసుకలో పురుషుని పాదములగుర్తు లున్నవి. అందు చక్రపద్మాది చిహ్నము లున్నవి. రమ్ము చూపెదను.
ఇంకొకతె :– అదేమో అమ్మా. నేనొక్క మాట చెప్పెదను. ఆ పురుషుఁ డిచ్చట మనలోఁ గలసి సమీపమందేయున్నాఁ డనితోఁచుచున్నది. ఇప్పుడిచ్చటఁ బూవులే లేవుకదా ఎట్టిపరిమళము గుమాయించుచున్నదో చూచితిరా. ఇట్టి వాసనగల పుష్పములు మన రాజుగారి తోఁటలోనైన నున్నవా? ఆయన యెవరో దివ్యపురుషుఁడు పోవే.
మఱియొకతె :– పొండమ్మా మీరు చెప్పు నది విని సిగ్గులచేటుగా నున్నది. అట్టిదివ్య పురుషుఁడు మననడుమనా వచ్చినిలుచుండును? ఈ వార్త దమయంతికి చెప్పి జాగ్రత్తగ నుండుమని హెచ్చరించి మనము కావలికాచి యుందము రండు పోదముపదండని యందఱు దమయంతి యొద్దకుపోయిరి.

## నలుఁడు దమయంతిని జూచుట.

నలుఁడును క్రమక్రమముగ కక్ష్యాంతరములెల్లఁ గడచి యంతర్గృహంబుఁ బ్రవేశించి దమయంతి యుండు విశాల చంద్రశాలఁ జొచ్చి యచ్చట చుక్క లనడుమ చంద్రబింబమువలె సఖీజనుల నడుమ పట్టు మెత్తకుట్టిన బంగారు మేలియొఱగు పానుపు పీఁటపై నొప్పులు కుప్పవోలెఁ గూర్చుండి చెలులతో సల్లాపము లాడు దమయంతిని చూచి యంతరంగమున సంతసించి మనువుకుదర్ప వచ్చినవాఁడు కావున తనమనస్సు చలింపనీక నిస్పృహుఁడై కొంతవడి యుండి దేవత లొసంగినమాయను విడిచిన తతక్షణము తెఱమఱుఁగు జాఱఁ బొడఁగట్టు నాయక వేషధారివలె మొగులు తొలఁగిన వెలుఁగు నిండుఁ జందురురీతి తటాలున నసమానరూప తేజోవిలాసములు ప్రకాశింప నగపడుటయు చెలు లాశ్చర్యము సంభ్రమము లజ్జ భయము మదుల పెనఁగొన నందెల ఘల్ ఘలారవములు క్రందుగ సందడింప దిగ్గనలేచి ఱెప్పవ్రాల్పక యాయన సౌందర్యము కన్నులచేఁ ద్రావుచున్నారో యన్నట్లు చూచుచుండిరి. దమయంతియు లేచి నిలఁబడి యతని యందము దెందమునకు నానందము గల్పింప మెచ్చుకొనుచు హంస చెప్పిన మొక్క ట్లు కానఁబడుట నతఁడు నలుఁడేమో యని శకించుచు నంతఃపుర ప్రవేశము మనుష్యమాత్రునకు దుస్సాధము కావున నలుఁడు కాఁడు దేవపురుషుఁ డనుకొనుచు ధీరోదాత్త గావున జంకక, ఉత్తమక్షత్రియ కావున గాంభీర్యము విడువక, శీలవతి గావున సిగ్గుపాయక, శిర మొకించుక వ్రాల్చి యింటి కరుదెంచిన యథితిని సత్క రింపకుండుట మర్యాదగాదని యెంచి మెల్లగను మృదువుగను మధురముగను ఇట్లనియె.

## నల దమయంతుల సంభాషణము

మహాత్మా ! నిన్నేమని సంబోధించుటకు నేరకున్న దానను. నీరూపము – వేషము – లక్షణముఁ బట్టి మహారాజకుమారా యని సంబోధింతునా యన నన్య సాధ్యమగు నంతఃపుర ప్రవేశమును, అందు నీవు కనఁ బఱిచిన విద్యాసామర్థ్యమును, నీ తేజమును, చూచిన దివ్యపురుషుఁడ వను సందేహము బాధించుచున్నది. నన్న గ్రహింప వచ్చిన దివ్యపురుషుఁడ వని పూజింతునో యతిథివగు మహారాజ కుమారుఁడవని యాతిథ్య మొసఁగి సత్క రింతునో నేరకున్న దానను. వినోద క్రీడలకుఁ దగు నెలవున నున్న దానఁ గావున నాకస్మికముగ వచ్చిన నీకు నర్హసత్కా రము లనరింపఁ జాలిమికి విచారపడుచున్నాను. నాయంజలి గ్రహించి నన్ను క్షమించి నాచెలు లమర్పించిన యీ యొఱగు కుర్చిపై విశ్రమింపుము. సంచార శ్రమము పాయ నా సఖులు వింజామరములు వీచువారు. మఱియొక మనవి. ఎందుండి యెందేగుచు నిందులకు విచ్చేసితివి? పూర్ణచంద్రునిగాంచిన పాలవెల్లిని

బోలి యేకులము నిన్నుఁగాంచి ప్రశస్తి వహించెనో? లోహమున సువర్ణమువలె వర్ణముల నేవర్ణములు నీ నామధేయము నఁ జేరి పావనము లయ్యెనో? తేనెపలుకుల మావీనులకు విందొనర్ప ప్రార్థించెద ననిన నలుఁడు చెలులర్పించిన గద్దియపై నుద యాద్రిని సూర్యునివలెఁ గూర్చుండి యిట్లనియె.

కమలాక్షి ! నేను దేవదూతను. ఇంద్రాదులపనుపున వచ్చినవాఁడను. వారొసఁగిన విద్యవలన నంతఃపుర ప్రవేశము సాధ్యపడియెను. వారు తమ మాఱుగ నీతో కొన్నిమాటలు నన్ను మనవిచేయు మనిరి. నీకు చిత్తమేకా గ్రముగ నున్నది కదా? ఇక్క డ మనవారు గాక క్రొత్తవారు లేరు గదా? దేవ రహస్యమును నేను వెల్లడింప వచ్చునా? అట్లైన వినుము. నీ రూపలావణ్య విభ్రమాదులు బృందారక బృంద మధ్యమున నారదుచే విని యింద్రాగ్ని వరుణ యములు మోహపాశ బద్ధులై మనములు నీయంద నిలిపి పురివెలుపలవచ్చి నిలిచియున్నవారు. గుణా గుణములు పరిశీలించి వారియం దొక్క ని నీవు వరించి నీ జన్మము సార్థక పఱుచుకొనుము. వారు చావు ముదిమి నిద్రలేని వారని నీ వెఱుఁగుదువు కదా? అందు నింద్రుఁడు దేవతలకు రాజు. వాసస్థానమా సార్థకనామమైన నాకలోకము. విహార స్థలమా నందనోద్యానము. గృహమా వైజయంతము. దొడ్డిఁ గట్టిన యావు కామధేనువు, పరిచారికలా యచ్చరలు. చెల్లెలా యని శచీదేవి గారవింపనమ్మా యని జయంతుఁడు పాదములపై వ్రాల నీ సౌందర్యము వేయికన్నులఁ జూచియు తనవిలేక యింద్రుఁడు గ్రుక్కి ళ్లు మ్రింగ చింతామణి యరుఁగులపై బంగరు టుయ్యల లూఁగు పుణ్యము నీకు నయాచితముగ నశ్రమముగ కలుగుచున్నది. ఎంతటి పుణ్యురాలవోకదా తొలిజన్మమున నే వ్రతములు చలిపితివో, ఏ దేవతల నారాధించితివో, లేకున్న నిట్టి మహాభాగ్యము నీకు లభించునా? అట్టి యింద్రునికి భుక్తి ప్రదాతయైన యగ్ని హోత్రునేని వరింపుము. ఆయన సర్వదా శుచి. ముక్క ంటికి ముక్క ంటితనము కలిగించినవాఁ డాయనేకదా? మన్మథుని దహించిన యతఁ డతఁడేకదా? సమస్త ద్విజు లతనినే కదా సేవింతురు. శ్రీ ప్రదాత యతఁడే కదా. శివునకు ముఖ్యతను వెవరు? అట్టిజాతవేదునైన వరింపుము, కాదేని సమవర్తియగు ధర్మరాజు నైన కోరుకొనుము. కాదేని సకలరత్నాకరవల్లభు వరుణునైన గ్రహింపుము. వీరియం దెవ్వరిని వరించి నను నీ జన్మము సార్థకము.

దమ :- ఓ వేలుపురాయబారీ ! ప్రశ్న మొక్క టి యుత్తరము మఱియొకటి యగుటయేమి చమత్కా రము? నీ వంశమేది నీ పేరేదియని నే నడిగిన నేమియో ప్రసంగించుచు వృథా శ్రమపడితివే ఇది దేవదూతల యందలి విలక్షణ లక్షణమా?

నలుఁడు :- బాలికా ! దేవశ్రేష్ఠులు నిన్ను వలచిన వృత్తాంత మెఱిఁగింప నేమేమియో చెప్పితి ననెదవే యిది తగునా? నాకులనామము లెఱిఁగిన నీకు రాఁగల లాభమేమి? మనుష్యుఁడ నైన నా చరిత్రముకంటె దేవతల చరిత్రము శ్రేష్ఠముకాదా?

దమ :- శ్రేష్ఠమైనను కనిష్ఠమైనను బాలికలకు కోరిన పదార్థమున ప్రీతి మెండగుట లోకధర్మము. దప్పి కొన్నవారికి హితమెయ్యది. నీళ్లా ? నెయ్యా ?

నలుఁడు :- నీవు ధర్మశాస్త్ర మెఱిఁగిన దానవు. తనపేరు తాను చెప్పుకొనుట ధర్మమా ? ఆచారము ప్రథమ ధర్మము. నన్నేల యనాచార మార్గముఁ ద్రొక్కి ంపఁ జూచెదవు? నీవు రాచకూఁతురవు. మాన్యురాలవు. నీయొద్దకు కార్యార్థమై వచ్చితిని. మైత్రిభంగము కలిగింపరాదు. కావున నింతమాత్రము చెప్పెదను. నేను క్షత్రియుఁడను. మనుజ విభుఁడను. పేరడుగకుము దానివలన నీకుఁ గాఁగల కార్యములేదు. సమక్ష వ్యవహారమున పేరితో నేమి యావశ్యకము?

దమ :- పేరు చెప్పుటే నీ కనాచారమైన రాచకన్నెలు పురుషులతో నగళ్ళ లోపల మాటలాడుట సదాచారమా? నేను వెడలిపోయెదను. నీవును సెలవు తీసికొనవచ్చును.

నలుఁడు :- కల్యాణీ పోకుము. పోకుము. ఏదియో నెపము పెట్టి నేను వచ్చిన కార్యము నాలోచించి యనుకూల ప్రత్యుత్తరమేల యీయవు? నీకు శ్రేయస్క రమైన దేవకార్యమునకై వచ్చిన వానితో సంభాషింపకపోవుట యుచితమా? అది దేవతల నగౌరవించినటులు కదా? శుభస్య శీఘ్రమనఁగా వినలేదా? నీవు వలచినవాని పేరు చెప్పుము నేనే పోయి యా సంతోషవార్త వారి కెఱిఁగించి కృతార్థుఁడనయ్యెద. నా రాకకు నింద్రుఁడు వేయి కన్నులు విచ్చి యెదురు చూచుచుండును. అగ్ని హోత్రుఁ డెంత తపించుచున్నాఁడో, జలాధిపతి యెంత కరఁగిపోయెనో, అంత కుండు నంతము కలవాఁడగునేమో.

దమ :- రాజకుమారా ! ప్రశ్నమున కుత్తరము తప్పఁ దక్కి న దంతయుఁ జెప్పుచున్నావు. నేను నట్టులే చేయనేర్తును గాని నాకది సరిగాదు. వారు దేవతలు గావున వారు పూజార్హు లగుట తొలుత వారికి నమస్క రించెద. వారు తులసిదళములే కాని జాజిపూలుగారు. దేవతలగు వారికిని మనుష్య స్త్రీ నగు నాకు నెక్క డి దాంపత్యము? ఆఁడు జింక యేనుఁగును వివాహమాడునా ఆడి లోకము నవ్వదా?

కం. కయ్యమునకు నెయ్యమునకు

వియ్యమునకు సమతవలయు వే ఱొండైనన్
గయ్యము గెలువదు, నిలువదు
నెయ్యము వియ్యంబు పొసఁగ నేరదు మొదలన్.

అనఁగా వినలేదా? సరిగాని దాంపత్యము సరిగాదు. నీవు వలచినవానిపేరు చెప్పుమంటివి. నేను నలమహారాజును వరించి యున్నదానను. ఆయననుదప్ప మఱియొకని కోరుదానను గాను. ఇఁక నన్యులఁగూర్చి నాతోసంభాషింప నీకు న్యాయము కాదు.

నల :- ముగ్ధా ! శ్రీమహాలక్ష్మి యింటిలోనికి రాఁజూడ తలుపు మూయుదాని నిన్నొకతెనే చూచుచున్న వాఁడను. సిరి రామోఁకాలొడ్డె ననుట నీ కారణముననే కలిగెనేమో? దేవతలు నిన్ను వరింప వారిని వల దని మనుష్య మాత్రుని వరించు నీ తెలివికి నేనేమను కొందును. శరత్కాల చంద్రికకు పైఁట కొంగడ్డము పట్టెదవేల? సర్వజన కాంక్షితమైన స్వర్గము నీకేల యరుచి యయ్యె? సర్వలోక నమస్కృతులపై నీకేల యొల్లఁబాటు కలిగె? మర్త్య స్త్రీని నీ వమర్త్య స్త్రీ వగుటకేల యొల్లవు? ఇను మినుముగానే యుండుట మేలా వరుసవేదిని గూడి బంగారమగుట మేలా? నలుని వరించెద నంటివి. నీ మాటకు నాకు నవ్వుదయించుచున్నది. ఇంద్ర, జాతవేద, ధర్మరాజ, ప్రచేత శ్శబ్దముల యర్థమును, నలశబ్దార్థమును పరిశీలించిన వారికిని నీవు వరింప నుద్దేశించినవానికిఁగల తారతమ్య మెఱుక పడును. తృణము నాశించి సువర్ణము వర్జించువారిని లోకులేమందురో నీవే యాలోచింపుము. నలుఁడు నీకుఁ బూజ్యుఁడైనచో నలునకుఁ బూజ్యులైన వారు నీకేల త్యాజ్యులైరి?

దమ :- రాయబారీ ! స్వర్గము మహాసుఖప్రదేశమని కొండాడితివి. ఇక్కడ చేయు సత్కర్మము కొలఁదికదా యక్కడ సుఖానుభవము? ఇక్కడివారు స్వర్గమునకుఁ బోదురు. స్వర్గమువారెక్కడికి పోదురు? ఇక్కడ కేకదా రావలయును? ఇక్కడి వారు కూర్ధ్వగతి. అక్కడి వారి కధోగతి. ఏలోకము మేలు? స్వర్గము మితసుఖమే కదా. ఇందు స్త్రీలు పతివ్రతలై రేని మోక్షాధి కారము వహింతురుగదా? పతివ్రతలఁజెనకి దేవతలైనను మాన ప్రాణములు దక్కించు కొనఁగలరా? కావున దేవత్వ మెక్కుడా? పాతివ్రత్య మెక్కుడా? అనుసూయను బరీక్షింపవచ్చిన త్రిమూర్తు లెట్టి వారైరో లోక మెఱుఁగదా? నీ వెఱుఁగవా? వారెఱుఁగరా? నలఁ రాజెట్టివాఁడైన నగుఁగాక. ఆయన నిదివఱకే వరించినదానను. త్రికరణముల మనస్సు ప్రధానము. నా దేహము మనస్సు ప్రధానము. నా దేహము మనస్సు పరునకీయఁజాల. వాఁడెవఁడైననగుఁగాక. అటులిచ్చుట కాముకి లక్షణముగాని పతివ్రతలక్షణము కాదు. కుట్టనుఱుందు వఱకు పతివ్రతమాఱు మను వనుమాటయే యెఱుఁగదు. శబ్దార్థమువలన దేవతలు గొప్పవారని సాధించితివి. నీవు భూషించితివని నేను దూషింపఁజాలను గాని వృద్ధశ్రవుఁడగు పాకశాసనుని, కృశానుఁడగు ఆశ్రయాశుని, పరేతరాజగు శ్రాద్ధదేవుని, విషపతి యగు పాశి నెవ్వరెఱుఁగరు? వీరిలో నొకరిఁ గోరక నలచక్రవర్తిని గోరిన లోకము నవ్వునంటివి. మహీ మహేంద్రుఁడును, శాసితాహితమహీ భృన్మండలుఁడును, అధిక ప్రతాప యుతుఁడును, సర్వదా శుచియు, దండనిపుణుఁడును, మిత్రనందనుఁడు భువనాధీశ్వరుఁడును అపార గాంభీర్య నిధియు నగు నలుని నేను వరింపలోకము నవ్వెనేని దానిని వివేకము లేనిదానిగ నెంచెద. వారి నలువురయం దొక్కని వరించిన తక్కిన ముప్వుర కసూయ జనించునుగాని నేను తద్గుణవిశిష్టుని నలుని వరింప వారెల్లరు సంతసింతురని నా నమ్మకము.

నల :- చతురమతీ ! దేవతలను మాటల చేతనే సంతోషపెట్టఁజూచెదవు. నీవు దేవతలను వరింపక పోయితివేని వారు నలునియం దావేశించి యతఁడు నిన్నొల్లకుండఁ జేయుదురు. అప్పుడేమి చేసెదవు?

దమ :- మాయింటఁ ద్రాడులేదా? నూయి లేదా? నిప్పులేదా? ఈ యూర నింత విష మమ్మరా?

నల :- బేలా ! మేలుమేలు. త్రాటిని ఆశించితివా ఆకాశమార్గమున నీవుపోవునపుడు ఇంద్రుని యదృష్టమే పండును. నూయి వెదకితివా వరుణుని పుణ్యమే పుణ్యము. అగ్నిలో ప్రవేశించితివా ఆయనకు మ్రొక్కఁబోయిన దేవర యెదురుగా వచ్చినట్టు, నీవెట్లు దేహము విడిచినను ధర్మరాజు భాగ్యమే విడిచినను ధర్మరాజు భాగ్యమే భాగ్యము, తలచుట్టు తిరిగినను కడి నోటియొద్దకే వచ్చునట్టు నీ వెన్ని పోకల పోయినను తుదకు దేవదల బారిఁబడక తప్పించుకొనలేవు. ఇష్టము లేక చిక్కుటకంటె మనఃపూర్వకము గనే వరించి సుఖించుట మేలుకదా.

దమ :- నీవు నిజముగ యమకింకరుఁడవే కాకున్న నిట్లు నన్ను అప్రియవాక్కు లను శూలముల నొప్పింతువా? నీ వేమి చెప్పినను నేను వారిని వరింపను.

నల :- నేను నీ మేలు కోరినవాఁడను. నిన్ను నొప్పింప నాకు రాఁగలలాభమేమి? దేవతలు కోరిరేని నిన్నెట్లును వివాహము చేసికొనక విడువరు. విధిలేక లోపడుటకన్న సంతోషముతో నీవే వరింపుమని నీకు హితము బోధించు వాఁడనే కాని బాధించు వాఁడనుగాను. వారినివరింపనే వరింపనంటివి. ఇంద్రుఁడు కల్పవృక్షముఁగోరి నిన్ను స్వర్గమునకు రప్పించిన నీవేమి చేసెదవు? అగ్ని హోత్రుఁడు సర్వకామదమైన యధ్వరమున నిన్ను గ్రహింపలేఁడా?

తనయొద్ద నున్న యగస్త్యుని వేఁడి నిన్ను వరముగా యముఁడు కోరిన నీవు చేయఁగల దేమి? వరణుఁడు కామధేనువును గోరిన నిన్నుఁ గొనిపోయి యీయదా? కావున నీవు పట్టుదలమాని వారిలోనొకనివరింపుము. అనిన దాని ప్రతియుక్తి చెప్పనేరక తన కోరిక విఫలమగు నను దుఃఖమున దమయంతి వెక్కి వెక్కి యేడువ సాగెను.

నలుఁడును ఆమె దుఃఖమును జూచి సహింపజాలక దేవీ ! యేల దుఃఖించెదవు. నేనే నలుఁడను. కార్య భారము వహించి వచ్చినప్పుడు చెప్పవలసిన దంతయు చెప్పక తప్పదుకదా. ఇప్పటికైనను వారిని వరించి నన్నుఁ గృతార్థుఁ జేయుము.

మత్తకోకిల. భూరిసత్త్వులు సర్వలోకవిభుల్ విభూ
తిసమృద్ధులి । ద్ధోరుకీర్తులు నిన్నుఁగోరుచు
నున్నవార మరోత్తముల్ । వారిపారజం
బుఁ బోలనివానినన్ను మనుష్య సం । సారిఁ
గోరఁగఁ జన్నెనీకుఁ బ్రసన్నులై సురలుం
డఁగన్.

కం. దేవతలక ప్రియంబులు
గావించి మనుష్య లధమగతులగుచు రిలన్
గావున వారి కభీష్టము
గావింపుము నన్నుఁ బ్రీతిఁ గావుము తరుణీ !

అనిన తోడనే యామె తటాలున లేచి తెఱమాటునకుఁ బోయెను. నలుఁడును అచ్చటి చెలికత్తెతో మీ నెచ్చెలి దేవతలకేమి ప్రత్యుత్తరము చెప్పుమ నెడినో తెలిసికొని రండనిన వారు పోయి మరలివచ్చి మహారాజా ! రేపు స్వయంవర కాలమున దేవతల యనుమతి వారి సమక్షమున మిమ్ము వరించుదానను. అట్లైనవారు మనపైఁ గిని యకుందురని మాదేవి తమతో మనవి చేయుఁడనియె ననిన నలుఁడు మరల దేవతల యొద్దకు వచ్చి యావద్వృత్తాంతము దెలిపెను.

## దమయంతి స్వయంవరము

మఱుసనాఁడు మహావైభవముతో శృంగారింపఁబడిన స్వయంవర మంటప మందు బ్రహ్మ, శివుఁడు, కుబేరుఁడు, శేషుఁడు తప్పఁ దక్కి న వారందఱు పదునాలుగు లోకములఁగల ముఖ్యులువచ్చి వారికి వారికి నిర్దేశింపఁబడిన గద్దియలపై యథా సుఖముగ నాసీనులైరి.

రుక్మిణి :– బ్రహ్మమొదలయిన వారేల రాలేదు?

తండ్రి :– నేను తాతను. నన్ను దమయంతి వరించునా యని బ్రహ్మరాలేదు. శివుఁడు అర్థనారీశ్వరుఁడు కదా. తనకు సవతిపోరు కలుగునని పార్వతి కదలనందున శివుఁడు రాలేదు. కుబేరుఁడు పెండ్లికి పోవలయునని మోయఁగల సొమ్ములన్ని ధరించి కడపట అద్దము నందు తన పింగళనేత్రము చూచుకొని ప్రయాణము చాలించు కొనెను. రాక్షసులు రాకుండ రాజపురోహితుఁడు మంత్రించుటచే నైఋతి రాఁజాలక పోయెను. ఎవరికిఁ గానరాఁడు కావున వాయుదేవుఁడు వచ్చియు రానివాఁడే.

ఇట్లందఱు బారులు దీరి కూర్చుండి యుండ తండ్రి యాసతి చొప్పున దమయంతి యలంకరించుకొని సభామంటపమునకు రాఁగా చూపఱులందఱునిక్కి నిక్కి చూచు వారును, చూచి ముక్కు న వ్రేలిడుకొను వారును, పులకించువారును, తలయూఁచు వారును, కనుబొమ్మ లెగయించువారును. నై చూచుచుండిరి. సునందయను చెలికత్తె కేలూఁది తనకు ప్రతిపురుషునిచూపి చెప్పుచుండ వారిదెస నోరకంట చూచుచుఁ జని చని దమయంతి నలుఁడున్న స్థలంబుఁ జేరెను. అంతకుముందే దేవత లిట్టు లాలోచించిరి. ఈ దమయంతికి మనలను వరింపఁ గూడదు. నలునే వరింపవలయునని యింత పట్టుదల యేల? మనలఁ గాదని నలు నెట్లు వరించునో చూతమని నలువురు దేవతలు నలరూపముతో వచ్చి నలుని ప్రక్క న గూర్చుండిరి. దమయంతియుఁ దొలుతటి పీఠముపై నుండిన నలునిఁజూచి యెంతో సంతోషముతో దేహ ముప్పొంగ పూల హారము గేలఁగొని యతని మెడను వ్రేయఁ బోయి ప్రక్క న మఱియొక నలునిఁజూచి శంకించి కేలు వెనుకకుఁ దీసికొని పాఱఁ జూడఁగా ఆయన ప్రక్క నింకొక నలుఁడు ఆయన ప్రక్క మఱియొక్క నలుఁడు ఆయన ప్రక్క వేఱొక్క నలుఁడుగా ఏవురు నలులు కనఁ బడిరి. ఈయనా నలుడు ఆయనా? ఆయన కాఁడు ఈయన. ఈయన కాఁడు ఆయన కాదు కాదు ఈయన అని వెనుకకు ముందఱకుఁ బోయి తెలియ లేక దిగ్భ్రమ చెంది యాతలోదరి యేమి చేయుటకు నేరక అట్టె ఆలోచించి యిది దేవమాయ. ఇందు నలువురు దేవతలు. ఐదవవాఁడు నలుఁడు. ఆయన వీరిలో నెవరో



దమయంతి నలుని వరించుట.

యని యేవురను వారి లక్షణములను జక్కఁగఁ బరిశీలించెను అందు నలువురియందు ఱెప్ప పాటులేక, పాదములు నేల తగులక, పుష్పములు వాడక లలాటము చెమరింపక యుండుట చూచి వీరు దేవతలు ఈయైదవ పురుషుఁడు నలుఁడని నిశ్చయించియు దేవతలయందు తిరస్కా ర భావముఁ జూపరాదని కరకమలములు మోడ్చి యా నలువుర నుద్దేశించి యిట్లు ప్రార్థించెను.

అమరవర్యులారా ! మీరు లోక పాలకులరు. ధర్మరక్షణము మీకు విహిత కార్యము నేనా మానవిని. అధర్మమందు మేము వర్తించిన శిక్షింపఁగలవారు మీరు. అట్టి మీరు ధర్మపథముననుండు నన్ను వంచింప నాలోచింపఁ దగునా? తొలుతనే నలుని వరించినదాన నని సకలభూతముల యంతరంగవృత్తు లెఱిఁగిన మీకుఁ దెలిసి నదియే. పాతి వ్రత్య రక్షయే నాదీక్షయనియు మీ రెఱుఁగుదురు. నేను మీ దాసురాలను. మీరేవురు ఏకాకారమున నున్న నిందఱను వరింప నాకగునా? ఒక్క నినే కదా నేను వరింపఁగలదానను. కావున నా యందను గ్రహించి మీ మీ రూపముల నుండుఁడు. మీ యంశముల జనించిన నలరాజును నేవరించి మీ ప్రసాదమున పాతి వ్రతహాని లేక ధన్యురాల నయ్యెద. నా శీలము కాపాడుభారము మీది" యని యనేకవిధముల స్తుతింప వారును ఆమె దీనోక్తు లాలించి సంతోషించి మాయమై యాకసమున నిలిచిరి. దమయంతియు పుష్పదామంబు నలునికంఠమున వైచి యతని వరించెను. వివాహము మహావిభవముతో జరగెను. ఆ సమయమున దేవతలు నలుని చిత్త శుద్ధికి సంతోషించి ప్రత్యక్షమై యతనికి వరము లిచ్చిరి. అతండు చేయు యజ్ఞము లందు తాను ప్రత్యక్షముగ హవిస్సును గొనెద నని యింద్రుఁడును, వలసినచోటఁ దాను ఉదయించువాఁడుగా అగ్నియు, అతని మన స్సెప్పుడు ధర్మమునందే నిలిచి యుండునట్లు ధర్మరాజును, అతఁడు కోరిన చోట జల ముప్పతిల్లునట్లు వరుణుఁడును నలునకు వరములిచ్చి తమవిమానములెక్కి యాకాశమార్గమున స్వర్గమునకు పోవుచుండిరి. ఇట్లు పోవువారికి ద్వాపరముతోడ భూలోకము నకు పోవు కలి సపరివారుఁడై యెదురుపడి నమస్క రించి యిట్లనియె.

కలి :- దిక్పాలకులారా ! మీరెందరుగుచున్నారు?

ఇంద్రు :- నీ వెందేగుచున్నావు?

కలి :- భూలోకమున దమయంతీస్వయంవరము జరుగనున్నది. ఆమెను వరింపఁ బోవుచున్నాను. మీరీవార్త విన నే లేదు కాఁబోలు.

ఇంద్రు :- వినను వింటిమి. కనను కంటిమి. దమయంతిని నీవు వరింపవలసినదే. ఆమె నిన్ను వరింపదు.

కలి :- ఏమీ ! నన్ను వరింపదా ? ఎట్లు వరింపదో చూతును గాక.

ఇంద్రు :- ఆమె పతివ్రత. రెండవమగని నాశింపదు. నీ యుగధర్మ మామె యొద్ద చెల్లదు.

కలి :- పరమ సంతోషము. నన్ను విడిచి యింకొకని వరింపకుండును. నా యుగ ధర్మమైనను పరుల విషయమందే కాని నా విషయమందుఁ గాదు. నా భార్య పతివ్రతగానే యుండవలెను.

ఇంద్రు :- ఆమె యిదివఱకే యొకనిని వరించినది.

కలి :- స్వయంవరము కాకముందే ?

ఇంద్రు :- నిన్ననే అయినది.

కలి :- మీ కెట్లు తెలియును?

ఇంద్రు :- మే మచ్చటనుండి వచ్చు చున్నాము.

కలి :- భోజనమునకు పోయి యుంటిరా?

ఇంద్రు :- ఆఁకలికి భోజనమే ఫలము. వివాహము తప్పిన విందైన వలదా?

కలి :- స్వయంవర కాలమున మీరచ్చట నుంటిరా?

ఇంద్రు :- ఉంటిమి.

కలి :- దమయంతి మిమ్ము వరింప లేదా ?

ఇంద్రు :- లేదు.

కలి :- ఎవనిని వరించెను?

ఇంద్రు :- నల చక్రవర్తిని.

కలి :- మనుష్య మాత్రునా?

ఇంద్రు :- దేవసముని.

కలి :- మీరు గ్రుక్కి ళ్ళు మ్రింగుచు చూచుచుంటిరి కాఁబోలు.

ఇంద్రు :- మెచ్చి వరము లిచ్చితిమి.

కలి :- మీ రెంత లజ్జ విడిచి మాటలాడుచున్నారు. మీరు కోరిన స్త్రీ మీ సమక్షమున మఱియొక మర్త్యుని వరింప నవమానమునకు ప్రతికారము చేయ లేక యూరక వచ్చినది గాక మీదోషమును గప్పి పుచ్చుచున్నారు. అనలుఁడనని

చెప్పుకొను దహనుఁడా ! నీవెట్లు నలుని తృణముగఁజూడక సహించితివి? ధర్ముఁడా ! నీవు దండివని యామె తిరస్క రించెఁ గాఁబోలు. పాశీ ! నీ పలుచతనమువలన స్త్రీలకును గౌరవార్హుఁడవు కాకపోయితివి. నేనచ్చట నుండి నా... అయినదాయె. ఇప్పుడు మించినదేమి? మీకుఁ గలిగిన యవమానము నేను దీర్పఁగలవాఁడ. నేని దేపోయి నలుని గర్వ మణఁచెద. మాయచేత దమయంతిని గొనివచ్చెద. పాంచాలిని పాండవులవలె మనమేవురము పంచుకొందమా?

ఇంద్రు :- ఛీ కలీ ! నలుఁ డనిన నీవు అసదుగాచూచుచున్నావు. ఆయనను జెనకితివా నీ మానము ప్రాణముకూడఁ గోలుపోవవలసి వచ్చును. జాగ్రత్త దమయంతి మాకు చెల్లెలు. మేము మనసార నామెను నలున కిచ్చితిమి. నలుని చెనకిియైన కొన్ని నాళ్లు జీవింతు వేమో కాని దమయంతిని చెనకితివా నీకు నూతేండ్లాగడియన నిండును. ప్రాణములమీద నాశకలదేని యామెను తల్లివలెఁ దలఁపుము.

కలి :- నలుఁడు గిలుఁడు నాకొక లక్ష్యమా? చూడుఁడు వాని నేమి చేసెదనో,

తే. ఆవగింజలు తాటికాయలుగ నాడి
దొడ్డసేయుదు సన్నంపుదోస మైన
హరిహర బ్రహ్మలైన నాయంతవారె
కపటమాహేంద్రజాలాది కౌశలమున.

కం. కాదంబరిఁ ద్రావింతును
జూదం బాడిందు వలపుఁ జొక్కు లఁ బెట్టన్
బైదలుల నియోగింతును
వైదర్భతనూజమీఁది వల పుడిగింతున్.

తే. వేయుమాటలు నేల యో విబుధులార
యవధరింపుఁడు నిజము మీయడుగులాన
భూమితో భైమితోఁ బెడఁబాపువాఁడ
నిమిషమాత్రమునంద యానిషధపతిని.

అని మొగమునఁ గంటుపెట్టుకొని భూలోకమువంకఁ బోయెను.

ఇంద్రాదులును "ఈ పాపాత్ముఁడు మూర్ఖుఁడు. పట్టినపట్టువదలువాఁడు కాఁడు. ఇతని యుత్సాహము దైవకల్పితమైనట్లు తోఁచుచున్నది. పుణ్యశ్లోకుఁ డగు నలున కే యాపద రానున్నదో మన మేమి చేయ వచ్చును? అయినను కనిపెట్టి యుందము గాక" యనుకొనుచు దినమునకుఁ బోయిరి.

నల దమయంతులు వివాహానంతరము కొన్ని దినములు కుండినమందే యుండి పదపడి నిషధకు పోయి యథా సుఖముగ వర్తించిరి.

## కలిపురుషుఁడు నలునియందుఁ బ్రవేశింప సందులు రోయుట

భూలోకమున దిగిన కలిపురుషుఁడు నలునియందుఁ బ్రవేశింపఁ జూచెను గాని యా యూరియందు ప్రవేశించుటకును సందుగాన రాదయ్యె. చచ్చెడివాని పాలికివచ్చెడి వారందఱు కింకరులన్నట్లు ఎక్క డ నెవరిని చూచినను వానికి మరణభయము కలుగుచుండెను. మూఁడు సంధ్యలందు ద్విజులు గ్రహించు జలాంజలిని చూచి తన్ను శపింప నెత్తిన జలముగ భయపడి పరువెత్తును. హోమధూమములు తనకై పేర్చిన చితి ధూమములుగ ను, వేదధ్వనులు కళాఘాతములుగను, యూప స్తంభములు తనపాలి కొఱ్ఱులుగను, ఊర్ధ్వపుండ్రములు ఖడ్గములు గను, యజ్ఞోపవీతములు పాశములుగను తలంచి వడవడవణఁకుచు నిట్లు తలంచెను. అయ్యొ ! ఏమి గ్రహచారబలమో దేవతల యెదుట వృథాపౌరుషములు పలికివచ్చితి. నలుని రాజ్యమున నిలువ నీడయు దొరక లేదు, నాయుగమున నేను చేసిన యేర్పాట్లన్నియు నీయుగమున నెంతలోరూపుమాసి పోయెను. రాష్ట్రమున నొకఁడైన నా శిష్యుఁడు, నాభక్తుడు, నాధర్మమును రక్షించువాఁడుండడా ఆ దోషము రాజుమీఁదిఁ బెట్టి నలుని పీడింపఁ జూచితిని సంధ్య వారువక, సారాయము మాంసము మరగి, పరస్త్రీ పరధనముల కాశించి, యప్రమాణములు పలుకుచు, అసత్యము లాడుచు, వేదనిందచేయుచు, కామదాసులై, క్రోధకింకరులై, లోభదూషితులై జూదమాడుచు దైవగురు దూషణము చేయుద్విజుఁడొక్క ఁడును గానరాఁడు. ఏమీ యాశ్చర్యము ! వ్యాపారమున ద్రోహముండు నందురే. తప్పుతూనిక ఱాలు, అఱుగ రాచినకొలఁత పాత్రలు, అడుగున చింతపండంటించిన తక్కె డలు, నట్టనడుము ముల్లుండని త్రాసులుగాని, కొలఁత పాత్ర లోరగిలనుంచి కొలుచువారుగాని, ఒకటి చూపి మఱి యొకటి యిచ్చువారుగాని మిశ్రిత పదార్థములు శుద్ధము లని యిచ్చువారుగాని కంటికి గోచరింపలేదు. మన ప్రభుత్వముతో పాటు వీరందఱు

మాయమైరి కాఁబోలు. అని తిరిగి తిరిగి విసిగి తన ప్రధానులఁజూచి యిట్లనియె. స్థూలదృష్టి నెంతచూచినను మన కార్యము సాధింప నుపాయముకనఁబడ లేదు. కావున మనము సూక్ష్మదృష్టిఁరోయ వలసి యున్నది. నా ప్రభుత్వకామున మీరెన్ని అవాఙ్మాస గోచరములైన కార్యములు చేసితిరో నేను మఱచితినా. తగినట్టు బహూకరించితిఁ గదా? ఇప్పుడును నా యందు మీరు భక్తి తప్పక నాకిహితము సమకూర్ప వలయును. ఓ కందర్పా ! కల్లచెఱుఁగు మాయుమాయ లాఁడులును, మగనిఁ బాసిన మగవలును, పతి జీవించియుండ దీర్ఘకాలము పుట్టినయింటనుండి తరుణులును, ముదుసళ్ళ వివాహమాడిన యువతులును, విపరీతనిష్ఠగల మీటారులును, పురుషులగోష్ఠిఁ దిరిగెడి కాంతలును, జార పురుషుల భార్యలును, వయస్సున నుండు నపత్నీకులును, వివాహముకాని రజస్వలలు, సొగసులు మరగిన విధవలు లోనగువారు నీ పాలు; వీరియందు నీవు ప్రవేశించి వీరిచే పాప కార్యము చేయింపవలసినది నీవంతు, క్రోధమా ! తీర్థవాసులును మంత్రవాదులును, దాయాదులును, తర్క వాదులును నీపాలు. లోభమా ! యజ్ఞదీక్షితులు అధ్యయనపాఠకులు, భస్మకుంఠనులు, ముదిమిని బిడ్డలుగన్నవారు, దొంగలు నీపాలు. మోహమా! బాలురు, వైతండికులు, పామరులు, దురహంకారులు, నీపాలు. క్రొత్తపెండ్లికూఁతుతోడ సదా క్రీడించు నలుఁడు నాపాలు. కావున మీరు శ్రద్ధాళులై హతశేషులు మనశిష్య ప్రశిష్యులు దొరకుదు రేమో వెదకి నాకుఁ దెల్పునది. అనిన చీఁకటి తప్పు మీఁది యాశ భీతియు, అభిమానము, లజ్జ, విడిచి కుంటెనకత్తెల పాదములకు వంగి వంగి దండములుపెట్టు నిజదాసులు పురుషులు జయజయ మన్మథ మహారాజా ! జయ రతీశ్వరా ! యని వెంటనంట మన్మథుఁడు పోయెను.

పాములవలె బుసకొట్టువారును, నెత్తురు కాఱ పెదవులు కఱచువారును, పటపట పండ్లుకొఱుకు వారును, ఎఱ్ఱకన్నుల వారును తన్నుఁగొలువ నిప్పులు గ్రక్కు కన్నులతో చెమర్చి వణఁకు దేహముతో ముడివడుచున్న కను బొమలతో పెదవుల నెత్తురుట్టిపడ మీసాలు చలింప హుంకార ధ్వనితో దభక్కా రమున నేలయదుర క్రోధము పోయెను.

కడుపులోని మంటసెగకు కావిపాతిన కన్నులవారును, సుఖము లనుభవించు వారిని చూచి గ్రుక్కి ళ్ళు మ్రింగువారును, పరాన్నము పొట్టపగులఁ దినువారును, పరుల సొమ్ములకు ప్రాణములైన ధారవోయువారును, పామునకు బలిపెట్టని వారును, ఎంగిలిచేతఁ గాకిని విదుర్పని వారును, బిడ్డలచేత భక్ష్యము పెఱికి తినువారును, ధనరాశికై దయ్యాలను తఱుము వారును, పంక్తిభేద మొనర్చువారును, ఆఁకలిగొని యింటికి వచ్చినవారిని పలుక రింపనివారును, తిరిపెము గౌరవముగ నెంచువారును, దాతలకడ్డము పోవువారును, పరులు చూచుచుండ వారికి పెట్టక తినువారును, తన్ను పరివేష్టింప లోభ మరిగెను.

బాలురును, సంసారపంక మగ్నులును, శాస్త్రజ్ఞాన హీనులును, అవేదవిదులును, కన్నులుండియుఁ గనఁ జాలనివారును, వీనులుండియు వినలేని వారును, తెలివి యుండియు ఆలోచింప నేరనివారును, తన్నుఁగొలువ మిథ్యాదృష్టియను తిరుగుడు కన్నుల యిల్లాలితో మోహము పోయెను.

అంత పాతకములను పట్టుదోవతలుగట్టి పగటి నిద్రలను ఉత్తరీయములఁ దాల్చి, పరదూషణములను హారములుగ్రేల, అన్యకాంతాసక్తి యను నంగ రాగము పూసి, యీర్ష్యయను తలపువ్వుధరించి, పండిత ద్వేషమను పూదండను తలకుఁ జుట్టుకొని యసత్యమను నామముపెట్టి, శాస్త్రపురాణ దూషణము సల్లాపముగా గ్రామ్యోక్తుల సాధించుచు, సారాయి బుడ్లునడుమున వ్రేల చనుదెంచు కింకరులఁగూడి కలిపురుషుఁడు పురిలోనఁ జొరరాక వెలుపలకొన్ని నాళ్లుండి రాసభధూళి లగ్నమున, శవధూమమున నావేశించి సత్రముల వంకఁ బోక పూఁటకూలి యిండ్ల వెదకి కానక, కల్లుగుడిసెలలో దూతి యలసట దీర్చుకొనుచు, పాడు వాకిండ్ల నిలుచుచు, దానధారలనైన బురదలజాతిపడుచు, సాధ్వులఁ జూచి తత్తఱిల్లుచు కుంకుమ బొట్లులేని ముత్తైదువుల మోముల ముద్దిడుచు, నైష్ఠికులఁజూచి సోలుచు, భగవద్గీతోక్తి నడలుచు, భాగవత రామాయణపఠనము విని చావుపరువున పాఱుచు, నత్తులేని ముత్తైదువులముక్కు నండగొని, వేశ్య వాటికల సందున నూర్పుచ్చుచు, వేశ్యమాతలతోఁ గలిసి, గుడి మణియముల యొద్దఁ జేరిఁ, యలికి విడిచిన కడపలపై పాదము మోపి, పొరక దుమ్మున చెమట లార్చుకొని, శుక్రవారమునాఁడు తులసి గోయఁబోవు బాలుర వెంటనంటి రాజోద్యానము ప్రవేశించి, యచ్చట తోఁటవారు వారిని వారింపఁ గుత్సించుచు, నందలి కొలఁకున కొన కొంతదూరమున నున్న తాండ్ర చెట్టు రంధ్రమున చేరి పండ్రెండు సంవత్సరములు కాచియుండెను.

## కలి నలునియందు ప్రవేశించుట.

అంత నొక్క నాఁడు నలుఁడు మూత్రోత్సర్జనము కావించి పాదప్రక్షాళనము చేయమఱచి సంధ్యవార్చెను. ఈయనాచార దోషము నెపముగాఁ గొని కలి యతని యందు ప్రవేశించి మనస్సు వ్యాకుల పెట్ట ద్వాపరు నియోగించి తాను నలుని దాయాదుఁ డగు పుష్క రుఁ డనుమతి యొకరాజు దగ్గఱకుఁ బోయి యిట్లు చెప్పెను.



దమయంతి బిడ్డలను వార్ష్ణేయున కప్పగించుట.

"పుష్కరా ! నేను కలిపురుషుఁడను. కారణాంతరముచే నలునిమీఁద కంటు వహించి యతనియందు ప్రవేశించి యున్నాను. అతనికి జూదమునం దాశ కల్పించెదను. నీవతనితో జూదమాడుము. జూదమున పాచికలయందు నిలిచి యతఁ డోడునట్లు చేసెద నీకు జయము నిశ్చయము. అతనిని కట్టువస్త్రముతో అడవులకు తఱుమఁగొట్టుము" అనిన నతఁడును మేలని సంతోషించి వెంటనే నిషధకుపోయి నలుని జూదమాడఁ బిలిచెను.

## నలుఁడు పుష్కరుణితో జూదమాడుట.

నలుఁడును కలిద్వాపరు లావేశించి మనస్సు చెఱుచుటచే జూదమాడ నంగీకరించెను. పెట్టినపందెము లన్నియు నలుఁడోడు కొలఁది చలము హెచ్చుచుండెను. చలముతోడ రోష మతిశయించెను. రోషమువలన బుద్ధిపాటవము చెడెను. ఈ ప్రకారము నిద్రాహారములు లేక నలుఁడు పుష్కరుతో జూదమాడు చుండెను.

ఎప్పటి సమాచారము నప్పుడు తెలిసి కొనుచుండిన దమయంతి తన పెనిమిటికి కలిగిన మనోవైకల్యమునకు మిక్కలి పరితపించుచుండెను. మంత్రులు పౌరులు నలుఁడు తమకు దర్శన మీయనందున దమయంతి వద్దకు వచ్చి "తల్లీ ! యేదుష్టగ్రహపీడయో కాని రాజుగారు దుర్వ్యసనమందు చిక్కు పడినారు. మీరైన నడ్డపడి మరలింప కుండిన మీరును వారును మేమును దుఃఖింపవలసి వచ్చును" అని విన్నవించు కొనఁగా నామె దుఃఖముతో "ఆర్యులారా ! మీరు మాయందు భక్తియు రక్తియుఁ గలవారగుట యింతదూరము చెప్పవచ్చితిరి. రాజుగాని యిప్పటి మనస్థ్సితిచూడ నామాట యందును గౌరవముంచునట్టు లేదు. నేనేమి చేయుదును? దైవమేమి చేయఁ దలఁచెనో. అయినను మీకు దర్శన మిప్పించెద రండని భర్తయొద్దకుపోయి యమాత్యులు, మంత్రులు, పౌరవృద్ధులు, మీదర్శనము కోరి వచ్చియున్నారని చెప్పిన నామె మాటకు నలుఁడు ప్రత్యుత్తరమైన నిచ్చినవాఁడు కాఁడు ఆ వృత్తాంత మెఱిఁగి పౌరులెల్లరు చెడితిమని దుఃఖించుచు వారి వారి యిండ్లకు పోయిరి.

దమయంతియు నవమానపడిపోయియు మనస్సు నిలుప లేక రెండవసారి యటులే చెప్పెను. అప్పుడు నట్టులే యయ్యెను. బలవంతపు విధి యేఁచుచుండ మనయత్న మేమి సాగునని కృతనిశ్చయయై భయశోకముల పాలై దమయంతి బృహత్సేవ యను దాదిని బిలిచి మన రాజుగారి సారధియగు వార్ష్ణేయుఁ దోడితెమ్మనిన నదిపోయి వానిని పిలుచుకొని వచ్చెను. దేశకాలజ్ఞానము గల యాయింతి వానితో నిట్లనియె.

"వార్ష్ణేయా ! నీవు మిక్కలి రాజభక్తి గలవాఁడవనియు రాజుగారి విశ్వాసమునకు పాత్రుఁడవనియు నే నెఱుఁగుదును. మా యందు ప్రీతిగలవారు తోడుపడవలసిన కాలము వచ్చినది. రాజుగారికి జూదమున గెలుపు గలుగుననుట సందేహము. సర్వస్వము ఓడిపోయినట్టే యున్నది. హితులెల్లరుచెప్పి చాలించుకొనిరి. ఎట్టిగతి రానున్నదో తెలియదు. నామాట విని యిది రాజాజ్ఞగఁగొని యీబిడ్డల నిరువురను రాజుగారి రథమునంద కూర్చుండఁ బెట్టికొని పోయి నా తండ్రిగారి వశమున విడువుము. రథమును అశ్వములను అందే విడిచి నీ వచ్చుటనే నలిచిన నిలువుము మఱియెందేని పోయెదవేని పొమ్ము" అనిన ఆమె వాక్యము వృద్ధమంత్రుల కెఱిఁగించి వారి సమ్మతి నింద్రసేనుఁడను కొడుకును ఇంద్ర సేన యను కూఁతును దోడ్కొనిపోయి భీమరాజునొద్ద విడిచి వార్ష్ణేయుఁడు అయోధ్యకు పోయి ఋతువర్ణునొద్దసారథిగ నుండెను.

## నలదమంతి లడవిపాలై పోవుట.

వార్ష్ణేయుఁడు పోయిన యనంతరము నలుఁడు సర్వరాజ్యము నుత్తరీయముతోడ వోడి యూరక యుండెను. పుష్కరుఁడు నవ్వుచు "చక్రవర్తీ ! ఉత్తరీయ మేల పందెము పెట్టితివి. మీసొత్తు దమయంతి కలదు కదా" యనిన రోషవిముక్తుడైన నలుఁడు స్మృతి తెచ్చుకొని "పాపాత్ముఁడా ! జూదమునందు నీవు గెలువలేని సొత్తు నాకీర్తి యున్నది. అదినాకుఁజాలుఁ" బొమ్మనియొంటి వస్త్రముతోఁ దలవంచుకొని తన నిమిత్తమ దుఃఖించు మిత్రులవంక నైనచూడకపురము విడిచి జనములేని చోటికి పోయెను. ఇట్లు పోయి తిరిగిచూడ కట్టుచీరతో దమయంతి మాత్రము తన వెంట వచ్చుచుండెను. ఇట్లు వారిరువురుపోయి పురము వెలుపల మూఁడుదినములు వసించిరి కాని ద్యూతము వలనఁ గలిగిన విద్వేషమున పుష్కరు నాజ్ఞ నొక్కరైనను వారిని పలుకరింపఁ బోరైరి. ఇట్లు మూఁడుదినము లుప వాసముండి నాల్గవనాఁడు అడవులపాలై పోయి నీరే ఆహారముగా సంచరించుచు నొక చెట్టు క్రింద నిలిచిరి. అప్పుడు నలుఁడు దమయంతిజూచి "ప్రియురాలా ! నా వెంట నీవును వచ్చెదవా" అనెను.

దమ :- ప్రాణేశ్వరా ! నా ప్రాణమున్న చోట నుండక యింకెందుండఁగలను ?

నలు :- మనబిడ్డ లేరీ ?

దమ :- మీ మామగారియింట నున్నారు.

నలు :- లేఁగ లొకచోట గోవు మఱొక చోటనా ?

దమ :- ఎండ సూర్యుని వెంట నుండును గాని యగ్ని చంద్రబింబముల వెంటఁబోవునా?

నలు :- సుకుమారీ ! మన మెందున్నామో యెఱుఁగుదువా ?

దమ :- విచారణదక్షులు లేనియు ద్యానమందు
నలు :- బేలా ! ఇది యరణ్యమే.
దమ :- నాథా ! రెంటికి నేమిభేదము ?
నలు :- ఇందు బాటలు లేవే.
దమ :- ఇచ్చవచ్చినట్టు పోవచ్చును.
నలు :- తుమ్మ ముండ్లు - ఏనుఁగు పల్లేరు గాయలు లోనగునవి నిండియుండునే యెట్లు నడచెదవు ?
దమ :- వల్లభా ! బాల్యమున నుద్యానమున తిరుగునపుడు నా సఖు లిట్లే చెప్పి బెదరించుచుండిరి. అవి యేవో యనుకొనుచుంటిని. వృథాభయపడితిని. అవియివా?
నలు :- ఇవి త్రొక్కి న పాదములు నొప్పి యెత్తును.
దమ :- అట్లయిన నేను ముందు ముందు పోయి వానిని ప్రక్క లకు త్రోసివేసెదను. ఆ బాటన మీరు రండు.
నలు :- ఈకణిక రాలెట్లు కాలుచున్నవో చూచితివా?
దమ :- జీవితేశ్వరా ! యీ చెట్టు నీడను నా తొడపై తలయుంచి పండుకొనుఁడు. ముండ్లను త్రొక్కు టచే వాఁచిన మీ పాదములను ఆరాలచే నొప్పి పోవకాఁచి మెల్లగ పిసికెదను.
నలు :- నాతోడ నీ వెట్టు లుపవసింపగలవు ?
దమ :- నేను జీవించియుండ మీరేల యుపవసింపవలె? నేను పోయి కందమూలములు సేకరించి తెచ్చెదను. భర్తగారి భోజన విషయము విచారింపవలసినది భార్యయే కదా.
నలు :- ఈకొండలు, గుట్టలు, గుహలు, పొదలు, నెంత భయంకరముగా నున్నవి చూడవా ?
దమ :- భగవంతుని సృష్టి యెంత వింతగా నున్నది. ఇంతకు ముందెన్నఁడు నాకీ వినోదములు మీరు చూపరైతిరికదా?
నలు :- దేవీ ! దైవవిపర్యాసము చూచితివా యెంతలో మనకు వనవాసము ప్రాప్తించెను.
దమ :- నాథా ! అష్టైశ్వర్యము లనుభవించితిమి, సంసారసుఖ మెఱిఁగితిమి, సంసారమను వృక్షమున ఫలము లగు బిడ్డలఁ గంటిమి. వానప్రస్థాశ్రమము మన కుచితమేకదా. యివ్వనము మనకు యథేచ్ఛముగ భోగ్యమై యున్నది. నాది నీది యనికచ్చకు వచ్చువారు లేరు. పుణ్యులగు ఋషుల సాంగత్యము లభించును. తపస్సునకు యోగ్యమైన చెట్లనీడలు నీళ్లు ఫలమూలములు పరాధీనములు గావు. కావున మన మీ వనములందే సంచారము చేయుచు హాయిగ నుందము.

## పక్షులు నలుని కట్టువస్త్రము నెత్తుకొని పోవుట.

అని వారిట్లు మాటలాడుచు పోవుచుండ వారికి నాఁకలిచిచ్చు కడుపునందు భగ్గు భగ్గుమని మండుచుండెను. ఎండలు మింట మంటలు చెండుచుండెను. తినయోగ్యమైన కాయగసురులు గాని ఆకులలములు గాని దొరక నయ్యెను. అట్టి సమయమున నిర్మానుష్యమైన యాయడవియందు వారి సమీపమున కొన్ని బంగరువన్నె ఱెక్క ల పులుఁగులు వ్రాలెను. వీనినైన పట్టుకొని యీ పూఁట కడుపుద మని నలుఁడు మెల్ల మెల్లగ నడుగు లిడుచుపోయి కట్టుకొన్న వస్త్రమువిప్పి వానిపైవైచెను వైచుటెతడవుగ నాపక్షులన్నియు తివ్వున నా వస్త్రము తోడ నాకసమున కెగిరిపోయి యందుండి నలునితో “దుర్బుద్ధీ ! మేము నీ రాజ్యము ధనము మోసముచే నపహరించిన పాచికలము నీవు కట్టువస్త్రముతో నుండుట చూపోపక యిప్పుడు పక్షిరూపులమైవచ్చి నీ వస్త్ర మపహరించితిమి. యింతతో నే మాయెను” అని కనఁబడకపోయెను.

అప్పుడు వారిదియంతయు కలికృతము గదాయని తెలిసికొనిరి.

నలుఁడు దిసమొలతో తలవంచి దుఃఖా క్రాంతుఁడై నిలిచియుండ దమయంతి సమీపించి “నాథా ! దైవము ప్రతికూలించినపుడు విషాదపడి ఫలమేమి? అచ్చిరాని కాలమునకు పైగుడ్డ పక్షులెత్తుకొని పోయెననుట యిట్టిదే కదా. అని వారు నీరు మాత్రము ద్రావి ప్రాణము నిలుపుకొని మెల్ల మెల్లగ నడవిలో పోవుచుండ నొక చోట దమయంతిని చూచి దేవీ ! చూచితివా యిచ్చట నాలుగుత్రోవలు కలియుచున్నవి. ఇది దక్షిణాపథమునకు మార్గము ఇది యుజ్జయినికి తెరువు ఇది కోసలకు త్రోవ. ఇది మీ తండ్రియుండు విదర్భకు బాటయని నలుఁడు చెప్పుటయు దమయంతి యాయన యభిప్రాయ మెఱిఁగి వెలవెల బోయి నాథా ! యేల నాకీ మార్గములు మీరు చూపెదరు ? మీయుద్దేశ మాలోచించుకొలఁది నాకు భయమగుచున్నది. గుండె లదరుచున్నవి. దేవా ! ఇట్లు వచింపకుఁడు. మిమ్ము విడిచి నేను పోవుదానఁ గాను రాజ్యము కోలుపోయి ద్రవ్యము నష్టపడికట్టవస్త్రము లేక యాఁకట నలఁగుచు నుండు మిమ్ము నిర్జన మైన యడవిలో విడిచి పోవుటకు నాకు కాళ్లెట్లాడును? మనస్సెట్లొప్పును. పురుషులు భార్యలను గ్రహించుట వారక్క ఱ యవసరంబుల కష్ట సుఖముల నాదుకొని సుఖపెట్టుదురను నాశచేఁ గదా. అక్క ఱవేళ నట్టియాశ యడుగంటించుట శీలవతికి ధర్మమా ! పెట్టిన వేళల బాగుగఁ దిని కష్టవేళఁ దొలఁ

గు భార్యకును వేశ్యకును భేదమేమి? నాతండ్రిగారియిల్లు మీ యిల్లు గాదా? కన్యనిచ్చునవారు కబ్బమిచ్చినవారు తండ్రితోఁ దుల్యులుగదా. పోవలయునేని యిరువురము పోదము రండనిన తలోదరీ ! చెడి బంధువులఁ జేరరాదు ఆపదవేళనయిన వారిని జేరి బ్రదుకుట కంటె వనవాసమే సుఖకరము అష్టైశ్వర్య యుక్తుఁడనయి నీకు సంతోష వృద్ధి చేయుచు నాఁ డట్లు పోయి యిప్పుడు దుఃఖపీడితుఁడనై నీకు శోకవృద్ధిచేయుచు పోయిన మీవారు గౌరవింతురా! చూచినవారైన నవ్వరా? పరాధీనతవలనఁ గలుగు పరాభవమునకంటె మరణమే మేలు. నేను రాను నీవు పోయెద వేని పొమ్ము అనిన నవ్వరా ? పరాధీనతవలనఁ గలుగు పరాభవమునకంటె మరణమేమేలు. నేను రాను నీవు పోయెదవేని పొమ్ముఅనిన నాథా ! మీకొక న్యాయము నాకొకన్యాయమా? మానావమాన విచారము నాకుమాత్రము లేదా. దారిద్ర్యమువలనఁ గలుగు నవమాన మటుండ మగనివిడిచి వచ్చితినని చూచిన వారెల్ల చీకొట్టరా ! నేనంతటి మానహీననా? పుట్టినింటవారు బంగరు గిన్నెలతో నిచ్చు పరమాన్నముకంటె మీ రాకు దొప్పతోనిచ్చు నీరమే నాకు ప్రీతికరము పుట్టినింట పాన్పులపై పరుండుటకంటె మీభుజము తలదిండుగఁ జేసికొని పచ్చికపై పండుకొనుటే సుఖనిద్రకు కారణము. పుట్టినింట వీణానాదములకంటె మీరు ప్రీతితో పిలుచు పిలుపే బ్రహ్మానందము కలిగించును. నన్ను మీరువిడనాడ నాలోచించుచున్నారు. అట్టి యాలోచనమీకుతగదు. మీకునేనేమి యపకారము చేసితిని? మీమాట కెదురాడితినా? మీకేదైన కష్టమిచ్చితినా?

తే. అఖిలదుఃఖరోగార్తున కౌషధంబు
సురుచిరంబుగ భార్యయు చూవె యెందు
నొనర భార్యసమేతుఁడై యున్నవాని
కెంతలాపద లైనను నెఱుకవడవు.

కం. అలయు నెడ డయ్యు నెడ నాఁ
కలియుఁ దృషయు నైనయెడలఁ గడుకొనిధరణీ
తలనాధ ! పురుషునకు ని
మ్ముల భార్యయపాచుఁ జిత్తమునదుఃఖంబుల్.

అని దమయంతి కన్నీరు నించుటయుఁ దేవీ ! నిన్ను విడనాడవలయునని నాతలఁపు గాదు. వివాహకాలమునఁ జేసిన ప్రమాణము మఱతునా? వ్యసనపడకుము దాంపత్య సుఖము నేను మఱచువాఁడఁ గాను.

సీ. అన్ని యవస్థల ననుగుణ మగుచును
సుఖదుఃఖముల నొక్క చొప్పుగలిగి
ముదిమియం దేనియు వదలక హృదయ వి
శామంబుఁ గలిగించు ప్రేమ కలిగి
పరిణయ మాదిగా భర దేహమును వీడు
నందాఁకఁ బరిణయ మైననాఁటి
స్నేహంబుఁ బోలిన స్నేహసారంబునఁ
గలఁగ నిస్థిరమైన కలిమి గలిగి
తే. పరఁగుచుండెడి మేలి దాంపత్యమునను
గలుగునైక్యంబు ముఖ్యమై వెలయుచున్న
క్షేమ మెయ్యదొ దానిచేఁ జెలఁగుచుండఁ
గోరువాఁడను సర్వప్రకారములను.

అని యారార్చుచు పోవంబోవ నందొక మంటపము కనఁబడ నందు వారు శ్రమముపాయఁ గూర్చుండిరి?

అప్పుడు నలుండు దమయంతిని చూచి "సుకుమారీ ! నావలనన కదా నీ కిట్టికష్టములు సంభవించెను" అనెను.

దమ :– మీ కష్టములకు కారణము నేనే కాని మీరు కారు. భార్య పుణ్యపాపముల వలననే భర్తకు సుఖదుఃఖములు కలుగును. నేను మిమ్ము వరించి దేవతలను తిరస్క రించుటచే వారు నాపై కోపించి మీకిట్టి కష్టములు గలిగించిరి. నేను నాకష్టములకు భయపడననియు నా ప్రాణమునకన్న నెక్కు వగు మిమ్ము బాధించిన నన్ను విశేషముగ బాధించినట్టు లగుననియు నిట్టికార్యము చేసిరికాని యితరముకాదు.

నలు :– నేను జూదమాడుట మతిహీనతచేతఁ గదా?

దమ :– నాయదృష్ట హీనతయే మీమతి హీనతకు కారణము.

నలు :– నీవు చెప్పవచ్చిన నిన్ను నవమానించితిని కదా? ఎంత కోపించితివో?

దమ :- తదేకధ్యానమున నున్న మిమ్ము పలుకరించి మీ మనసు చలింపఁజేసి పరధ్యానము భీతి కలిగించుట చేతనే మీ రోడితిరని నా చేసిన యకార్యమునకు శోకించుచున్నాను.

నలు :- నీవు బుద్ధిమంతురాలవు సాధ్విని కావున నన్నిటికి నన్ని సమాధానములు చెప్పెదవు కాని

సీ. మలయానిలములకు సొలసెడిమైదీఁగ
యోరుగాలికి నెట్టు లోర్చు నొక్కొ
వెన్నెలకాఁకకు వెఱచుచుండు మనంబు
చండాతపం బెట్లు సైఁపఁగలదొ
కలువ ఱేకులఁ ద్రొక్క c గమరుపాదంబులు
రూక్షోపలములెట్లు ద్రొక్క cగలవొ
వెడవిల్తుఁ గలఁగాంచి యడలుచుండెడినీవు
సత్త్వంబులకు నెంత జలదరింతొ

తే. సకులకైదండ లేకున్న సౌధపంక్తి
నిచ్చెనల నెక్క లేని యో నెలఁతమిన్న
కఠిన బర్బర పాషాణ కంటకములు
త్రొక్కి శైలంబు లెట్లు నీ వెక్క cగలవొ.

దమ :- పురుషులు ధైర్యవంతులు గదా. మీరిట్టి భ్రాంతి వ్యాకులపడవచ్చునా? ఓరుగాలికి కొండలు కదలునా?

చం. జలజలరాలు బాష్పముల చాలులచిందెడిబిందు
వుల్ సరం । బులఁదెగి రాలు ముత్యముల పోలి
యివే సెరసెన్ ధరాస్థలిన్; । బలితపు వేదనన్
వణఁకు వాతెఱ నాసపుటంబు చేతనే । తెలియఁ
గ నయ్యొ దుఃఖధరతీవ్రత మీరది యెంతదాఁచినన్.
మీ రిట్టులైన నాగతి యేమి?

నలుఁడు :- సుందరీ !

సీ. మందిర మందార నందన వనిలోన
విహరించుచుండిన వేడ్క లెల్ల
ఏలాలతాడోలికాలోలలీలల
సమ్మోద మందినసరణులెల్ల
సాంద్ర చంద్రాపోజ్జ్వల చంద్రశాలలఁ
గ్రీడలఁ గూడినజాడ లెల్లఁ
గమలినీ కలహంస కమనీయ సరసుల
జలికేళి దేలిన పొలుపులెల్ల

తే. ఆవిలాసంబు లానవ్వు లాసుఖంబు
లావినోదంబు లాహొూయ లావికాస
మాప్రమోదంబు నాభోగ మనుభవించు
నట్టిదినములు కటకటా యరిగెఁ గాదె?
కలికీ ! అవన్నియు నిఁకఁ గల లోని వార్తలే కదా?

దమ :- జీవితేశ్వరా ! మీరిట్లు మాటలాడిన నాహృదయము వ్రీలుచున్నది. ఆపదలు కాఁపురములు సేయునా?

కం. ధన మన నకాలమేఘము,
ననువున నాకస్మికముగ నరుదెంచుఁ జినున్
ఘనులకు మహత్త్వచిహ్నం
బనఘా ! కలఁగమియ యెట్టి యాపదలందున్.

నాథా ! మీకు మనస్సు చాల వ్యాకులపడి యున్నది. దేహమా డస్సియున్నది. శరీరధారణమందు నిద్ర మొదటిదిగదా.

ఉ. డెందమునందుఁ గుందులును డింద, మనంబు ప్ర
సన్నతంగనన్ । బొంద లఘుత్వ మంగములు,
బుద్ధిశేషము ధాతుసామ్యమున్ । జెందఁగఁ

గాయదోషములు చేడ్పడ, యోగవిశేషగమ్య
మా । నందము కందళింపఁగ నొనర్చెడు నయ్యది
నిద్రయేకదా.
కావున నా ప్రార్థన మంగీకరించి యించుక విశ్రమింపుఁడు.

నలు :- నీవును పలుమా ఱావలించుచున్న దానవు. ఱెప్పలు బరువెక్కి వ్రాలుచున్నవి. నీవు నిద్రింపవా?

దమ :- ఇదో తలక్రిందికి గుండు తెచ్చుకొని పరుండెదను.

నలు :- కటకటా తలక్రింద గుండా యుంచుకొని పరుండెదవు?

చం. పరిణయ మాది లేఁజిగురుఁబ్రాయము నందును
యౌవనంబునం।దురయఁగ నింటనైనవనమందునే
యైన సుపా।శ్రితంబునై।కరమును నీదునిద్దురకుఁ
గారణ భూతముగాఁ దనర్చుచున్।గురువగు
వాదుబాహు విదిగోఁదలదిండగు నీకుఁగోమలీ.

దమ :- మీ రెందు పండుకొనెదరు ?

నలు :- నేలమీఁద.

దమ :- హరిహరీ ! వలదువలదు. నా సగము చీర పఱచెదను. దానిపై మీరు పరుండుఁడు. మీహస్తముపై తలమోపి నేను పండుకొనెదను.

## నలుఁడు దమయంతిని విడిచిపోవుట.

నలదమయంతు లందు విశ్రమించి యుండ ఆఁకలి బాధవలనను, నడచినగాసి చేతను వారికినిద్దురచ్చెను. తాను నిద్దురింప నతఁడు తన్ను విడిచిపోవునేమో యని వెఱచి దమయంతి తన సగము చీర ఆయనకు పండుకొని పఱచి తక్కి న సగము తాను కట్టుకొని ఆయన భుజము తలదిండుగఁ జేసికొని ఆయనను కౌఁగిలించుకొని పండుకొనెను. దశలు మాఱినను ప్రేమగలవారి మనస్సులు మాఱవుగదా. అలసియుండిన కారణముచే దమయంతి గాఢముగనిద్రించెను. వ్యాకులచిత్తుఁడైన నలుఁడు నిద్దురపోక మెల్లగ దమయంతి కౌఁగిలి విడఁ దీసికొని ఆమె శిరమును క్రిందనుంచి లేచి యామె మొగమట్టె చూచికనునీరు చెక్కి ళ్ల వెంట దిగజాఱుచుండ నిట్టు లనుకొనెను.

కటకటా ! యెంతటి కష్టదశ సంప్రాప్త మయ్యెను. ఇది యెటువంటి మహారాజు కూఁతురు ! ఎంత అద్దుముద్దుగ పెంపఁ బడినది ! ఎంతటి సుకుమారి ! ఎట్టి సుందరి. ఇది దేవతలనుగూడఁ తిరస్క రించి నన్ను వరించి నా దోషమున నిట్టిగతికి పాలుపడెను. నేనెంతటి నిర్భాగ్యుఁడను. గాలియును సూర్యుఁడును ఈ యింతిని చూచియే యెఱుఁగరు. అట్టి యీ సతి దిక్కు లేనిదానివలె నేలదుమ్ములో పండుకొని నిద్రించుచున్నది.

సీ. "భాసురమణిమయ ప్రాసాదనిశ్రేణు
లెక్క ంగ నోప దీయిందువదన
కోమలశశికాంత కుట్టిమస్థలములు
మెట్టంగ నోప దీ మెఱుఁగుఁబోణి
మందిరారామ సీమాసమీపంబుల
విహరింప నోప దీ విద్రుమోష్ఠి
పోషితనవకీరపోతంబుఁ గెంగేల
ధరియింప నోవ దీహరిణనయిన

తే. నగము లేరీతి నారోహణంబుఁ జేసె
మొనసి యేమాడ్కి గమనించె మొరపనేల
భయదకాంతారభూము లెబ్బంగిఁ దఁటిసెఁ
గన్ను లెట్టు మొగిడ్చె నీకటికినేల?"

సీ. "తుమ్మెదగమి గెల్పు ధమ్మిల్లబంధంబు
చెదరి కుంతలములు చిక్కు పడియె
శశిబింబకాంతికి సదనమై కనుపట్టు
వదనపద్మము వసివాళ్లువాడెఁ
గ్రొక్కా రుమెఱుఁగుఁ గైకొననితనూవల్లి
నిబిడాతపంబుచే సొబగు దూలెఁ



నలుఁడు దమయంతిని విడిచిపోవుట.

గెందమ్మిపూవుల గెలువంగ నూహించు
మృదుపాదతలములు మిగులఁ బొక్కెఁ
తే. బచ్చిపగడంపుఁ గెంజాయ పగటుమోవి
పగిలిబీఁటలువాఱ విభ్రమము దఱిఁగెఁ
దరళనేత్రకు నానిమిత్తమున నకట
యవిరళంబైన యాయాస మావహిల్లె."

ఇంత కష్టపడుచున్నను ఈశీలవతి నోరనొక విసుఁగుమాట వినఁగానను. బొమముడియైన కనఁగానను నిట్టూర్పు విడిచిన నేను మనసు నొచ్చుకొందునో యని ఊర్పును అణఁచుకొని అణఁచుకొని నడచును. ఆహా పతిభక్తిగల సతులకు సహింపరాని కష్టమేది గలదు? దీని కష్టములను నే నెట్లు కన్నులారఁజూచి సహింపఁగలను. మఱిఁగియైన పోదునా? అయ్యయ్యో ఎంతటి పాపి ష్ఠాలోచన! దీనిని విడిచి నేను బ్రతుకఁగలనా? ఈ సాధ్విభార్య యనిన కేవలభార్యయా?

ఉ. ఇంటను దన్వి కల్మిచెలి, దృక్కు లకో యమృ
తంపు నత్తి నా।యొంటికి నీమె నంటుటయె
యుత్తమచందనచర్చ బాలకే।ల్జంటమదీయకంఠము
నఁ జల్లనినిద్దపు మంచిముత్తెపుం।గంటసరంబు,
సహ్యమెది గాదొకొ నేఁ జెలిఁగూడి యుండినన్

ఇట్టిదానిని నాసగము దేహమును వెలుపలి ప్రాణమును విడిచిపోయి బ్రతుకఁ గలనా? ఈ శీలను కూడ నుండుటవలనఁ గదా నాకెట్టి కష్టము మనస్సున నంటకున్నది. ఛీ నాది యెంతటి పాడుమనస్సు నే నెంతటి స్వలాభతత్పరుఁడను. ఇట్టి గుణవతిని కష్టపెట్టి నేను సుఖపడవలయునా? నేను బాధపడవలసినపుడు నేను బాధపడవలయునేగాని వడ్లతోఁ గూడతట్టయెండినట్టు ఈ చిన్నది నాతోడ ఏలకష్టపడవలయును? నే నెదురుగ నున్నంతవఱకు నన్ను విడిచి పోఁజాలక యెన్నికష్టములైన సహించుచునే యుండును. నేను కనుచాటైతినా యాకలికి తనబంధువుల యొద్దకు పోయి యందైన సుఖించును. ఓరి పరగుణమూఢుఁడా ! ఈమె నిన్ను విడిచి సుఖించునా? ఇందే మరణించుఁగాక. విదుషి ఆత్మహత్య చేసి కొనునా? తానై చేసికొనకున్నను ఈ భీకరమృగములు బ్రతుకనిచ్చునా? ఒంటి పాటున వీనిని చూచినంతన గుండెలదరి మరణించునుగాక యివి చంపిన దాఁకనైన ఈభీరువు జీవించునా? మొన్న రేయి చీఁకటి నడచుచు సింహగర్జనము విని యులికిపడి నన్ను కౌఁగిలించుకొన్నప్పుడు ధీరమతీ ! భయపడితివా యని నేను అడుగ, లేదు లేదు, అఱకాల ముల్లునాటిన దానిని తీసివైవ నొంటికాల నిలుచుట మీపై నొఱగితినని చెప్పెనే. అది మఱపైన వచ్చునా? దీనిని నేను విడువ నుద్దేశించినది క్రోధము చేతనుగాదు. నా సుఖముకొఱకును గాదు. దీని సుఖముకొఱకే. కావున విడిచిపోవుటే బాగు దిసమొలతో నెట్లు పోదును? దిసమొల యేల? నాకు పఱచిన సగము చీర చించి కట్టుకొని పోయెదనని ఆ మంటపమున వెదక నొక చూరుకత్తి దొరకెను. దానిని కొనివచ్చి దానితో చీరను సగము చించి కట్టుకొని నలుఁడు కొంతదూరము పోయి, పోవ కాళ్లు రాక తిరిగివచ్చి ప్రక్క న కూర్చుండెను. భర్త తన్నువిడిచి బోవు నేమో యను భయముతోనే నిద్రించుచున్న దమయంతి అప్పుడు 'నాథా నన్ను విడిచి బోయెదరా' అని కలవరించి మీఁద చేయివైవ నలుఁడు కన్నుల వేఁడినీరు పాఱతన్ను తాను నిందించుకొనుచు మరల తెంపుచేసి బోవ సిద్ధపడి ఆమె పాణిపద్మము కన్నుల సద్దుకొని ఱొమ్మున నుంచుకొని ముద్దిడి రెండుచేతులఁ బట్టుకొని,

ఆ. కరుణలేని యిట్టి కర్మచండాలుండు
మున్ను లేఁడు ముగ్ధ ! నన్ను విడుము
దుర్విపాక మైన దుష్టవిషాగంబుఁ
జందనంపు భ్రాంతిఁ బొంది తీవు.

అని యామె చేతిని క్రిందనుంచి లేచి కంటినీరు కంఠమున కడ్డపడ నోట మాట రాకయు.

ఉ. పిన్నట నాఁటనుండియును బ్రేముడి పెంచినదా
ని, స్నేహసం। సన్నుత నాతలంపె తనభావము
గాఁ గలదాని, సాధ్వియౌ।నన్నును, నాత్మకన్నఁ
బ్రియమౌ చెలి, మోసముచేసి మృత్యువా ! తన్ని
రసింతుఁ బెంపుడు పతంగము బోయి కొసంగు
కైవడిన్.

ఈ బాలిక నిద్దురలేచి నన్నుఁ గానక యెంత విలపించునో, ఈ మృగములఁ గని యెంత తపించునో?

ఔరా! నాదియెంత పేదమనస్సు దీని మేలునకై చేయు కార్యము నందును యింత సందేహించుచున్నాను. అని కొంతదూరము పోయి పోవ మనస్సు రాక మరలివచ్చి యొద్ద నిలcబడి.

ఉ. ప్రాలి యురాన నమ్మి నిదురం గొనుదానిని,
నాదుముద్దుటి।ల్లాలిని, నింటికెల్లను నలంకరణం
బయి యొప్పుదాని, లోc । దాలుచు భీతిచే
నడలుదానిని, నన్నె స్మరించుదాని, నాప్రాలిటి
లక్ష్మి, నిర్దయతc బాసెదc గానలలోనc
ద్రోసెదన్.

వన్యమృగములారా ! దీనిని మీ తల్లి వలె రక్షింపుcడు, సత్త్వములారా ! మీ తోడువలె గారవింపుcడు. నేనువేcట నెపమున మీవారిని హింసించితినని కోపగింపకుcడు. అపకారుల పట్లను సత్త్వగుణ సంపన్నులు ఉపకారమే యెంతురుకదా. అని కొంతదవ్వుబోయి యామె యేడ్చుచుc దన్నుc బిలిచినటులు ధ్వని వినవచ్చిన గుండెలు తటతటలాడ మరలివచ్చి నిదురించు నామె మొగ మట్టెచూచి,

ఉ. అంబుజనేత్ర ! నీదువచనామృతధారలు వాడు
జీవపు । ష్పంబులకున్ వికాసములు, సమ్మద
హేతువులింద్రియాళికిన్।ఇంబగుమోహనంబులు
రహిన్ శ్రవణామృతబిందుపాతతు।ల్యంబులు,
వెండిమాన సరసాయనముల్ గదె కీరవాణిరో.

ఈ జన్మమున వీని మరల వీనులార వినులార విను భాగ్యమైనc గలదో లేదో,

ద్వి. సారహీనపుదగ్ధ సంసారమందు
సారంగ నేత్రయే సారంబు సుమ్ము.

అని యుండుట నా బ్రతుకిcక నిస్సారమే కదా. నేనిట్లు ఆలోచించు చుండcగానే యుదయము కావచ్చినది ఈపద్మాక్షి నిద్దుర లేచెనా నా యాలోచన యంతయు వ్యర్థమగుట యటుండ నాదురాలోచన మెఱిcగి నన్నొక సర్పముగాc జూచును. కావున నిలువరాదని తిరిగి తిరిగి చూచుచు కొంత దవ్వుపోయి అబలకదా మృగములు మ్రింగునేమో. అదో చావుకూcత వేయుచున్నది. మృగములు హింసించుచున్న వేమో యని పరువునవచ్చి నిదురించు దానిచూచి తన భ్రాంతికి విస్మితుcడై నిలిచెను. ఇట్లు,

చ. "కలి దమయంతిc బాప సమకట్టు, సతిం బతి
పాయనోపc డా । లలనను దీర్ఘ సౌహృదబలం
బున నిట్టుల రెంటcజేసియు।న్నలుcడు విమోహర
జ్జులcబెనంగి గతాగతకారియైన యు । య్యెల
యును బోలె నూఅడక యెంతయుc బ్రొద్దు
వినిశ్చితాత్ముcడై".

ఏల నాకీపిచ్చి భ్రాంతి ఈ సాధ్వికేమి భయము గలుగc గలదు? యశోవతియు మహాభాగయు పతివ్రతయు నగు ఈ సుశీలను తేజమున నెవ్వరు ధిక్క రింపcగలరు? అని సాహసించి ఆమె మొగముచూచి "దేవీ ! దైవము దాcటరానిది. నిన్ను విడువక విధిలేదు నీశీలమే నిన్ను సర్వదా సర్వావస్థలc గాచుcగాక. సూర్యచంద్రులారా ! గాచుcగాక. సూర్యచంద్రులారా ! వాయుదేవా ! దేవతలారా ! ఈ ధర్మచరిత్రను, ఈ కల్యాణిని, మీకప్పగించి బోవుచున్నాను. మీరే యీ బాలికకు దిక్కై రక్షింపుc"డని వారికి నమస్క రించి నలుcడు దమయంతిని నిర్దయుcడై నట్టడవిలో నొంటిగ విడిచిపోనే పోయెను.

## దమయంతి యడవలో దుఃఖించుట

రుక్మిణి :- అయ్యో ? ఆమె గతి యేమప్పా !
తండ్రి :- వినవమ్మా విను.

అంతట దమయంతి మేలుకొని తన ప్రక్క న పెనిమిటిని గానక సంధ్యావందనమునకై యేదైన మడుcగునకు పోయెనోయని లేవ చీర తేలికగ తోcచిన ఏమిది యని పైంట సవరించుకొనcబోయి యది లేకుండుటయు, సగముచీర చినిcగియుండుటయు, ఆసగము కానరాక యుండుటయు చూచి జరగినదంతయు నూహించికొని గుండెలు ఝల్లన హాదైవమా ! యని మూర్ఛిల్లి మొదలంట నఱికిన యరcటి చెట్టువలె నేలcబడి, కొంతసేపటికి మూర్ఛదేఱి, బెదరిన యాcడుజింకవలె నలుదిక్కు లు చూచుచు, పట్టరానిదుఃఖ మను చెఱువునకు ఏడుపుమరవ

గావున హెూయని యేడ్చుచు, హానాథా ! నీకు నేనేమి తప్పు చేసితిని ? ప్రాణేశ్వరా ! నన్నేల విడిచి పోయితివి? నాకిఁక దిక్కెవ్వరు? అన్ని గతులందును నీవేదిక్కని నమ్మియుంటినే ఆఁడు దానిని మోసగించి అడవిపాలు సేయుట నీయట్టివానికి మర్యాదా? ఇంతటి సాహసము చేయ నేల? నన్నింక ఆదుకొనువారెవరు? నాబ్రతుకు నీకంత బరువాయెనా? నారాక నీకు దుస్సహమాయెనా? అట్లైన నన్ను నీవు వధించియైన బోరాదా? నీమాటకు నేను ఎదురాడుదునా ? నీచేత చచ్చి స్వర్గమైన చూడ గొందునే, నన్నీ మృగముల వాతఁ ద్రోచి దుర్మరణమునకు పాలుపఱిచిన నీకు రాఁగలలాభమేమి? జీవితేశ్వరా ! దిరిసెనపుఁ బూవునకన్న కోమలమైన నీ మనస్సు పాపపు బ్రహ్మదేవుఁడు రాయిగాఁ జేసెనా? ఆఁడుకుయిలు ఆలకుయిలు విన నీకంత ముచ్చటాయెనా? అయ్యో ! నీ వియోగము నేనెట్లు సహింతును? ఎందుచొత్తును? ఎందని వెదకుదును? నీకే నేను భారమైనప్పుడు నేనిఁక నెవరి నిమిత్తము బ్రదుకవలయును? నన్ను అపకీర్తిపాలుచేసి నీవును అపకీర్తిపాలైతివిగదా నాథా ! యింతకు నీవు కావు కారణము, కలిపురుషుఁడే. కాఁడు కాఁడు. అతఁడును కాఁడు. నాదౌర్భాగ్యమే. తొలి జన్మమున కండకావరమున ఏభార్యాభర్తల నెడఁ బాపితినో యేపుణ్య చరిత్ర నిట్టు లల్లాడఁ బెట్టితినో ఆ పాప ఫలము నేఁడు అనుభవించుచున్నాను. నవ్వుచు చేసిన పాపమును ఏడ్చుచు అనుభవింపవలయునుగదా యనుకొనుచు భర్తను వెదక నారంభించి రాజేంద్రా! యని యెలుఁగెత్తి పిలుచుచు దప్పిగొని నీరములకై బోయెనో యని వంకలవంక బోవుచు, తాను విడిచిపోయిననే నెట్టగుదునో చూతమని డాఁగెనో యని సందేహించి చెట్లమఱుఁగుల వెదకుచు, హానాథా యని యెలుఁగెత్తి యేడ్చుచు, పాదములు తడఁబడ నిల్చుచు, ప్రాణేశ్వరా యని పేరెత్తి పిల్చుచు, త్రోవ కాన రాకుండ క్రమ్ముకన్నీటిని చేత పాయఁద్రోచుచు, వెఱ్ఱిదానివలె నలుదెసలు చూచుచు, దిక్కు కానక పలవించుచు, దూరమున నేదేని నీడ తోఁచిన అదో నలుఁడని పరుగిడుచు, పరుగిడలేక కూలఁబడుచు, పొదలలో డాఁగెనో యని సాహసమునఁ దూఱుచు, పెద్దముండ్లకు తొలఁగుచు, మృగములఁ గని కలఁగుచు ముండ్లు గొడిసెరాలు త్రొక్కి నెత్తురు క్రమ్ము పాదముల తపించుచు, నడియు చెమ్మటలఁ దడియుచు, ఓరుగాలికిసుడియుచు, ఎండ వేఁడిమికి త్రొక్కి నిలువ కుచ్చిళ్లును లేమి నీడపట్టులకు పరువిడుచు, వంకనక డొంకనక, ముండ్లనక, గండ్లనక, పోయినదే త్రోవగా మతి చెడిన దానివలె – వెఱ్ఱిపట్టినట్లు – దయ్యము సోఁకిన భంగిపోవుచు, బిట్టువాపోవుచు,

సీ. “హామహారాజ ! మహామహీరక్షణ
దక్షదక్షిణ బాహుదండ ! దండి
తారాతి ! నిషధరాజాగ్రణి ! నన్నిట్లు
వీతదయుండవై విడిచి పోవఁ
దగునె? నీ వెన్నఁడు ధర్మముఁ దప్పని
వాఁడవు సూనృత వ్రతరతుండ
వోడకు మని నన్ను నూఱడఁ బల్కి న
పలుకిప్డు మఱవంగఁ పాడి యయ్య ?

ఆ. పొదలలోన డాఁగి పొడచూప కిట్లేల
యున్నవాఁడ ? విట్టి యుగ్రభావ
మేల నీకు నయ్యె ? నెటఁబోదు? నిన్నెట్లు
కాంతు నింక నుగ్రకాననమున ?”

కం. “వగవఁగ సాంగోపాంగము
లగునాలుగు వేదములయు నధ్యయనము పో
ల్పఁగ నొకసత్యముతో నెన
యగునే? యెవ్వియును బోలవఁట సత్యంబున్.”

అని దుఃఖించుచు నాకు నీవు బహిఃప్రాణ మని చెప్పి బయలు పాలుచేయఁదగునా? హృదయేశ్వరా ! నేను దుఃఖించునది నా నిమిత్తమై కాదు. రాజ్యభోగ సౌఖ్యములు తొలఁగెనని యావంతయు నాకు విషాదము లేదు. నీ వాఁకలిగొనిన నిన్ను విచారించు వారెవరు? ఆయాసపడునపుడు ప్రీతికరములైన సల్లాపముల నీ దుఃఖమఱఁచు వారెవరు? ఎక్కడ ఆఁకలికి అటమటింతువో, దప్పికి ఎంత స్రుక్కుదువో, విషాదముల పాలగుదువో, సుఖహీనత నలఁగుదువో, యని పరితపించెదఁగాని యొండుగాదు.

సీ. అలయుచు మిముఁజేర నిలువనీడ నొసంగి
కరుణఁ జూడరె మహాతరువులార !
ఆఁకొని డాయంగ నాదరంబునఁ దియ్య
ఫలము లొసంగరే ఫలినులార !

నీరువట్టునఁబడి చేర నిర్మలవారి
దయతోడ నీయరే తటినులార !
ఇరులలోఁ గాల్నడఁ దెరువెఱుంగక పోవఁ
గారింపకుఁడు కంటకంబులార !
తే. వేఁడిమిన జూపకయ్య యోవేఁడి వెలుఁగు !
స్పర్శసుఖముగ వీవుమీ వాయుదేవ !
చలువ వెన్నెల గాయుమీ చందమామ !
నాదుదయితుండు తిరుగువనఁబులందు.

అని యేడ్చుచు పోవుచుండ ఒక కొండ చిలువ ఆ చెలువ పాదములకు చుట్టుకొని మ్రింగ యత్నించెను.

## దమయంతి యెఱుకువాని శపించుట.

అప్పు డాదమయంతి నాథా ! యిపుడైన నీకు దయ రాదా ? ఇది నీకు మర్యాదా ? ఇది నాస్థితిని చూచిన నీకు పరితాపము లేదా? కర్క శత్వము కాదా? పెనుఁబాము నన్ను పట్టుకొని మ్రింగుచున్న దేవిడిపింప రారాదా? నామాట నీకంత చేఁదా? యని పేరెలుఁగున నేడిచిన ఆ ధ్వని విని యొక యెఱుకువాఁడు తటాలునవచ్చి తన చేతికత్తిచే ఆ పామును నఱికి యామెను విడిపించి రాహువుపట్టి విడిచిన చంద్రబింబమువలె నుండు ఆమెకు త్రాగను నీరు తినను ఫలముల నిచ్చి యాదరించి, నీ వెవ్వ తెవు? ఏల అడవులలో నొంటిగఁ దిరుగుచున్నావు అని అడిగెను. ఆమె తన వృత్తాంతమంతయు చెప్పి యేడ్చెను. ఆ దుష్టుఁడామె దిక్కు లేని యొక్క తె యని తెలిసి చిక్కె ర చక్కె ర బొమ్మ యని తన్ను వివాహమాడుమని పైబడి పట్టుకొన రాఁగా ఆ పతివ్రత" నేను నా మగనినిదప్ప మఱియొక పురుషుని మనమునవైన స్మరింప నేని వీఁడు నేలఁగూలును గాక" యనుటయు వాఁడప్పుడే శవమై నేలఁబడెను.

రుక్మి ణి :- అప్పా ! రావణాసురుఁడు తన్ను ఎత్తికొనిపోయినపుడు సీతాదేవి యేల రావణాసురుని ఇట్లు శపింపలేదు?
తండ్రి :- దానికారణము రామాయణ కథ చెప్పునపుడు పూర్ణముగ చెప్పెదను. అది యిప్పుడు చెప్పుచుండిన ఈ కథ నేఁడు ముగియదు.

ఇట్లు దమయంతి చెట్టుచెట్టును గుట్ట గుట్టను నీవు నలరాజును చూడలేదా? నీవు నలరాజును చూడ లేదా? యని యడుగుచు, భర్త నన్ను విడనాడిన పిమ్మట నేను బ్రతికి యేలయని సింహశార్దూల మృగముల కెదురుగ పోఁగా అవి తొలఁగిపోయిన దైవమును తిట్టుచు, మూఁడ హెూరాత్రములు అడవులలో నిద్రాహారములు లేక తిరుగుచు,

సీ. "సహకార ! మత్ప్రియ సహకారుఁ, బున్నాగ
పున్నాగుఁ, దిలక ! భూభువనతిలకుఁ,
జందన ! బుధహరిచందనుఁ, బుష్పితా,
శోక ! సుహృజ్జన శోకదమను,
వకుళ ! కులైకదీపకు, విభీతక ! భయ
భీతార్తిహరు, నలుఁ, బ్రీతితోడఁ
గానరే కానరే కాన లోకోత్తరు
ననుచు మ్రానిమ్రాని కరిగి యరిగి
ఆ. యడుగు, నడుగు లెండ బుడబుడఁ బొక్కి న
నిర్ఝరాంతరముల నిలుచుఁ బొలుచుఁ
దరులగిరులయెడల నురుగృహాంతరములఁ
దొంగి తొంగి చూచుఁ దోయజాక్షి."

ఇట్లు వెదకి యెందును నలునిఁ గానక కలి నుద్దేశించి యిట్లు శపించెను. "ఎవ్వఁడు అపాపచిత్తుఁడగు నా భర్తను పాపమతియై దుఃఖముల పాలు చేసెనో అట్టివాఁడు నా భర్త పడెడు దుఃఖమునకన్న నెక్కు డు దుఃఖమను భవించును గాక" అని శపించి తనలో నిట్లు తలంచెను. ఛీ ! నే నెంతటి వ్యర్థజీవిని నైతిని. ఇఁక నేను బ్రతికి యెవరిని ఉద్ధరింప వలయును? ఎవరి సుఖమునకుఁగాను నన్ను భగవంతుఁడు సృష్టించెనో అతనికే నేను పనికిరానదాన నైతినఁట. భర్తకాలము నాఁటి సుఖము, స్వాతంత్ర్యము, ధైర్యము, గౌరవము, నూఱుగురు కొడుకు లున్నను వేవురు బంధువులున్నను రాదు. నేను బిడ్డలయొద్దకే పోయెదను పో. అమ్మా ! మా నాయన యేఁడి? యని వారడిగిన నేమిచెప్పుదును? కష్ట వేళ నీ సుఖమే ప్రధానముగాఁ జూచుకొని స్త్రీజాతి కపకీర్తి తేవచ్చితివా



దమయంతి కిరాతుని శపించుట.

యను పుణ్యచరిత్రల కేమి బదులాడుదును? బంగారువంటి కాఁపురము ఇది యింట కాలుపెట్టఁగానే పాడాయెనను ఆఱడివిని యెట్లుసహింతును? మగనిని దొంగలకుఁ దోలి ద్రిమ్మరియై పుట్టి నయిల్లు చేరిదను తుటారికత్తెల నోళ్లెట్లు మూయుదును ? పోనుబో ఈయడవులలో నెంతకాలమని దుఃఖింతును ? దీర్ఘదుఃఖమునకన్న సద్యోమరణమే సుఖరము. దానితో నన్ని కష్టములు సమయును. మరణము గాఢ నిద్ర యట్టిదే కదా. అవును గాని నిద్రయందు మాత్రము సుఖము కలదా ! మేలుకొనిన వేళ అనుభవించినది కలలయందును బాధించును గదా ? సుఖదుఃఖాను భవము తోడనే కదా జీవుఁడు పోవును ? మరణము నొందితినా ఆలోకమున నెన్ని కష్టములనుభవింపవలసి యుండునో నెన్ని కష్టములనుభవింపవలసి యుండునో యెవ్వ రెఱుఁగుదురు. చీఁకటినూతిలో దూఁకుటమేలా? అదిగాక ఆత్మహత్య చేసికొనినవారికి సూర్యరశ్మి లేని అంధతమిస్రాది నరకములు ప్రాప్తించునని శాస్త్రములు ఘోషించుచున్నవి. ఆత్మహత్య చేసికొనినవారు పిశాచములై యేలోకమునకుఁ గాక ఆకాశమునందు నల్లాడుచు గుడ్డపిండిన నీళ్లు, అలుకుచుట్ట నీళ్లు త్రాగుచు దుఃఖపడి తుదకు నరకముపాలు కావలయును. వీనిని అన్నిటిని సహింతునుగాని నేను మరణించి తినా నాపతికి అపకీర్తి తప్పక వచ్చును. దానిని నేనెట్లు సహింతును. బ్రతికియుండిన శుభములు పడయవచ్చు నని కలదు కదా. కానీ ఇంకను వెదకెదను.

## దమయంతికి ఋషులు ధైర్యముచెప్పుట

అని కొన్ని యడుగులు పోయి దూరమున నొక యాశ్రమమున్నజాడ తోఁచిన అందలి వారికి నలుపోబడి తెలిసియుండునని తలఁచి యచటికి పోవ నొక పుణ్యనదీతీరమున ఫలవృక్షములతో నిండిన యాశ్రమ మందు వాయుభక్షులు, వారి భక్షులు, వర్ణభక్షులు, శాకభక్షులు, నై చెట్ల మొదళ్ల నుండి తపముచేయుచుండు మునీశ్వరులు వసిష్ఠుఁడు. భృగువు, అత్రిలోనగు వారుండిరి.

రుక్మిణి :- అప్పా ! నీళ్లు త్రావి, ఆకులు తిని, గాలిపీల్చి బ్రతుకుటకు సాధ్యపడునా ?

తండ్రి :- ఏల సాధ్యపడదు ?

రుక్మిణి :- మనమట్లు లుండఁగలమా?

తండ్రి :- ఇప్పు డుండఁజాలము. ప్రయత్నించిన నుండఁగలము. మనము నీళ్లు త్రాగుట, గాలి పీల్చుట, అన్నము తినుట వాడుకనుబట్టి చేయుచున్నాముగాని వానియందుండు పూర్ణమైన గుణము ప్రయోజనము పైముఱికి పోఁగొట్టు కొనుటకని, నీళ్లు త్రాగుట దప్పి ఆఱుటకు మాత్రమని, యెంచుచు భోజనవేళ ముచ్చటలాడుచు చేయు పనియందు దృష్టిమనస్సు లేక పోయిన ఫలము లెట్లు గలుగును ? క్రమమెఱిఁగి చేసిన ఇప్పుడు మనము త్రాగునీటితో, పీల్చుగాలితో, తినుఅన్నముతో ఇప్పుడు మనకు వచ్చు బలమునకంటె ఎన్నంతలో ఎక్కు వ బలము సంపాదింప వచ్చును.

తండ్రి :- మీకు ఎంత చెప్పవచ్చునో అంత హితచర్యల గుఱించి చెప్పునపుడు చెప్పెదను. కుమారీ హితచర్య యందుఁ గొంత చెప్పితిని.

ఈ నిర్జనమైన యరణ్యమున ఆశ్రమ మెందుండి వచ్చెనని చింతించి యా యింతి లోపలికి పోయి యా ఋషీశ్వరులకు నమస్క రించిన వారును స్వాగతము వచించి ఆ మహాభాగను పూజించిరి. ఆమె వారిని చూచి మునీంద్రులారా ! మీ తపస్సులకు, అగ్ని హోత్రములకు, ధర్మములకు, మీ మృగపక్షి సమూహమునకు కుశలమేకదా? యనిన వారును కుశలమని చెప్పి యిట్లనిరి. ఓ కల్యాణీ ! నీ వెవ్వ తెవు ? ఇందుల కేల వచ్చితివి ? ఒంటిగ నేల తిరిగెదవు ? నీవు సర్వ శుభలక్షణసంపన్నవు. నీరూపము తేజము అద్భుతమైయున్నది. నీవీవన దేవతవో. నదీ దేవతవో చెప్పుము. మాతోడ నీకుఁగల కార్య మెఱిఁగింపుము. దుఃఖింపకుము" అనిన హస్తములు జోడించి "మునీంద్రులారా ! నేను వన దేవతనుగాను, నదీ దేవతనుగాను, మనుష్య స్త్రీని. నాచరిత్ర మంతయు వచించెదను వినుఁడు. విదర్భరాజగు భీముఁడు నాజనకుఁడు. వీరసేన మహారాజుగారు నా మామగారు. ఆయన కుమారుని నలుని మీరును వినియే యుందురు. ఆ నలుఁడే నా భర్త. ఆ మహానుభావుఁడు మోసగాఁడును అవినీతుఁడు నగు జ్ఞాతిచేత మోసపు జూదమున రాజ్యము సర్వము గోలుపోయి యరణ్యముల పాలయ్యెను. నా పేరు దమయంతి. ఆయనను వెదకుచు తిరుగుచున్న దానను. ఆ నిషధేశ్వరుఁ డిట వచ్చి వచింపుఁడు. కొన్ని దినములలో నాభర్త నాకు లభింపఁడేని ప్రాణత్యాగమె కర్తవ్యముగ నిశ్చయించుకొని యున్నదానను".

రుక్మిణి :- అప్పా ! నలుఁడు చీరచించుకొని యొంటరిగ విడిచిపోయిన వార్త చెప్పలేదేమి?

తండ్రి :- సుశీలవతు లగు నిల్లాండ్రు భర్త యందు దోషమున్నను చెప్పరు? గొప్ప గుణము గలవా రెవ్వరైనను పరులను నిందలకు పాలు చేయరు.

అనిన వార లిట్లనిరి కల్యాణీ ! నీకు తప్పక మేలు రాఁగలదు. శోకింపకుము. సాహసింపకుము అల్పకాలముననే నీవు సుఖవంతుఁడగు భర్తను గూడఁగలవు. భర్త మునుపటివలె తన నగరమున

సింహాసనమందుండి లోకము పాలింపఁ గలఁడు. నీకు సకల సౌఖ్యములు లభించును. వగవకుము” అని అగ్ని హోత్రములతోడను, ఆశ్రమముతోడను, మాయమైరి.

రుక్మిణి :– ఆమెకు ఋషులేల కనఁబడి ఆ మాట చెప్పి పోవలయును?

తండ్రి :– మంచిగుణము దైవభక్తి గలవారు దుఃఖించిన సత్పురుషులు అందఱు దుఃఖింతురు. వారియందుండు సమాన గుణమే దానికి కారణము. సత్పురుషులు సజ్జనుల దుఃఖము చూడలేరు. కావున వారికి తోడుపడి వారిచే నైన సాహాయ్యము చేసి వారి దుఃఖమును పోఁగొట్టుదురు. అట్లు చేయుటకు వారి స్వభావ కరుణయే హేతువు.

ఆమెయును శూన్యారణ్యమున నిలిచి ఆశ్చర్యపడి యేమివింత యనుకొనుచు ఋషులవాక్యములు సత్యము లగుఁగాక యని దేవుని ప్రార్థించుచు పోవుచుండెను.

## దమయంతి సార్థవాహులను జూచుట.

ఇట్లు పోయిపోయి యొక బాట కనఁబడదానివెంట పోవుచుండ నొకచోట పెద్ద బిడారు దిగియుండఁ జూచి దానిలో ప్రవేశించెను. ఆమె వికారవేషమును చూచి కొందఱు దయ్యమని పరువెత్తిరి. కొందఱు పిశాచ మని జడిసిరి. కొందఱు అఱచిరి. కొందఱు నవ్విరి. కొందఱు కోపించిరి కొందఱెవ్వతెయో యని యాలోచించిరి. కొందఱు అయ్యోపాపము ఎవ్వతెయో దిక్కు లేనిది, అడవిలో దారితప్పినదని యనుకొనిరి. అందు పెద్దలగువారు కొందఱామెను చేరఁబోయి “అమ్మా నీవెవ్వరి దానవు? ఏల యీ యడవులలో ఒంటిగఁ దిరుగుచున్నావు. నీరూపము చూచిన మాకు మిక్కి లి దుఃఖము కలుగుచున్నది. వనదేవతవా? పర్వత దేవతవా ! దిగ్దేవతవా ? యక్షివా? రాక్షసివా? దేవతాస్త్రీవా ? నీవు ఎవ్వతెవైనను మాయందు దయఁ దలఁపుము. మేము నీబిడ్డలము. మమ్ము కాపాడుము. ఈబిడారు ఇచ్చట నుండి క్షేమముగా పోవఁ జేయు” మని సాఁగిలఁబడి మ్రొక్కి న ఆ సతి యిటులనెను. “అయ్యలారా ! నేను మనుష్య స్త్రీని నలరాజు భార్యను. ఆయనను మీరు చూచియుండిన నా కెఱిఁగించి పుణ్యమున పొందు” అనిన చనుపనాయకుఁడు శుచి యనువాఁడు ఆమెతో నిట్లనియె.

తల్లీ ! నే నీ సార్థవాహులందు పెద్దను. ఎండకైనను నెడమియ్యని యీ ఘోరాటవులందు ఏనుఁగులను సింగములను తోడేళ్లను బెబ్బులులను చిఱుతలను చూచితిమికాని నలుని చూచినవారము కాము. అనిన నా తలోదరి మీ రెందు పోయెదరని అడిగిన వాఁడు సుబాహు వను రాజు పాలించు చేదిపురమునకు పోయెద మనెను. ఆమెయును వారితోఁ బోవ నిశ్చయించుకొని వారియంగీకారము వడసి ఆ రాత్రి యక్క డనే పండుకొని యిన్ని దినములకుఁగా ఆ రాత్రి కన్నుమూసెను. అందఱు నిద్రించు సమయమున అక్క డి మడుఁగులోని నీళ్లు త్రావుటకై అర్థరాత్రమందు ఏనుఁగు పిండు బయలుదేరి వచ్చి త్రోవలో నడ్డముగ పండుకొనిన ఆ గుంపును నలయఁద్రొక్కి యు, పరువెత్తు వారిని తొండములతో చుట్టి విసిరివైచియు, కొందఱను కొమ్ములతోఁ గ్రుమ్మియు చనుప నంతయు పగ్గము పాడుచేసి అల్లకల్లోలపఱిచి చెల్లాచెదరు గావించి పోయెను. అందు చావఁగా మిగిలిన వారు ఏడ్చువారును, పరువెత్తువారును, పరువెత్తి తట్టుకొని పడువారును, పడినవారిని నలియఁద్రొక్కి పోవువారును, బోవువారిని పడఁద్రోయు వారును, త్రోసినవారి కెదురుగవచ్చి ఢీకీలున తాఁకువారునై కనుగానని చీఁకటిలో అప్పాఅనువారును అమ్మాఅను వారును, అన్నాఅను వారును, కొడుకా యను వారును, కూఁతురా యను వారును నై చనుప యంతయు ఆలగోడు బాల గోడునయ్యెను.

ఆ యేనుఁగు లన్నియు బోయిన పిమ్మట చావఁగా మిగిలినవారు అందఱు ఒక్క చోటఁజేరి మన మేమి పాపము చేసితిమి. ఎన్నఁడు లేని కష్టము నష్టము మనకు నేఁ డేలవచ్చెను ? మణిభద్రుని పూజించితిమి. కుబేరుని ధ్యానించితిమి. అట్టు లయ్యును ఇట్లు కానేల? అనిన కొందఱు “ఈదినము మన వెంటవచ్చినది మనుష్యస్త్రీ కాదు. అది రాక్షసియో పిశాచియో. అదియే మనవారిని మన పెండ్లాము బిడ్డలను పొట్టలో పెట్టుకొన్నది. ఇది దాని కార్యమే. అది కనఁబడెనా పిడికిళ్ల గ్రుద్ది రాలతో క్రుమ్మి బడితలతో బాఁది చంపవలయును. విడువరాదు. కాఁగడాలు వెలిఁగించి వెదకుఁ” దనిన ఆ మాటలువిని దమయంతి అడవిలోనికి పరువెత్తి పోయి !

అ. జీవితార్థు లైన జీవుల సుఖసుప్తు
లైనవారిఁ జంపె నఱవ నఱవ
మరణకాంక్ష నున్న మగువఁ జంపక తను
మఱచెఁ గాలుఁ డకట మందబుద్ధి.

సీ. ఇచ్చనప్పతోఁ జని యివ్వనక్లేశంబుఁ
దలఁగుచు నని బుద్ధిఁ దలఁచి యున్న
నురతరసార్థ పయోరాశి హస్తియూ
థాగస్త్యుచేఁ బీత మయ్యెనదియుఁ



అడవియేనుఁగులు బిడారును నాశముచేయుట.

దొలుమేనఁ జేసిన దుష్కృత శక్తియో
వగవక నాస్వయంవరమునాఁడు
సురవరు లర్థులై చూచుచు నుండఁగ
నలు వరియించిన నాఁటి యెగ్గుఁ
ఆ. దలఁచి యిట్టియాపదలు చేసిరో వేల్పు
లమర కోపముననను నయ్యె నాకు
నివ్వియోగదుఃఖమింకేమి చేయుదు
ననుచు వగచి యంబుజాక్షి.

హా దైవమా ! నే నెంత పాపాత్మురాలనో నేను వచ్చిన పిమ్మట నా భర్త రాజ్యమును పోఁగొట్టుకొనెను. వనముల పాలాయెను. చింపిచీర కట్టుకొని నలువురిలోఁ దిరుగవలసి వచ్చెను. మాట మాత్రమైన సాహాయ్యము చేయనన్నును విడువవలసి వచ్చెను. ఆఁడుదాని యదృష్ట మనునది యిట్టిదేకాఁబోలు. స్త్రీ చేసిన పుణ్యపాపముల వలననే దానిభర్తకును సుఖదుఃఖములు కలుగుననుట యెంతయు సత్యము. ఈ తండావారి తోడనైనఁ జని యేదైన పురము చేరుదునని ఆలోచింప నాపాలి నిర్భాగ్యదేవత వీరినందఱుఁ జంపెను. చావుగోరియున్న నేను ఏనుఁగుల కడ్డము పోయినను, తొండములు పట్టి లాగినను త్రోవ కడ్డము పరుండినను నన్ను చంపక తొలఁగిపోయెను.
పంచచామరము. ఆ కాలమందు మృత్యు వబ్బదండ్రు పెద్దలెల్ల నాప్రకారమే యథార్థిమయ్యెఁ, బ్రాణమేగదయ్యాయో; నికారరీతి నష్టకష్ట నిష్ఠురాళి హృత్తనూ వికారపాళి నింక నెంత వేఁగు ద్రాఁత యున్నదో.

ఇది నే నీ జన్మమున చేసిన పాపముల ఫలము కాదు. పూర్వజన్మమున కండ పొగరున నే యాలుమగల నెడఁబాపితినో. ఎవరి మేలు చూపోపక పోయితినో. ఎవరి నిట్లు కష్టపెట్టితినో.

కం. "ఏ వాసరమున నెద్దెస
నే వయసున నెట్టికర్మ మెవఁ డొనరించున్
ఆవాసరమున నద్దెస
నావయసున నట్టి ఫలము నతఁడు భుజించున్."

అనుట తప్పునా.

తమ్ము వరింపలేదని దేవతలు కోపించి రేమో, అట్లైన వారి కపరాధము చేసిన నన్ను మాత్రము బాధింపక ఏ పాపమెఱుఁగని నిరపరాధిని ఆయనఘు నేల బాధింపే వలయును? ఇనుము గూర్చి అగ్నికి సమ్మెట పెట్టు కాఁబోలు. అని తలంచుచు ఉదయానంతర మాజాడ పట్టుకొనిపోయి సాయంకాలమున చేదిపురము ప్రవేశించెను.
రుక్మిణి :– అప్పా ! దమయంతికి వచ్చిన సందేహమే నాకును వచ్చినది. దమయంతికదా తనయిష్టము వచ్చినవానిని కోరెను. నలుఁ డేమి చేయఁగలఁడు? కలి కోపించిన దమయంతిపై కోపింప వలయును. స్వయంవరమునకు వచ్చిన వానిలో నొక ని దమయంతి కోరుకొనఁ గలదే కాని అక్క డికి రాని కలిని ఎట్లు కోరఁగలదు? దమయంతి యందు మాత్రమేమి తప్పుగలదు !
తండ్రి :– నలుఁడు పూర్వజన్మమున చేసిన ఏదియో పాపఫల మనుభవింప వలసిన విధి యుండినందున కలిపురుషునికి కోపమువచ్చి ఆయనను బాధించెను. ఇది యొక సమాధానము.

నలుని బాధించిన కొన్నిదినములైన బ్రదుకుదు వేమోకాని దమయంతిని తాఁకితివా వెంటనే చచ్చెదవని దేవతలు చెప్పియుండిరి. దానికి దృష్టాంతము ఎఱుకు వాఁడే ఆ భయము చేత దమయంతిని తాఁక వెఱచి నలునియందు ప్రవేశించెను. ఇది యొక సమాధానము.

తనకు కలిగిన బాధవలన తాను పడు కష్టమునకంటె తనకు ప్రియులైన వారికి నలయును ? ఇనుమును గూర్చి అగ్నికి సమ్మెటపెట్టు కాఁబోలు. అని తలఁచుచు ఉదయానంతర మాజాడ పట్టుకొనిబోయి సాయంకాలమున చేదిపురము ప్రవేశించెను.
రుక్మిణి :– అప్పా ! దమయంతికి వచ్చిన సందేహమే నాకు వచ్చినది. దమయంతి కదా తన యిష్టము వచ్చిన వానిని కోరెను. నలుఁడేమి చేయఁగలఁడు ? కలి కోపించిన దమయంతిపై కోపింప వలయును. స్వయంవరమునకు వచ్చిన వారిలో నొకని దమయంతి కోరుకొనఁ గలదే కాని అక్క డికి రాని కలిని ఎట్లు కోరఁగలదు? దమయంతి యందు మాత్రమేమి తప్పుగలదు?
తండ్రి :– నలుఁడు పూర్వజన్మమున చేసిన ఏదియో పాపముఫల మనుభవింప వలసిన విధి యుండినందున కలిపురుషునికి కోపమువచ్చి ఆయనను బాధించెను. ఇది యొక సమాధానము.
నలుని బాధించిన కొన్నిదినములైన బ్రదుకుదు వేమోకాని దమయంతిని తాఁకితివా వెంటనే చచ్చెదవని

దేవతలు చెప్పియుండిరి. దానికి దృష్టాంతము ఎఱుకువాఁడే. ఆ భయముచేత దమయంతిని తాఁక వెఱచి నలుని యందు ప్రవేశించెను. ఇది యొక సమాధానము.

తనకు కలిగిన బాధవలన తాను పడు కష్టమునకంటె తనకు ప్రియులైన వారికి బాధ వచ్చినయెడల నెక్కువ కష్టము శోఁచును. తల్లి తనబిడ్డకు వ్యాధివచ్చిన దుఃఖించునట్లు తనకు వ్యాధివచ్చిన దుఃఖింపదు కదా. అట్టులే భర్తలయందు అనురాగముగల స్త్రీలు తమకు కష్టము వచ్చిన దుఃఖింపరు కాని తమ భర్తలకు కష్టమువచ్చిన విశేషముగ దుఃఖింతురు. నలుని కష్టములకు దుఃఖపడినట్టు తన కష్టములకు దమయంతి దుఃఖపడలేదుకదా ? ఇది యొక సమాధానము.

దేవతలు దమయంతిని నలుఁడు వివాహము చేసికొనె ననఁగా విని ఆ మచ్చరము చేత కలి నలునిపై కోపించి యతని బాధించెదనని ప్రమాణము చేసెను.

నీ వేదైన నొక వస్తువు కోరివివేని దానిని నీకు లభ్యపడకుండునట్లు చేసినవారిపై నీకు కోపముండుట వింతకాదు కదా. ఇది యొక సమాధానము.

రుక్మిణి :- నేను మంచిదాన నైతినా నాకు ప్రాప్తము లేదనుకొందును.

తండ్రి :- కనుక నే దేవతలకు కోపము రాలేదు. దుష్టుఁడైన కలికి కోపమువచ్చెను.

తరువాతి కథ వినుము. పిచ్చిదానివలె వెంట్రుకలు విరియఁబోసికొని సగము చీరచుట్టుకొని చేతులు కట్టుకొని వీథి వెంటఁ బోవు నామెనుచూచి కుక్క లు మొఱిగెను. ఊరిబాలకులు నవ్వువారును, ఎక్కి రించువారును, రాల ఱువ్వువారునునై చుట్టుకొని మఱింత పీడింపఁజొచ్చిరి. ఎవ్వరి నేమియనక యామె పోవుచుండఁగా మేడమీఁద నుండి చూచుచుండిన రాజమాత దాసినిబిలిచి,

తే. “జీర్ణమై కడుమాసినచీరఁగట్టి
ధూళి ధూపరాలకములు దూలుచుండ
నబల యున్మత్తవేషిణి యైనలచ్చి
కరణి నిట వచ్చుచున్నది కంటె దాని.”

“నీవు వేగమపోయి దానినితోడి తెమ్ము” అనిన నదిపోయి గుంపు నదలించి ఆమెను తోడుకొని వచ్చి రాజమాత యెదుటనిలుప నామె యిట్లనియె.

## దమయంతి చేదిపురము చేరుట.

“అమ్మాయీ ! నీ వెవ్వతెవు ? వయస్సు చిన్నదానవయ్యు అసహాయురాలవై తిరుగుచున్నావు. వేషమున పిచ్చిదానివలె నుండియు తేజమున లక్ష్మీదేవివలె నున్న దానవు. ఉత్తమజాతి స్త్రీవలెఁ దోఁచు నీ కీ కష్టదశ యేలవచ్చెను? అనిన దమయంతి యిట్లనియె.

అమ్మా ! పూర్వజన్మమున చేసిన పాపము అనుభవింపక యెట్టివారికైన తీఱునా? నేను గుణవంతుఁ డగు నొక మహాపురుషుని భార్యను. ఆయన వంచకులతో జూదమాడి సర్వస్వముఁ గోలుపోయి యడవుల పాలయ్యెను. నేనును కూడఁబోయితిని. కారణాంతరమున నాతఁడు కట్టుకొన్న వస్త్రమును బోఁగొట్టుకొనెను. నా నిర్భాగ్యదేవత ప్రభావమువలన ఆయనకు నాకు ఎడఁబాటు కలిగెను. ఆయనను వెదకుచు అడవులన్ని తిరిగి యేదో బాట పట్టుకొని రాఁగా ఇప్పుడిచటికి వచ్చితిని. ఇది నా వృత్తాంతము”. అనిన రాజమాత “నీవు నాయొద్ద నుండుము. నేను నిన్ను రక్షించెదను. నీమగఁడు తానుగ వచ్చిన రానీ. రాకున్న ఆయనను వెదకుటకు నేను మనుష్యులను బంపెదను” అని చెప్పఁగా దమయంతి ఇట్లనియె.

“మీ యట్టి పుణ్యస్త్రీలయొద్ద నుండుటకు నా కేయాక్షేపము లేదు. అయినను నేను సైరంధ్రీ వ్రతమున చరింతును. పాదములు కడుగను. ఎంగిలి తినను. పురుషులతో భాషింపను. ఎవఁడై నను నన్ను పలుకరించెనేని వానిని నీవు దండింపవలయును. నాపతిని వెదకఁబోవు బ్రాహ్మణులతో మాత్రము పలుకుదును” అనిన ఆ మాటలకు సంతసించి రాజమాత తన కూఁతు సునంద యను దానిని పిలిచి “యీమె నీకు సమానవయస్కు రాలు. ఈమెను అగౌరవపుఁబనులకు పంపక నెయ్యమున పనులు గొనునది” యని చెప్పెను. సునందయు నట్టులే దమయంతిని స్నేహముతో చూచుచుండెను.

కం. అలయక పుణ్యవ్రతములు
సలుపుచు సైరంధ్రి యనఁగ జైద్యేశుపురిన్
నలుదేవి యుండె నెడఁ బతిఁ
దలఁచుచు దుస్సహవియోగతాపార్దితయై.



దమయంతి చేదిపురము చొచ్చుట.

## కర్కోటకుండు నలునిఁ గఱచుట.

దమయంతిని నట్టడవి నొంటిగ విడిచి దయ్యము సోఁకినవానివలె నలుఁడు అడవులఁబడి పోవుచుండ నొకచోట.

తే. నలమహారాజ ! కారుణ్యనిలయ ! కారు
చిచ్చునం బడి తెగఁగాలి చచ్చుచున్న
వాఁడ, ధర్మాత్మ ! వేగంబ వచ్చి యిటకుఁ
గానవే నన్ను గుణసాంద్ర ! క్ష్మాతలేంద్ర.

అను నెలుఁగు వినవచ్చెను. ఆ ధ్వని వచ్చిన జాడనుబట్టి చూడ పొగలాకసమున కెగయ మంటలసెగలు దిక్కు ల వ్యాపింప, చిటపటధ్వనులతో కాలుచున్న అడవి కనఁబడి చూచి ఆ చాయకు పరువిడి మంటలలో దుమికి పోయి యచ్చట తన్ను పిలుచుచున్న యొక పెద్ద పామును డాసెను. అదియును దీనోక్తుల "అయ్యా ! నేను కర్కోటకుఁడను సర్పమును. ఒక ఋషీశ్వరుని శాపమున కదలమెదలనేరక యున్నవాఁడను. "నలమహారాజు నిన్ను కారుచిచ్చునుండి తప్పించెనా నీ కీ శాపము పాయును" అని శాపము పాయువిధము ఆయన అనుగ్రహించెను. కావున నన్నీ చిచ్చునుండి వెలికి కొనిపోయి ప్రాణభయమువలనను, శాపబాధవలనను ప్రాణభయమువలనను, శాప బాధవలనను తప్పించితివేని నీకు మేలు చేసెద. ఇంత పెద్ద దేహము కల నిన్నెట్లు మోసికొని పోదునని తలఁపవలదు. తేలికగ నయ్యెద ననిన కానిమ్మని సకల భూత దయాపరుఁడైన నలుఁడు దానిని రెండు చేతులఁ బట్టి యెత్తికొని మంటలనుండి యీవలికి వచ్చి అపాయము లేని స్థలమున విడువఁబోయెను. ఆ సర్పము "రాజేంద్రా ! ఇఁక పదియడుగులు ఎంచుకొనుచుపోయి యందు నన్ను విడుపుము." అనిన అతఁడును ఏకం – ద్వే – అని సంస్కృతమున అడుగులెంచుకొనిపోయి దశయని పదియవ యడుగున క్రింద విడువఁబోఁగా పాము బుస్సని పైబడి కఱచెను. ఆ విషము వేఁడిమికి నలునకు దేహమంతయు కమరి నల్లపాఱెను. మోకాళ్లనంటు చేతులు గజ్జల నంటునవియై కుఱుచపాఱెను. గూనియు మఱుగుజ్జుతనము గలిగెను. ఇట్టి తన వికార వేషము చూచుకొని నలుఁడు ఆ పాముతో "సర్పమా ! నీకు నేను చేసిన మేలునకు ఇదా నీవు నాకు చేసిన మఱుమేలు?" అనిన నది నిజస్వరూపము ధరించి యిట్లనియె.

"నిషధేశ్వరా ! నీకు నేను కీడు చేసిన వాఁడనుగాను. మేలే చేసితిని. ఈ కష్టదశ యందు నీకు లోకాద్భుతరూప ముండు నేని నీకు నిలువనీడయు ఆపద నుండి తరించు నుపాయము కలుగదు. నిన్ను కలిపురుషుఁడు పట్టి వేధించుచున్నవాఁడు. దమయంతీ దేవి యిచ్చిన శాపము చేతనే యతఁడు ప్రాణములు పిడికిటిలో పెట్టుకొని పౌరుషము విడువలేక నీయందున్నవాఁడు. నా విషము వేఁడిమియుఁ జేరిన వాఁడిఁకి నిన్నేమియుఁ జేయఁజాలఁడు. నిరపరాధివైన నిన్ను బాధించుకలిపై కోపించి యిట్లు చేయవలసి చేసితిని. నాయనుగ్రహమున నీకు బ్రహ్మ విద్యయు లభించును. నీకు కోఱజంతువులచే నైనను, శత్రువులచే నైనను, కీడు గలుఁగఁజాలదు. ఇప్పుడు ఋతువర్ణుఁడను రాజర్షి ఇక్ష్వాకువంశజుఁడు అయోధ్యను పాలించుచున్నవాఁడు. ఆయన మిక్కిలి ధర్మాత్ముఁడు. ఆయన యొద్ద నీవు అశ్వ శిక్షకుఁడవై యుండి యతని యొద్దనుండు అక్షహృదయ మనువిద్య గ్రహించి నీవతనికి అశ్వహృదయ మిమ్ము. అక్షహృదయ ముపదేశ మొందితివా నిన్ను కలివెంటనే విడువఁగలఁడు. నీవు యథాస్వరూపముతో ఋతువర్ణుని గొలువ సాధ్యపడదు. కావున నీ వీ వేషముతో ఆయనయొద్దకు బోయి బాహుకుఁడను పేరు పెట్టుకొనుము. అచిరకాలముననే దారపుత్రాదుల కలిసి సుఖముగ నీ రాజ్యము నీవు పాలింతువు. ఈ వస్త్రములను నీ యొద్ద నుంచుకొనుము. నీవు నిజస్వరూపము కావలయునని కోరునపుడు వీనినికప్పుకొనము నీకు మేలయ్యెడుఁ బొమ్ము" అని మాయమయ్యెను.

రుక్మిణి : –ఆ పాము పదియడుగు లెంచు పొమ్మని యేల చెప్పెను? పది యవయడుగున నేలకఱచెను? కఱచు నది ముందే కఱవరాదా?

తండ్రి :– దానికి కారణము చెప్పెదవినుము. దేవతలకు నలుని యందు అనురాగ ముండుట నీకు తెలియునుగదా. కలి పురుషుఁ డతని పెట్టు బాధలుచూచి దేవతలు సహింపలేక యెటులైనను అతని శీఘ్రకాలమున ఆపదల నుండి తప్పింప వలయునని ఆలోచింప సర్పముల నెల్లఁ బిలిచి యింద్రుఁ డిట్లు చెప్పెను. "ఓ నాగములారా ! మీలో నెవరైన నొకరు నలుని గఱచి రావలయును. మీ కోఱలయందు అమృతముంచెదను. మీ విషము బలమున చావవలసినవాఁ డయ్యు అమృత బలమున చావక కురూపి యగును. అతనికి ఆఁకలిదప్పులుండవు. ఆ రూపముతో ఆయన ఋతుపర్ణుఁ గొలిచి తరింపఁగలవాఁడు" అనిన నవి యిట్లనియె. "హరిహరీ ! యెట్టిమాట చెప్పితివయ్యా యింద్రా ! మేమెంత వంకరనడక గలవారమైనను, మాముఖములు విషకుంభము లయినను, మేమొకరికి కీడు తప్ప మేలు చేయువారము కాకున్నను, ఎంత పాపజాతివారమైనను, నలునట్టివానిని కఱచునంత దయాదాక్షిణ్యములు



నలునకు కర్కోటకుఁడు వస్త్రము లిచ్చుట.

లేని వారిఁగాఁ దలంచితివా ? ఆయన ఎప్పుడైన ఎవనికైన ఏకీడెంచెనని మే మతనిక అతుము. చలి చీమనైనను చావఁ ద్రొక్క నవాఁడు కాఁడే. ఆయనను జూచిన కఱచుటకును బుద్ధి పుట్టునా ? నీ వేమైనఁ జెప్పుము. మేమిట్టి ఘోరకార్యమునకు పూనుకొనఁ జాలము" అనిన అందు కర్కో టకుఁడను మహా కఠిన మనస్సు గల సర్పము నేను కఱచెద నని చెప్పగా ఇంద్రుఁ డమృతము దాని కోఱలలో నుంచి పోయెను. ఏపాపమును చేయనొల్లని కార్యము కర్కో టకుఁడు చేయఁ బూనుకొనుట చేతనే ఇప్పటికి కొంచెమైనను దయ లేని వానిని చూచి "వాఁడా కర్కో టకుఁడు" అనిలోకులు చెప్పుదురు.

తరువాత కర్కో టకుఁడు ఇట్టు ఆలోచించెను. నలుఁడు మహాపుణ్యాత్ముఁడే ఆయనను ఏమని కఱతును. ఎవరు చేయఁ జాలనిపని నేను చేసిన పేరువచ్చునని తలఁచి ప్రగల్భములు పలికివచ్చితిని. మంచి చెడ్డ మేలు కీడు, ఆలోచింపక ప్రతిష్ఠకై ఊరునాడు రోసినపనికి పూనుకొనువారు నా యట్టివారేకాఁబోలు అయ్యోయెటువంటి పాడుపని తలమీఁద పెట్టుకొంటిని. ఊఁ వెనుక చింతించుట వెఱ్ఱితనము. పుణ్యమో పాపమో పూనినపని చేయవలసినదే. పశ్చాత్తాపముతో నేమిపని ? ఏదైన నెపము పెట్టి కఱచెదను. కారుచిచ్చు సృష్టి చేసి యందు నే నుండి నన్ను కాపాడుమని పిలిచెదను. విషపుఁ బురుగును కాపాడుటకు అతఁడు నిప్పులో దముకునా ? దుముకఁడు. ఆ కారణముచే నతని కఱచెదను. అని చిచ్చు కల్పించుకొని యుండెను. అత్యంత భూతదయగల నలుఁడు ప్రాణభయ మెట్టి జీవికైన నొకటేకదా యని దానిని కాపాడుటకు మంటలలో దుమికి దాని యొద్దకు బోయెను. ఆయన సాహసము దయ చూడఁగానే కర్కో టకుఁ డాశ్చర్యపడి యేమి చేయుటకు ఆలోచనపోవక కొంతసేపుండి తన్ను నలుఁడు మోసికొనిపోవుచుండ నిట్లాలోచించెను. ఇఁక నీయన యందే యుపాయము ప్రయోజనపడదు. ఈయన యందు దోషమును దొరకదు. కావున ఈయన నోటనే కఱవుము అనిపించి ఆ మాట ప్రకారము మనము చేసినట్టుగ కఱవ వలయును అని ఆలోచించి పదియడుగులెంచుకొనుచు పోయి పదవయడుగున విడువుమనెను. సంస్కృతమున దశ యనఁగా పది యని యొక యర్థము; కఱవుము అని మఱియొక యర్థము కావున తన్ను కఱవుమని చెప్పినట్టు అర్థము చేసికొని కర్కో టకుఁడు కఱచెను.

అమ్మణ్ణి :- నలుఁడు సంస్కృతములో నెంచనే ? తెనుఁగున ఎంచియుండిన ఆ కష్టము వచ్చియుండదు కదా?

తండ్రి :- కర్కో టకుని మనస్సులో ఈ కుచ్చితమున్నదని నలునకెట్టు తెలియును? అదియునుగాక ఇప్పుడు మనము తెనుఁగెట్లు మాటలాడుచున్నామో అట్లు పూర్వపువారు సంస్కృతము వాడుకగ మాటలాడువారు. ఆ వాడుక ప్రకారమే ఆ భాషలోనే యెంచెను.

## నలుఁడు ఋతువర్ణునొద్ద జేరుట.

తరువాత నలుఁడు కర్కో టకుఁ డిచ్చిన వస్త్రములను గ్రహించి పదియవదినమందు అయోధ్య చేరి ఆ పురము రాజైన ఋతుపర్ణునొద్దకుపోయి "రాజచంద్రమా ! నేను అశ్వశిక్షయందు నిపుణుఁడను. ఆ విద్య యందు నాసమానులు లోకమున లేరు. అంతియగాక పాకవిద్యయందును అద్భుత శిల్పరచన యందును నేర్పరిని. బాహుకుఁ డను పేరుగలవాఁడ. నన్ను భరింప నీకు ఇష్టముగలదేని నీయొద్దనుందును" అనిన శీఘ్రయానప్రియుఁ డైన ఆ రాజు అంగీకరించి వార్ష్ణేయ జీవలులు సహాయులుగా నిచ్చిన నలుఁడును అందయుండి దమయంతిని స్మరించుచు ప్రతిసాయంకాలమునందును,

కం. ఆఁకట దప్పిని నలఁగుచు
నాకలికి సుశీల యెందు నలమటపడునో
యీ కాపురుషు స్మరించుచు
నేకష్టము లొంది కుంది యెం దున్నదియో.
అను పద్యమును పఠించుచుండెను.

ఒకనాఁడు జీవలుఁ డది విని బాహుకా నీవు అనుదినము స్మరించుకాంత యెవతె ? ఎవతె నిమిత్తమై నీవు దుఃఖించుచున్నావు ? అనిన నతం డిట్లనియె. నేను మందప్రజ్ఞుఁడను ఒక నిర్భాగ్యుఁడు గుణవంతురాలును ప్రియురాలును, నగు ఇల్లాలిని ఆఁకలిదప్పులచే బాధపడుచుండియు భక్తితో తనవెంట అడవులకు వచ్చినదానిని బాలికను భయంకర మృగములుగల అడవినడుమ విడిచి పోయిపిమ్మట తన క్రూర కార్యమును తలఁచి దుఃఖించుచు అది స్మరణమునకు రాఁగా చదివిన పద్యమును చదువుచుందును. అంతియకాని మఱేమియు లేదని అసత్యము పలుకక తనస్థితి యతనికి తెలియకుండునట్లు చమత్కా రముగ చెప్పెను.

## సుదేవుఁడు దమయంతిని కనుంగొనుట.

తనకూఁతురు అల్లుఁడు రాజ్యభ్రష్టులై యడవులపాలగుట విని భీముఁడు చాల దుఃఖించి వారెందు పోయిరో యెఱుఁగక విప్రుల రావించి 'మీలో నెవరైన నలదమయంతులను పిలుచుకొని వచ్చినను, లేక చూచి

వారి వార్త తెలిసికొని వచ్చినను బహుమతు లిచ్చెదను” అని చెప్పి పంపెను. అనేక బ్రాహ్మణులు నానా దేశములు వెదకఁబోయిరి. అందు సుదేవుఁడను రాజపురోహితుఁడు చేదిపురమునకు పోయి పుణ్యాహవాచన నిమిత్తమై రాచ నగరికిబోవు బ్రాహ్మణుల వెంట తానును పోయి యచ్చటి స్త్రీలనెల్ల పరికించి అందువాడిన తామరవలె, రాహువుపట్టిన జాబిల్లి వలెఁ పలుచపాటిన ప్రవాహమువలె, తేకులూడిన కమలములవలె, ఉరికిచిక్కి తెక్క లు నలిగిన చిలుకవలె, ఏనుఁగు కలఁచిన కొలకు వలె, కృశించి, కాంతిమాసి, నవసి, సొంపుచెడి, శోకమున నలఁగి, రూపుమాఱి సైరంధ్రియై చరించు నొక్క జవ్వనిని చూచెను. మునుపు చూచినవాఁడు కావున లక్షణములఁ బట్టి ఆమెయే దమయంతియని నిశ్చయించి యెట్టి పుణ్యవతికి ఎట్టి కష్టము ప్రాప్తించె నని కన్నీరుగార్చి పుణ్యాహ వాచనానంతరమున ఆమెను డాసి “తల్లీ దమయంతీ ! నీసోదరు నిమిత్రుఁడను, ఇష్టుఁ డను సుదేవుఁ డను బ్రాహ్మణుఁడును. మిమ్ము వెదక మీ తండ్రి పంపినవారిలో నే నొకఁడను. నీ తల్లిదండ్రులు, బిడ్డలుతోఁ బుట్టువులు అందఱు కుశలలు. నా భాగ్యవశమున నిన్నుఁ గంటిని.” యనిన ఆమెయును గుర్తు నిమిత్తమై కొన్ని ప్రశ్నము లడిగి తనవారి క్షేమ మెఱిఁగి వారిఁదలఁచి వెక్కి వెక్కి యేడ్చెను. యందున్న సునంద ఆ వృత్తాంతము రాజమాతకు చెప్ప దాసులు నంప ఆమె వచ్చి “అయ్యా యీమె యెవతె ? ఏల యేడ్చుచున్నది ? యనిన “ఈమె భీమరాజు కూఁతురు. దమయంతి” యని ఆమె చరిత్రమంతయు చెప్పి యీమె నొసట శుభచిహ్నమై బంగారు చాయ మచ్చుగలదు. అది మబ్బు క్రమ్మిన చంద్రకళ వలె తెలియరాకున్నది. దానిఁజూచి తెలిసికొంటిని యని ఆయన చెప్పెను. సునంద దమయంతి నొసలు నిర్మలజలముల కడుగ యపరంజి బొట్టువలె పచ్చని మచ్చ విశదంబుగ తోఁచెను. అప్పుడు రాజమాత దమయంతిని కౌఁగిలించుకొని దుఃఖించి “అమ్మా ! నీ తల్లియు నేనును దశార్ణ రాజయిన సుదాముకూఁతులము. నీతల్లి భీమరాజు భార్య యయ్యెను. నేను చేదిరాజగు వీరబాహుని పత్నినైతిని. నిన్ను ప్రసూతి సమయమున మా తండ్రియింట చూచితిని, చిరకాలమగుట గుర్తింపఁజాలనైతిని, నీవు నా కూఁతురవు గాని యన్యురాలవుకావు. తెలియక నిన్ను నీచ కార్యములు నియోగించితి, క్షమింపు” మనిన అమ్మా ! నేనెవతెనైనది తెలియకయే యింత చక్క ఁగ ప్రీతితో రక్షించితివి, నీ వాత్సల్యము నేనేమని వర్ణింపఁగలను. నా పుట్టినింట నుండుట కన్న నిందు సుఖముగ నున్నదానను. అది యిది నాకు సొంతయిండ్లు. అయినను నా తల్లిదండ్రులకు బిడ్డలనుచూచి దీర్ఘ కాలమైనది. దయయుంచి యిఁక నాకు సెలవిమ్ము” యనిన ఆమెయు కొడుకున కంతయు నెఱిఁ గించి తగిన పరివారము సమకూర్ప అమ్మా ! నాకివియన్నియు నేల ! నా భర్తయెందు నే కష్టములనుభవించు చున్నాఁడో” యని దమయంతి పలుక రాజమాత ఇట్లనియె. ‘బిడ్డా ! నీ పెనిమిటి కష్టములే యనుభవించుచున్నాఁడో, సుఖములే యనుభవించుచున్నాఁడో మనకెట్టు తెలియును. నిన్ను కాలినడకను పంపిన నీ తల్లిదండ్రులు కోపింపరా? మా పరువునకు నిన్నట్లు పంపుట తగునా ? యని బలాత్కా రముగ పల్లకీ యందు కూర్చుండఁబెట్టి బహుళ పరివార సమేతముగా విదర్భకు పంపెను. దమయంతియు పుట్టినయిల్లుచేరి బిడ్డలను బంధువులను చూచి సంతసించియు మగనిఁదలఁచి కడలేని దుఃఖవార్ధియందు మునిఁగియుండెను. భీముఁడును సుదేవునికి తాను చెప్పినట్లు బహుమతు లిచ్చి సంతోషపఱిచెను.

## భీముఁడు నలుని వెదక బ్రాహ్మణులను బంపుట.

దమయంతి పుట్టినింట నుండియు ఒక సుఖమైనను గోరినదికాదు. ఇంత వఱకే వేషముతో నుండెనో యా వేషముతోనే యా చింపి చీరతోనే నేలపై పండుకొనుచు ఫలములు నీళ్లుమాత్రము ఆహారముగా కొనుచు. పెనిమిటినే ధ్యానించుచు, దేవతలార యాయనకు సుఖము కలిగింపుడీ యని ప్రార్థించుచుండెను. తండ్రి యిల్లు చేరిన నాఁటి రాత్రియందే తల్లినిచూచి తల్లీ ! నన్నుతోడి తెప్పించినట్లు నానాథుఁ దోడి తెప్పింపవలదా? ఆయన రాక నేను వచ్చి యేమి ప్రయోజన మనిన ఆమెయును దమయంతి యభిప్రాయము భర్తకుఁ దెలిపెను. ఆయన నలుని వెదక బ్రాహ్మణుల నియమించెను. అట్లు పోవు బ్రాహ్మణుల నెల్లపిలిచి దమయంతి యిట్లనియె. “అయ్యాలారా! అనువుగాని వేళ కావున నలరాజు ఎందేని మాఱుపడియో మఱుఁగుపడియో యుండును. యథా స్వరూపముగ మీకు గోచరింపఁడు, కావున మీరు వెదకు స్థలములం దెల్ల నా వచనములుగా నిట్లు చెప్పుఁడని వారికి కొన్ని వాక్యములు చెప్పి ఈ వాక్యముల కెవ్వఁడేని ప్రతివచనం బిచ్చిన వాని చరిత్రమంతయు చక్క ఁగ నెఱిఁగి రం” డని పనిచెను. వారందఱుపోయి నలుని ఎందును గానక మరలివచ్చిరి. అందు పర్ణాదుఁ డను బ్రాహ్మణుఁడు దమయంతి కిట్లనియె.

“తల్లీ ! నేను నానాదేశములు తిరిగి తుదకు భాగాసరి యగు ఋతుపర్ణుఁ డేలు అయోధ్యకుబోయి రాజసభయందు నీవు చెప్పినట్లు

సీ. నీయందు భక్తిమై నీతోడ నడవుల
నిడుమలఁ గుడుచుట యెఱుఁగవొక్కొ

బాలను బ్రియురాల భక్తురాలను రక్షి
తవ్య నటంచును దలఁపవొక్కొ
దుఃఖసుఖంబులఁ దుల్యను భర్తవ్య
ననునీతియే విడనాడితొక్కొ
మతిమంతుఁడవు గీర్తిమంతుఁడవును దయా
వంతుండ విటుసేయుఁ బాడియొక్కొ

ఆ. దయితి ! నీదుపట్లఁ దప్పేమి సేసితి ?
నడవినడును నిద్రనందియున్న
భార్య కట్టియున్న వస్త్రమందఱచించి
పాసిపోవనగునె ప్రాణనాథ !

ఉ. అక్క ట నాదుభాగ్య విలయంబునఁగాక మహా
త్మ ! యెట్టి పెం । జిక్కు లనీవు చిక్కి నను జేయు
దె యింతటినిష్ఠురంబు నీ । కక్క టికం బొకింత
యును గల్గిన నాపయి నింక నేనియున్ । మక్కు వ
తోడమాఱువచనంబునొసంగుము ప్రాణవల్లభా !

అని పలికితిని. ఇప్పుడం దెవ్వరు నేమియుఁ బలుకరైరి గాని నిర్జనమైన ప్రదేశమునకు ఋతుపర్ణు వంటలవాఁడును అశ్వశిక్షకుఁడునఁట యొకఁడు కుఱుచచేతుల వాఁడు బాహుకుఁ డనుపేరివాఁడు నన్నుఁ బిలిచి కొనిపోయి కుశలప్రశ్నంబుఁ గావించి కన్నీరు నించుచు నిట్టూర్పుతో నిట్లనియె.

చం. తనపతికారిణంబుగను దారుణకష్టము లెన్నికల్గి
నన్ ! మనమున నోర్చి దాఁతురు సుమా కుల
యోషలు, భర్తృగౌరవం । బనయము రక్షసే
యుదురు సాగ్రహబుద్ధులు గారు ప్రాణమున్ ।
ఘనసుచరిత్ర వర్మమునఁ గానఁగ నేర్తురు పుణ్య
భామినుల్.

చం. కలిగెను సర్వకష్టములు, గాడ్పుడి పోయెను దెల్వి
సౌఖ్యముల్ । తొలఁగెను, భూమిపై బ్రదుకు
దుర్ఘటమయ్యెను, గట్టు వస్త్రమున్ । బులుఁగులు
దోఁచె, నాధిచయముల్ వెతపెట్టెను నట్టి భర్తపై
నలుగఁగఁ బుణ్యశీలకును నర్హమె యెంతయ
గౌరవించినన్ ?

అని పలికి నిలువలేక యథేచ్ఛ మరిగె. నేనును నీ వార్తఁ దెలుపఁ బరువిడి వచ్చితి. అతఁడు గాక మఱియెవ్వఁడును ప్రత్యుత్తర మిచ్చిన వాఁడు లేఁడన నామె యతని బహూకరింపించి పనిచి నాభర్తగానివాఁడు నా కేల ప్రత్యుత్తర మిచ్చును? గుఱ్ఱపువానికి అడవిలో పులుఁగులు మమ్ము దోఁచిన దెట్లు తెలియును? కర్ణాకర్ణి తెలిసెనందునా నా సుఖదుఃఖములు విచారించి కన్నీరు గార్ప నేల? కావున బాహుకుఁడే నలుఁడై యుండు నని యూహించి సుదేవు రప్పించి ఆయన తోడ తన తల్లియొద్దకుబోయి యిట్లనియె.

## దమయంతి నలుని రప్పించు నుపాయ మాలోచించుట.

తల్లీ ! మీరు పనిచిన బ్రాహ్మణు లందఱు నా వాక్యమునకు ప్రత్యుత్తర మెవ్వఁడు నీయ లేదని వచ్చి చెప్పిరి. పర్ణాదుఁడొకఁడు మాత్రము అయోధ్య రాజగు ఋతుపర్ణు సభయందుఁ దానామాటలు చెప్పఁగా నందున్న యొక కురూపి పదపడి యేకాంత స్థలమున అతని చీరి ప్రత్యుత్తర మిచ్చెనని యతడే నీకును దెలిపెనుగదా. ఆ బాహుకుఁడే నలరాజని నాకు తోఁచుచున్నది. ఆయన నింటికి రావింప నొక యుపాయమాలోచించితిని. అది సరియైన మార్గము కాకపోయినను అంతకు మేలై ఫలవంతము కాఁగల సదుపాయము వేఱేదియు స్ఫురింప లేదు. బాహుకుని పంపుఁడని ఋతుపర్ణునకు తండ్రిగారిచే నుత్తరము వ్రాయింత మనిన కార్యమిట్టిదని చెప్పక యుత్తరము వ్రాయుటెట్లు? ఉత్తరమే వ్రాసెఁబో ఋతుపర్ణుఁడు రాక బాహుకుఁ డెట్లు వచ్చును? వచ్చెఁబో నీవు నలరాజవాయని యాకురూపి నడుగు టెట్లు ? నేను కాననిన తరువాత నేమిచేయవచ్చు? నలువురిలో మనము పరిహాస్యాస్పదుల మగుదుము కదా? తండ్రిగారితో బాహుకుఁడే నలరాజనియెట్లు నిశ్చయించి చెప్పవచ్చును? అట్లు నిశ్చయించుటకు నింకను

యిట్టిస్థితికి వచ్చినవా ? ఈవింత చూడవలసినదే యని నిశ్చయించు కొని బాహుకుని పిలిచి "బాహుకా విదర్భయందు రేపటియుదయమున దమయంతీ ద్వితీయస్వయంవరమఁట. ఆవేళకు మనమచ్చుట చేరవలయును. ఈఅశ్వజ్ఞానము తెలుపు కాలమువచ్చినది" అనిన అతఁడు నిశ్చేష్టుఁడై కొంతవడియుండి "ఎట్టికఠోరవార్త వినవలసివచ్చెను. దుఃఖముచే దమయంతి మతిమాలిన దయ్యెనా? క్షుద్రుఁడును వంచకుఁడును దయా రహితుఁడును, పాపబుద్ధియు నగు నాపైకినుక వహించెనా ? స్త్రీలు స్వభావముచేతనే చంచల చిత్తలు,ఇఁకనాదోషమా దారుణమైనది. ఎవ్వరు సహింతురు ? వివాసము వలన నాయందాశమాని శోకముచే తపించి యిట్టి సాహసమున కొడిగట్టెనేమో.

ఆ. "అడవిఁ దన్నుఁబాసి యరిగిన నలిగి
కాకున్నె యిట్లు సేయ నువిద కడఁగె
నిట్లయేనిఁ గూర్తు రింతులు నాకని
విశ్వసించువారు వెడఁగు లెందు."

ఆహా స్త్రీలు చేయలేని కార్యము వాయసము భక్షింపని పదార్థము కలదా ?

కం. తాను వరించిన పురుషుని
మాని పరుం గోరనట్టి మానితగుణసా
ధ్వీనియమరక్త నమ్మం
గా నగునది కీర్తియొకటె క్ష్మాతలమందున్.

నాయందు విరక్త యేని నన్ను రోయ బ్రాహ్మణుల నేల పంపును ? తన మాటలకు ప్రత్యుత్తర మిచ్చినవాఁడు నలుఁడని తెలియుటకై కదా యట్టి సందేశవాక్యములు చెప్పిపంపెను. ఆయభిప్రాయము గ్రహించి కదా నేనును ప్రత్యుత్తర మిచ్చితిని. నా మాటలవలన నాయునికి గ్రహింపఁజాలనంత మూఢురాలా దమయంతి? నాయందెంతయో ప్రీతి గలది. సంతానము కలది దుష్కామినికాదు. కాదుకాదు. ఇది నన్ను అచ్చటికి రప్పింప పన్నిన యుపాయము అయినను దీనిసత్య మారయవలయును. ఈయనతోపాటు పోవుటే మేలు అని "తలఁచి రాజా! విదర్భకు రేపటి యుదయముదాఁక పయనింప వలయునా ? ఈ సాయంతనము నకే మిమ్ము అందు చేర్చెదను" అని పోయి రథంబు సజ్జంబుచేసి తెచ్చెను.

## నల ఋతుపర్ణులు విదర్భకుపోవుట.

ఋతుపర్ణుఁడు తేరెక్కునప్పుడు గుఱ్ఱములు మ్రొగ్గెను. అది చూచి ఆభాగాసరి బాహుకా ! మనలాయనమున నింతకు బలిష్టములైన అశ్వములు లేవా? ఈ బక్కగుఱ్ఱములు నీకెక్కడ కనఁబడెను? ఇవి యెట్లు అంతదవ్వు సాయంకాలమునకు పోఁగలవనిన అతఁడును రాజా! బలుపు బలమునకు చిహ్నముగాదు. ఉత్తమజాతులుశుష్కించియుండినను నై జమగు తేజమును ప్రభావమును పాయవు. అశ్వలక్షణమం దంతటిమూఢుఁడనా?యని వానిని లేవనెత్తి తాను వార్ష్ణేయయుతోడ నొగలెక్కి పగ్గములు సడలవిడిచెను. ఆగుఱ్ఱములు వాయువేగముతోపోవఁ జొచ్చెను. ఆరథగమనవేగ ముపలక్షించి వార్ష్ణేయుఁడు తనమనస్సులో

కం. "ఈతండు శాలిహోత్రుఁడొ
మాతలియో నలుఁడొ యొరులుమానవులు జవో
పేతముగ నిట్లు రథహయ
నీతి యెఱుంగుదు రె ధారిణీవలయమునన్."

ఋతుపర్ణుఁడును ఆశ్చర్యముతో వార్ష్ణేయా! ఏమి మనగుఱ్ఱములవేగము. తమగిట్టలతాఁకువ పుట్టుచున్న ధూళినిగూడ గుఱ్ఱములు ముందపోనీయకున్నవి. ముందు ఎంతో దువ్వున నున్న వృక్షములు ఱెప్ప వ్రాల్చి తెరచులోపల వెనుక నంతదవ్వున కనఁబడుచున్నవి. ఇది యీజాతివృక్ష మని కాని యీపదార్థ మిద్దియని కాని రూపించుటకును సాధ్యపడుకున్నది. రథవేగమును నాశరవేగముతోఁబోల్ప నేను ముందటి చెట్టుల గుఱియుంచి వేసిన బాణములు వెనుక చెట్టులనుతగులుచున్నవి. తుదకునుచ్ఛ్వాస నిశ్వాసములు కష్టమగునా యని తోఁచుచున్నది. ఇట్టివేగమును నేను కనినది వినినది లేదనుచుండ మారుతవశమున అతనిమీది యుత్తరీయము జాఱిక్రిందఁబడెను. అప్పుడు బాహూకా ! వార్ష్ణేయుఁడు నాయుత్తరీయము తెచ్చువఱకు గుఱ్ఱముల పగ్గములను కొంచెము బిఁగ బట్టుమనిన ఋతుపర్ణుమాటలవిని నవ్వి బాహుకుఁడు"రాజా!నీ యుత్తరీయ మెచ్చట ? ఈ వార్ష్ణేయుఁ డెచ్చట ?నీయుత్తరీయము పడినచోటు ఇచ్చటికి ఆమడదూరము గలదు. వార్ష్ణేయుఁ డెట్లు తేఁగలఁడు?" అని రథగమనవేగమువర్ణించిన ఋతుపర్ణుఁ డిట్లనియె.

ఆ. "ఎల్లవారు నెఱుఁగ రెల్లవిద్యలు భిన్న
విషయ లెల్లవారు విద్యలందుఁ

దొలఁగ కే నెఱుంగదును దృష్టిమాత్రన
సకలమైన వస్తుచయము సంఖ్య."

నీవు అశ్వవిద్యయందుఁ బోలె నేను అక్షవిద్యయందు ప్రవీణుఁడ. చూపు మాత్రమున నెంతయైనగణింప నేర్తును. చూడుము ఈవిభీతకమున ఫలవర్ణసముదాయ సంఖ్య చెప్పెద. ఈరెండుశాఖలఁ గల పర్ణఫలములు పదివేలు నొక్కండు తక్కినశాఖలఁ గల యవి రెండు వేలుఁ దొంబదేను. అనిన బాహుకుఁడు రథము నిలిపి రాజా! పరోక్షమున నేమి చెప్పినను చెల్లునుగాని ప్రత్యక్షముగ చెప్పిన పరీక్షింపక నమ్ముటెట్లు? నేను వీని నెన్నికొని కాని నీ వాక్యము విశ్వసింపజాలను. నేను వచ్చువఱకు వార్ష్ణేయుండు పగ్గంబులు వట్టియుండువాఁడు. అనిన ఋతుపర్ణుఁడు "బాహుకా! నన్ను పరీక్షింప నీకిదా సమయము ? మఱియొకసారి పరీక్షింతువు. రథము పోనిమ్ము"అనిన "రాజా! అంత తొందర యేని వార్ష్ణేయుఁడు నీవుపొందు దీని నెంచక నేనురాను" అని వృక్షము చేరఁబోయి యాశాఖలఁ గల ఫలపత్రములనెంచి అచ్చెరువు పడి "నరేంద్రా ! ఈవిద్యనాకు నెఱిఁగింపుము. నీకశ్వహృదయమిచ్చెద" ననిన ఋతుపర్ణుఁడు వల్లెయని అతని కావిద్య నేర్పి

కం. " ఇది యక్షహృదయ మనఁగా
విదితంబగు విద్య దీని విధ్యుక్తముగా
మదిఁ నెఱుఁగునరుఁడు సంఖ్యా
విదుఁడగుదుష్కృతకశంకవిషముక్తుఁడగున్."

అశ్వహృదయము నీయొద్ద నుండనిమ్ము పదపడి కై కొనెద నని చెప్పెను.

=============

## కలి నలుని విడిచిపోవుట.

ఆవిద్యను గ్రహించిన తక్షణము కలిపురుషుఁడు నలునకుఁ దక్క కగోచరుఁడై విషముఁగ్రక్కుచు చిక్కి పలుకఁబాఱిన మేనితో ప్రాణములు కన్నుల నిడికొని నలుని దేహమునుండి వెలువడిన అతనిఁజూచి నలుఁడు శపింప నుద్దేశించినఁ గలిగడగడ వడఁకుచు అతని పాదములఁబడి లేచి "రాజేంద్రా ! శరణుశరణు నన్ను శపింపకుము. మతిమాలినీయందుదుష్టగ్రహబలమునఁ జేరి కన్న కష్టములుపడి ప్రాణములుమాత్రము మిగిలిన దేహముతో నున్నవాఁడను. నీభార్య యొసంగిన శాపముచే రేపగలు కుంపటిబడ్డ మిడుతవలెఁదపించి దగ్ధుఁడ నగుచున్నాఁడను దానికి తోడు కర్కోటకుఁడు నీయం దుంచిన విషయమువలన దివానిశము మలమల మాఁడు చున్నాఁడను వానికి అక్షహృదయము సహకారి యయ్యె. ఇట్లు నీతపముచేతను జననిందచేతను చచ్చుచున్న నన్ను శపించిన నీకు రాఁగలలాభమేమి ! నన్ను శపింప కుందునేని నీకును నీ భార్యకును శాశ్వాతకీర్తి కలుగఁజేసెదను. మిమ్ము హెచ్చరిక కలిగి స్మరించువారికి నావలని భయమెన్నఁడు కలుగదు." అనిన నలుఁడు కోప ముపసంహరించు కొని మరల రథమెక్కి కడప ఆసాయంకాలమునంద యదివిదర్భఁ జొచ్చెను.

## ఋతుపర్ణుఁడు విదర్భఁ జొచ్చుట.

పెక్కు మేఘము లొక్కసారి యుఱిమినట్లుండు రథచక్రఘోషము దూరమునందవిని యిది నలరథఘోష మని తలంచి సంతసించియు దమయంతి నిబ్బరము లేక శంకించుచు దుఃఖాకులస్వాంతయై పతిని తలంచి చింతించుచు నలుఁడు రాకుండినను వచ్చి నన్ను పరిగ్రహింపకుండినను ప్రాణములు విడుచుట నిశ్చయ మనుచు మేడయెక్కి రథమువంకఁ జూచుచుండెను. ఋతుపర్ణుఁడును మధ్యమ కక్ష్యయందు తేరుడిగ్గి భీమరాజుఁ జూడ నరిగి యతనిచే సమ్మానింపఁబడి తన రాకకు కారణమడుగునతనికి నేమిచెప్పుటకును నోరురాక,స్వయంవరప్రయత్న మెందును గానక,అన్యరాజులయువిప్రులయుసముదాయముఁ గానక,లజ్జచే ముడుఁగుచు మహోత్ములగు మిమ్ము దర్శించి పోవ వచ్చితినని చెప్పి సరస సల్లాపము లాడుచుండెను.

ఇచ్చట బాహుకుండు గుఱ్ఱముల సవరించి మేపు నీళ్లు పెట్టి తేరియొద్ద కూర్చుండి యుండెను. అప్పుడు దమయంతి కేశిని యను దాసిని పిలిచి యిట్లనియె.

=========

## దమయంతి బాహుకుని పరీక్షించుట.

కేశినీ ! అల్ల దే కంటివే మధ్యమ కక్ష్యయందు ఋతుపర్ణురథము గుఱ్ఱముల సవరించి యొక్కఁడు కుఱుచ చేతుల వాఁడుకూర్చున్నవాఁడు. వానియొద్దకుఁ బోయి నీ వెవరు ?ఏలవచ్చితివి ? ఎందరు వచ్చితిరి?అని విచారించి మాచరిత్రమును,నా స్థితియును,పర్ణాదువాక్యములను ఉపన్యసింపుము. అతని ప్రతివాక్య విధమును,ముఖనయన వికారములును,చక్కఁగ ఉపలక్షించి రమ్ము పొమ్మనిన నది పోయి బాహుకుఁ జూచి యిట్లనియె.

కే-అయ్యా ! నీ వీయూరివాఁడవుగావని తోఁచుచున్నది. నీవేల యిచ్చటకి వచ్చితివి ?

బా-నేను ఋతుపర్ణు సారథిని బాహుకుఁడనువాఁడను ఆయన వెంటవచ్చితిని.

కే-మూఁడవవాఁ డెవఁడు ?
బా-వార్ష్ణేయుఁడను సారథి.
కే-ఏమీ వార్ష్ణేయుఁడా ? నలురాజుగారి సారథిగదా ?
బా-అవును,నలుఁడు రాజ్యభ్రష్టుఁడైన పిమ్మట నితఁడు ఋతుపర్ణు నొద్దనున్నాఁడు.
కే-నలరా జెందుండునది ఆయనకు తెలియునా?
బా-ఆయన కెట్లు తెలియును ?

కం. "నలుతో నొక్కట నరిగిన
నలినాయతనేత్ర భీమనందన యొండెన్
నలుఁడొండెఁగాక యెఱుఁగు
న్నలునొరులకు నెఱుఁగఁగాఁరణముగలదెమహిన్"

కే-అయ్యో ! దమయంతీ దేవికా తెలియును.బ్రదుకు సందేహస్థితి యందుండు ఆమెకు నలరాజుగారు ఇందున్నారని నిశ్చయముగ తెలిసిన తెక్కలు గుట్టుకొనియైన డాయదా.
బా-ఏమీ ! దమయంతి జీవిత సంశయ స్థితియం దున్నదా ?
కే-అవును.
బా-కారణము ?
కే-లోకులందఱు చూడ లోకపాలురను తిరస్కరించి తన్ను పెండ్లాడి తనతోడ నడువులయందును దుఃఖము లనుభవించిన యిల్లాలిని మృగములవాతఁద్రోసి కృతఘ్నుఁడై, నిర్దయుఁడై,అసత్యవాదియై, మగఁడు నట్టడవుల సగముచీర చించుకొని మోసగించి వెడలి పోవుటయే.
బా-ఆయన గుణములు తెలియని దానివలె నట్లు దూఱెద వేమి ?
కే-ఓ హెూ మఱచితి.పర్ణాదుఁ డను మాయూరి బ్రాహ్మణునికి ప్రత్యుత్తరమిచ్చినవాఁడవు నీవా?
బా-గ్రహబలమున సత్పురుషులును ఒక్కొక్కసారి మతిదప్పి పనిచేయుదురు.ఆమాత్రముచుతనే అతనినిఊరు నాడు అగడు చేయవలయునా ? అని చెప్పితిని.
కే-నీకిప్పుడున్నదయ ఆనాఁడునలరాజునకుండిన దమయంతి యడవులందైనను సుఖించుచుండును గదా.ఆమెకీ దురవస్థ పట్టకుండును గదా.
బా-ఏమి మాటలాడెదవే ; అట్టి దానికా స్వయంవరము?
కే-స్వయంవర మెవ్వరికి ?
బా-దమయంతికి.
కే-నీకుఁగాదా ?
బా-ఋతుపర్ణుఁడు ఆ నిమిత్తమే కాదా వచ్చెను.
